ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విశాఖ సిటీ
బుధవారం 16 ఆగస్టు 2017



సంక్షేమం.. అభివృద్ధి

రెండింటికీ సమ ప్రాధాన్యం

స్వాతంత్ర్య వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప





జాతీయ పతాకావిష్కరణ అనంతరం సెల్యూట్ చేస్తున్న చినరాజప్ప

- దినదినాభివృద్ధి చెందుతున్న విశాఖ
- మరింత ప్రగతిపథంలోకి జిల్లా
- 2018 నాటికి పోలవరం ఎడమ కాలువ పూర్తిచేస్తాం
- 1.45 లక్షల ఎకరాలకు నీరందిస్తాం
- వ్యవసాయ, అనుబంధ రంగాలపై ప్రధాన దృష్టి
- విద్య, వైద్య రంగాలకు పెద్దపీట

- ఏజెన్సీలో రూ.10 కోట్లతో రిసార్ట్స్ నిర్మాణం
- 1.1 లక్షల కుటుంబాలకు వంద రోజులు 'ఉపాధి'



ఆకట్టుకున్న జీవీఎంసీ శకటం

(ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం)

సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యమిస్తూ నవ్యాంధ్రను అగ్రపథంలో నిలిపేందుకు సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం విశేష కృషిచేస్తున్నదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప పేర్కొన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం నగరంలోని పోలీస్ బ్యారెక్స్‌లో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ జాతిపిత మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగా స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. వారి కలలను సాకారం చేయడానికి

... మిగతా 14వ పేజీలో

- నగరంలో 51,911 మంది మహిళలకు ఇళ్ల పట్టాలు
- స్మార్ట్ సిటీగా గుర్తింపు తెచ్చాం
- జాతీయ విద్యాసంస్థలు ఏర్పాటు
- రూ.1900 కోట్ల అంచనాతో రెండు జాతీయ రహదారులు
- ఏజెన్సీలో ఐదు లక్షల ఎకరాల్లో కాఫీ, మిరియాల సాగు లక్ష్యం

- మరిన్ని వార్తలు, ఫొటోలు 6, 8, 9, 11 పేజీల్లో





బీచ్ రోడ్డులో యువకుల బైక్ ర్యాలీ

ట్రాఫిక్ ఉల్లంఘనులపై కొరడా



నిబంధనలు అతిక్రమిస్తే భారీగా జరిమానా

- సిగ్నల్ జంప్ చేస్తే రూ.1000
- డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే...రూ.1500
- మైనర్ డ్రైవింగ్‌కు రూ.1500
- అక్కడికక్కడే చలాన్ జారీ
- ప్రత్యేకంగా యాప్ తయారీ
- జరిమానాల విధింపులో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం
- ఒత్తిళ్లకు చెక్

13

సర్వేయర్ లీలలు

కొమ్మాదిలో 7 ఎకరాల అటవీ భూమి అన్నకు రాసిచ్చిన గణేశ్వరరావు?



గణేశ్వరరావు



కొమ్మాదిలో వివాదాస్పద స్థలం ఇదే

- సీపీఐ నేత నారాయణ ఆందోళనకు దిగి గాయపడింది ఆ స్థలం వద్దే
- దృష్టిసారించిన సిట్
- విశాఖ ఎంపీగా పోటీ చేసిన సోదరుడు కృష్ణారావు
- రూ.65 కోట్ల ఆస్తులు ఉన్నట్టు అఫిడవిట్!
- బీఎస్పీ టిక్కెట్ ఆశించిన మరో అన్నయ్య
- కుటుంబ సభ్యుల ఆస్తులపై అధికారుల ఆరా

- వివరాలు 13వ పేజీలో

గోకుల కృష్ణా... గోపాలకృష్ణ



బాలగోపాలంలో పాల్గొన్న చిన్నారులు

10

ఆంధ్రజ్యోతి
2
విశాఖ సిటీ
బుధవారం
16 ఆగస్టు 2017



తిరుపతిలో త్రివర్ణ శోభ







స్వతంత్ర స్ఫూర్తితో మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. తిరుపతి వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు అంబరాన్నంటాయి. పోలీసు, ఎక్సైజ్, సైనిక్ స్కూలు, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, సాంఘిక సంక్షేమ పాఠశాల విద్యార్థులు, రెడ్‌క్రాస్, మాజీ సైనిక బృందాల కవాతుతో ఎస్వీయూనివర్శిటీ స్టేడియం కొత్త శోభను సంతరించుకుంది. సంప్రదాయ నృత్యాలు, వాహన విన్యాసాలు ప్రేక్షకులను అలరించాయి.




ఏయూలో స్వాతంత్ర్య వేడుకల్లో ప్రసంగిస్తున్న వీసీ నాగేశ్వరరావు


స్వాతంత్ర్య వేడుకల్లో సాంస్కృతిక ప్రదర్శన

బోధన, పరిశోధనా రంగాల్లో అంతర్జాతీయ ఖ్యాతి

ఏయూ వీసీ ఆచార్య జీ నాగేశ్వరరావు
ఏయూలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ఎంవీపీకాలనీ: ఆంధ్రవిశ్వవిద్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో ఉపకులపతి ఆచార్య నాగేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య స్ఫూర్తితో ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ, అంతర్జాతీయ ఖ్యాతిని, బోధన, పరిశోధనారంగాల్లో ప్రగతిని సాధించిందన్నారు. దేశానికి ఎందరో శాస్త్రవేత్తలను, సుశిక్షితులైన ఉద్యోగులను ఏయూ అందించిందన్నారు. వివిధ సంస్థలతో, విదేశీ విశ్వవిద్యాలయాలతో ఒప్పందాలు కుదుర్చుకుందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల బాటలో నడవాలని పిలుపునిచ్చారు. వేడుకల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఎయిర్‌ఫోర్స్ ఎయిర్ వైస్‌మార్షల్ ఎస్ఎస్ శర్మ, ఏయూ రిజిస్ట్రార్ ఉమామహేశ్వరరావు, కళాశాలల ప్రిన్సిపాళ్లు రామ్మోహనరావు, పీఎస్ అవధాని, డీఈ బాబు, డీఎస్ ప్రకాశరావు, గౌరీ శంకరరావు పాల్గొన్నారు.

టీఎస్సార్ బంగ్లాలో స్వాతంత్ర్య వేడుకలు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): రాజ్యసభ సభ్యులు టి సుబ్బరామిరెడ్డి బంగ్లాలో మంగళవారం స్వాతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. టి సుబ్బరామిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది మహనీయుల త్యాగఫలం స్వాతంత్ర్యమన్నారు. కార్యక్రమంలో టీఎస్సార్ సేవా పీఠం ప్రధానపాలనాధికారి డి.వరదారెడ్డి, టీఎస్సార్ కార్యదర్శి ఎస్కే బాషా, కాంగ్రెస్ నాయకులు, పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న సుబ్బరామిరెడ్డి

వికాస్ విద్యా నికేతన్ పూర్వ విద్యార్థుల సమావేశం


వికాస్ పూర్వ విద్యార్థుల సమావేశంలో పాల్గొన్న అతిథులు

విశాఖపట్నం: వికాస్ విద్యానికేతన్ విశాఖ పూర్వ విద్యార్థుల సమావేశం రివెల్స్ - 2017 పేరిట మంగళవారం పోర్టు కళావాణి ఆడిటోరియంలో నిర్వహించారు. దేశం నలుమూలల నుంచి వికాస్ విద్యానికేతన్ పూర్వ విద్యార్థులు డాక్టర్లు, ఐఏఎస్ అధికారులు పాల్గొన్నారు. వికాస్ విద్యానికేతన్ సీఈవో ఆర్ ఈశ్వరన్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్యాన్ని గుర్తించి వారిని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలన్నారు. పీపుల్ కంబైన్ గ్రూపు చైర్మన్ నాగప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఏమి నేర్చుకోవాలనే దానికన్నా కూడా ఎలా నేర్చుకోవాలి అనే దానిపై అవగాహన ఉండాలన్నారు. జేఎండీ మండవ ప్రసన్న, న్యూరో సర్జన్ ఇప్పిలి కౌషల్, పల్మనరీ క్రిటికల్ కేర్ కన్సల్టెంట్ డాక్టర్ కె.కవిత, ఐటీడీఏ పీవో శివశంకర్, ప్రిన్సిపాల్ భాను వరప్రసాద్ హాజరయ్యారు.



డైమండ్‌పార్క్ వాకర్స్‌క్లబ్ వేడుకలు

డైమండ్ పార్క్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో సెల్‌పాయింట్ ఎండీ మోహన్ ప్రసాద్ పండా ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం- ఆంధ్రజ్యోతి



గీతంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ఎండాడ: గీతం విశ్వవిద్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. విశ్వవిద్యాలయంలోని గాంధీ విగ్రహ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని వైస్-చాన్స్‌లర్ ఎంఎస్.ప్రసాదరావు ఆవిష్కరించారు.

పాడేరులో పాలిటెక్నిక్ విద్యార్థి ఆత్మహత్యాయత్నం

● పరిస్థితి విషమం ● ర్యాగింగే వల్లేనని కుటుంబ సభ్యుల ఆరోపణ


లోకేష్

పాడేరురూరల్: స్వాతంత్ర్య దినోత్సవం వేళ ఓ విద్యార్థి పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్‌కు తరలించారు. జిల్లాలోని ఆనందపురం మండలం గిడిజాల గ్రామానికి చెందిన బంటిపల్లి చందరరావు కుమారుడు లోకేష్ (16) పాడేరులోని ప్రభుత్వ ఆదర్శ రెసిడెన్సియల్ పాలిటెక్నిక్ కళాశాలలో సివిల్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం ఉదయం 6 గంటలకు వసతి గృహంలోని తన గదిలో స్నేహితులు ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గదికి వచ్చిన తోటి విద్యార్థులు లోకేష్‌ను చూసి వసతిగృహ ఇన్‌చార్జి విజయ్‌కుమార్‌కు చెప్పడంతో ఆయన కళాశాల హెచ్ఎం గోపీకి తెలిపారు. దీంతో 108లో ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఏరియా ఆస్పత్రి వైద్యాధికారిణి ఎన్.శోభారాణి ప్రథమ చికిత్స అందించారు. విషయం తెలుసుకున్న విద్యార్థి కుటుంబసభ్యులు ఆస్పత్రికి చేరుకున్నారు. తమ కుమారుడు సీనియర్ విద్యార్థుల ర్యాగింగ్ వల్లే ఆత్మహత్యాయత్నం చేసుకున్నాడని ఆరోపించారు. విద్యార్థి పరిస్థితి విషమంగా ఉండడంతో కేజీహెచ్‌కు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ ఎం.రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం

బీచ్ రోడ్డు: ఆర్కే బీచ్ రోడ్డులో మంగళవారం గుర్తుతెలియని 25 ఏళ్ల మహిళ మృతదేహం తీరానికి కొట్టుకువచ్చింది. బీచ్ పెట్రోల్ ఏఎస్ఐ అప్పారావు మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.

అలరించిన గాత్ర కచేరి

విశాఖకల్చరల్: విశాఖ మ్యూజిక్, డ్యాన్స్ అకాడమీ వార్షికోత్సవంలో భాగంగా కళాభారతి ఆడిటోరియంలో మంగళవారం నిర్వహించిన గాత్ర కచేరి సంగీత ప్రియులను అలరించింది. కార్యక్రమంలో పూణేకు చెందిన హిందుస్థాని గాత్ర కళాకారిణి మంజూష కర్మాకర్ పాటిల్ తన గాత్రంతో అందరిని ఓలలాడించారు. ఆమె ఆలపించిన పలు హిందుస్థాని గీతాలు అందరిని తన్మయులను చేశాయి. ఆమె గాత్రానికి సభికులు మంత్రముగ్ధులయ్యారు. కార్యక్రమంలో తబలాపై సుహాస్ శాస్త్రి, హార్మోనియంపై సురేంద్ర భారతి వాయిద్య సహకారం అందించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూర్పు నావికాదళ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ హెచ్ఎస్ బిస్త్, ఆయన సతీమణి విమల, ఎస్ఆర్‌కే ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ సీఎండీ ఎంఎస్ఎన్ రాజు ముఖ్యఅతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన జేశారు. కళాభారతి అధ్యక్షులు సీఎస్ఎన్ రాజు, ట్రస్టీ కార్యదర్శి జీఆర్కే ప్రసాద్ రాంబాబు, కళాకారులను వేదికకు పరిచయం చేశారు. సూరపనేని విజయకుమార్, సీపీ రామారావు, ఇందిర తదితరులు పాల్గొన్నారు.


గాత్ర కచేరి చేస్తున్న మంజూష కర్మాకర్

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

శ్రీకృష్ణ నామ స్మరణతో మార్మోగిన సాగరతీరం

వేలాదిగా తరలివచ్చిన భక్తులు

ఎండాడ : సాగరతీరం కృష్ణ నామస్మరణతో మార్మోగింది. హరేరామ హరేకృష్ణ నామ జపంతో భక్తులు పులకించిపోయారు. జీవీఎంసీ ఆరో వార్డు పరిధి సాగర్ నగర్ ప్రాంతంలో గల ఇస్కాన్‌లో కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకుని భక్తులు వేలాదిగా తరలివచ్చారు. విశాఖ నగరశాఖ అధ్యక్షుడు సాంబాదాస్, మాతాజీ నితాయిసేవిని ఆధ్వర్యంలో ఇస్కాన్‌లో మంగళవారం శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలు వైభవంగా జరిగాయి. మంది రంలోని దివ్య మూర్తులను విశేషంగా అలంకరించారు. రంగోళీ, పుష్పాలంకరణ పోటీలు నిర్వహించారు. 37 పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులు ఉట్టి కొట్టే కార్యక్ర మంలో పాల్గొన్నారు. విచిత్ర వేషధారణ, సోలో డ్యాన్స్, గ్రూప్ డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్ర మాల్లోని విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కా ర్యక్రమంలో ఆధ్యాత్మిక ప్రవచన కర్త ఎంవీ రాజశేఖర్, ఇస్కాన్ జీవితకాల సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



ఉట్టి కొడుతున్న యువకులు

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే భారీ జరిమానా

వేగనియంత్రణకు ఇంటర్‌సెప్టర్ల వినియోగం

ఎండాడ: జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలోని బీచ్‌రోడ్డుతో పాటు ఎండాడ జాతీయ రహదారిపై వాహనాల వేగ నియంత్రణకు ట్రాఫిక్ పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాటు చేశారు. బీచ్‌రోడ్డులోని ఇస్కాన్‌లో కృష్ణాష్టమి వేడుకలతో పాటు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కారణంగా పబ్లిక్ హాలీడేను పురస్కరించుకుని పోలీసులు ఈ మార్గాల్లో ప్రత్యేక దృష్టి సారించారు. బీచ్‌రోడ్డులో వేగం కారణంగా ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.ఆర్.నరసింగరావు నేతృత్వంలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. బీచ్‌రోడ్డులో, జాతీయ రహదారిపై ఇంటర్‌సెప్టర్ వాహనాన్ని వుంచి వేగంగా వెళ్లే వాహనదారులను గుర్తించి వారికి జరిమానా విధించారు. వేగనియంత్రణ జోన్‌లో గంటకు 40 కి.మీ. వేగం దాటితే రూ.435 వరకు జరిమానా విధించారు. గంటకు 100 కి.మీ. దాటితే వారికి రూ.1400 విధించారు. బీచ్‌రోడ్డులో సుమారు 30 కేసులు నమోదు చేశారు.



ఇంటర్‌సెప్టర్ వాహనంతో పోలీసులు





అబ్బురపరిచిన సాహస విన్యాసాలు

పద్మనాభం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని అనంతవరం, మద్ది జడ్పీ పాఠశాలల్లో మంగళవారం విద్యార్థులు చేసిన పలు సాహస విన్యాసాలు అబ్బుర పరి చాయి. అనంతవరం పాఠశాల విద్యార్థులు ఫైర్ జంపింగ్, మల్లకంబ, రోప్ మల్లకంబ, రోల్ ఫైరింగ్, పిరమిడ్స్, సూర్య నమస్కారాలు, ఆసనాలు వేశారు. మద్ది విద్యార్థులు చేసిన పిరమిడ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమాల్లో జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు, ఎంపీటీసీ సభ్యులు అప్పలసూర్యనారాయణ, ఎం.సూరమ్మ, సర్పంచ్ కె.సత్య వతి, టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, వైసీపీ అధ్యక్షుడు కె.రాంబాబు, ప్రధానోపాధ్యాయులు ఎం.సన్యాసి రావు, కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణాపురం ఏటికాలువకు సాగునీరు విడుదల

పద్మనాభం: మండలంలోని కృష్ణాపురం ఏటికాలువకు పొట్నూరు వద్ద ఉన్న గ్రోయిన్ గేట్ల ద్వారా మంగళవారం సాగునీటిని జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు తదితరు లు విడుదల చేశారు.

ప్రస్తుత ఖరీఫ్ కాలంలో కృష్ణాపురం ఏటికాలువకు చెందిన ఆయకట్టు భూములకు సాగునీరు అందించడానికి నీటిపారుదల శాఖ ఈకార్యక్రమం చేపట్టింది. ఈకాలువ నీటి ద్వారా సుమారు వెయ్యి ఎకరాలకు సాగునీరు అందుతుంది. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కె.నగేష్‌కుమార్, ఎంపీటీసీ సభ్యుడు బి.శ్రీను, ఉపసర్పంచ్ ఎస్.చంటిబాబు, ఆయకట్టుకు చెందిన స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

భీమునిపట్నం(రూరల్): బడిఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని కోరుతూ లొడగలపాలెం సర్పంచ్ లొడగల రమణ ఆధ్వర్యంలో ఈగలపాలెంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. పాలవలస ఎంపీటీసీ సభ్యుడు ఎల్.వెంకటరావు, గ్రామ ఉపసర్పంచ్ కంచుబోయిన శ్రీను, ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు మీసాల అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, పుస్తకాల పంపిణీ

భీమునిపట్నం: కలిగొట్ల స్నిగ్ధశ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ శ్రీరామచంద్రమూర్తి విద్యార్థినులకు ఉచిత కంప్యూటర్ శిక్షణను మంగళవారం కలిగొట్ల వీధిలో ప్రారంభించారు. అనంతరం సెయింటా న్స్ గర్ల్స్ హైస్కూల్‌కు నాలుగు వాటర్‌ఫిల్టర్లను అందజేశారు. 50 మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్‌లు, పుస్తకాలు, మరో 20 మందికి ఉపకార వేతనాలు అందజేశారు. కార్యక్రమంలో భీమిలి మునిసిపల్ మాజీ చైర్మన్ డీఏస్‌డీ శైలేందర్‌రెడ్డి, ది సన్‌స్కూల్ డైరె క్టర్ కె.శ్రీనివాసరావు, విశాఖ పోర్టు ట్రస్ట్ రిటైర్డు చీఫ్ ఇంజనీర్ పి.వి.మురళీమోహనరావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

ఎండాడ: పెదరుషికొండ యాదవ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఉట్టి సంబరం జరిపారు. మాజీ కార్పొరేటర్, టీడీపీ సీనియర్ నాయకుడు ఒమ్మి సన్యాసిరావు, టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

వేడుకగా ఉట్ల సంబరం

సింహాచలం : జీవీఎంసీ 72వ వార్డు రోజా మ్యూజిక్ అండ్ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి 7గంటలకు ఉట్ల సంబరం వేడుకగా నిర్వహించారు. యువకులు ఉట్టిని కొట్టేందుకు పోటీపడ్డారు.

ఘనంగా టీడీపీ నేతల పుట్టిన రోజు వేడుకలు

భీమునిపట్నం: భీమిలి తెలుగుదేశం నాయకులు గిడుతూరి శ్రీనివాసరావు, జి.పోలిరాజుల పుట్టినరోజు వేడుకలు స్థానిక మంత్రి గంటా క్యాంపు ఆఫీసులో మంగళవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్‌ను కట్ చేసి కార్యకర్తలకుపంచిపెట్టారు. వేడుకల్లో ఆ పార్టీ నాయకులు గంటా నూకరాజు, జి.సన్యాసినాయుడు, పెంటపల్లి యోగేశ్వరరావు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, కోండ్రు శేఖర్‌బాబు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

పద్మనాభం సీఐకు ప్రతిభా పురస్కారం

పద్మనాభం: పద్మనాభం పోలీసు స్టేషన్ సీఐ వై.కె.కిషోర్‌కుమార్ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి చిన రాజప్ప, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదగా ప్రతిభా పురస్కారం అందుకున్నారు. ఎస్‌ఐలు రామమూర్తి, శ్రీనివాసరావు, ఇతర సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

'బీజేపీ బలోపేతానికి కృషిచేయాలి'

భీమునిపట్నం: బీజేపీ బలోపేతానికి కృషిచేయాలని ఆ పార్టీ రాష్ట్ర పరిశీలకుడు రఘురామ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండ లంలోని నిడిగట్టులో జరిగిన స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమంలో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన క్రికెట్ పోటీ విజేతలకు బహుమతులు అందించారు.

ఆగితే...ముందుకు సాగదు..



సింహాచలం : సింహగిరి ఘాట్‌రో డ్డులో మంగళవారం ఉదయం ప్రయాణి కులను కొండ దిగువకు తీసుకువస్తున్న ఆర్టీసీ బస్సు యు టర్నింగ్ వద్ద నిలిచిపో యింది. కండిషన్‌లో లేని బస్సులను ఘాట్ రోడ్డుపై తిప్పడం వల్ల తరచూ ఇటువంటి సంఘటనలు చోటు చేసు కుంటున్నాయి. బస్సు నిలిచిపోవడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. ప్రయా ణికులు సాయం పట్టి బస్సును రోడ్డు పక్కకు తీసుకు వచ్చారు.ప్రయాణికులను వెనుక వచ్చిన వేరొక బస్సులో తరలించా రు. ఆర్టీసీ అధికారులు కండిషన్‌లో ఉన్న బస్సులను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అప్పన్న సేవలో ప్రముఖులు

సింహాచలం : వరాహలక్ష్మీనృసింహస్వా మిని మంగళవారం ఉదయం గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి పి.పి. భట్ సతీసమే తంగా దర్శించుకున్నారు. న్యాయమూర్తి దంపతులకు ఆలయ అధికారులు ఆహ్వానం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనం తరం అధికారులు స్వామి ప్రసాదం అందించారు.సాయంత్రం రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి శివశంకర్ దర్శించుకున్నారు. అంతరాలయంలో ప్రత్యేక పూజలు అనంత రం స్వామి ప్రసాదం అందించారు.

అప్పన్నకు కోలాసేవ

సింహాచలం : కోరిన కోర్కెలు తీరినందు కు మొక్కుబడిగా నగరానికి చెందిన భక్తుడు సింహాచల వరాహలక్ష్మీనృసింహస్వామికి మంగళవారం ఉదయం కోలా సేవ జరిపిం చారు. దీనిలో భాగంగా కోలలను(దివిటీల ను) వెలిగించి భక్తులు పట్టుకొని ఆలయ ధ్వజస్తంభం చుట్టూ ప్రదక్షిణలు చేశారు.

ఫార్మా రంగానికి ఉజ్వల భవిత

భీమునిపట్నం(రూరల్): ఫార్మసీ రంగా నికి రానున్న కాలంలో మంచి భవిష్యత్తు ఉందని ఈ-ఫార్మా రిజిస్ట్రార్ కె.రామమోహన రావు తెలిపారు. అవంతి ఫార్మాకళాశాల ప్రాంగణంలో మంగళవారం జరిగిన విద్యా ర్థుల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆకుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

తగరపువలస
తాతా: మాయా మహల్

చిట్టివలస
సప్తగిరి: ఫిదా
గణేష్: గౌతమ్ నంద

మధురవాడ
దుర్గ: నక్షత్రం

అందరి భాగస్వామ్యంతో దేశ ప్రగతి

స్వాతంత్ర్య దినోత్సవంలో జడ్సీ సన్యాసినాయుడు

భీమునిపట్నం: అందరి భాగస్వామ్యంతో దేశ ప్రగతి సాధ్యమని జీవీఎంసీ భీమిలి జోనల్ కమిషనర్ బంటు సన్యాసినాయుడు అన్నారు. జోనల్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో టీడీపీ భీమిలి జోన్ అధ్యక్షుడు గంటా నూకరాజు, స్థానిక నాయకులు, అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే భీమిలి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపీపీ యరబాల కృష్ణవేణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ఎస్.అప్పారావు, టీడీపీ మండల అధ్యక్షుడు డి.ఎ.ఎన్.రాజు, ఆ పార్టీ నాయకులు యరబాల అనిల్ ప్రసాద్, బోర బంగారురెడ్డి, యరబాల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.భీమిలి మంత్రి గంటా శ్రీనివాసరావు క్యాంపు ఆఫీసులో ఎంపీపీ యరబాల కృష్ణవేణి జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు గంటా నూకరాజు, డి.ఎ.ఎన్.రాజు, నాయకులు మారోజు గొల్లబాబు, డెక్కన్ శ్రీనివాసరావు, యరబాల అనిల్‌ప్రసాద్,. జి.పోలిరాజు, గాడు సన్యాసినాయుడు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు. అప్పికొండ వీధిలో రాక్‌స్టార్స్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో, ఎస్‌వోఎస్ చిల్డ్రన్స్ విలేజ్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జడ్సీ సన్యాసినాయుడు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగాధరరావు, ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో సీఐ రాజశేఖర్, ప్రభుత్వాస్పత్రిలో డాక్టర్ కనకదుర్గ, ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆఫీసులో సీడీపీవో డి.వెంకటేశ్వరి, డైట్‌లో ప్రిన్సిపాల్ ఎ.సాయిబాబు, ప్రభుత్వ ఎస్‌విఎల్‌ఎన్‌ఎస్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ టి.గ్లోరిదయాకుమారి జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

భీమునిపట్నం(రూరల్): సింగనబంద ఓక్రిడ్జి అంతర్జాతీయ పాఠశాలలో పీఆర్ జగన్‌మోహన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు అలరించాయి.

తగరపువలస: స్థానిక కూడలి జీఆర్ భవన్ వద్ద సీపీఐ సీనియర్ నాయకుడు చిల్ల నర్సింహులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అల్లు బాబూరావు, కార్మిక సంఘం నాయకుడు నాగోతి అప్పల రాజు, మోర అప్పల రాజు తదితరులు పాల్గొన్నారు. అనిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ టి.వి.హనుమంతరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

గీతంలో వేడుకలు

ఎండాడ : గీతం విశ్వవిద్యాలయం గాంధీ విగ్రహ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని వీసీ ఎం.ఎస్. ప్రసాదరావు ఆవిష్కరించి జెండా వందనం చేశారు.కార్యక్రమంలో ప్రొ వీసీ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ఎం.పోతరాజు, ప్రిన్సిపాల్స్ ఎం.సత్యనారాయణ, కె.లక్ష్మీప్రసాద్, ఎస్.అరుణలక్ష్మీ, ఎస్.గణపతి, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

దావూదీ బొహారా కమ్యూనిటీ ఆధ్వర్యంలో...

ఎండాడ : జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలోని ముబారక్ కాలనీలో గల దావూదీ బొహరా కమ్యూనిటీ ఆధ్వర్యంలో 71వ భారత స్వాతంత్ర్య వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఆరో వార్డు టీడీపీ అధ్యక్షుడు చెట్టుపల్లి గోపి, షేఖ్ హుజీఫా భాయ్, హోషన్‌గాబాద్వాలా, షేక్ జుజీర్ మున్నావరాలీలు ముఖ్య అతిథులుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. గుజరాతీ సంప్రదాయ సంగీతానికి అనుగుణంగా వాయించిన దావూదీ బొహరా బ్యాండ్ ఆకట్టుకుంది. కార్యక్రమంలో రెడ్డి ల్యాబ్స్ కి చెందిన ట్రైనీ ఉద్యోగులు, హెచ్‌ఆర్ మేనేజర్ మోహనరావు, దావూదీ బొహరా కమ్యూనిటీ కార్యదర్శి ఫక్రుద్దీన్, జబ్బర్ భాయ్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.



భీమిలిలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపీపీ యరబాల కృష్ణవేణి

ఎండాడ: జీవీఎంసీ ఆరో వార్డు పరిధిలో స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.

సాగర్‌నగర్: సాగర్‌నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీరాంవర్మ ఆధ్వర్యంలో గ్రంథాలయ ప్రాంగణంలో సాతంత్ర్య సమర యోధుడు బలరామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చేపల మార్కెట్ ప్రాంతంలో వైభవంగా నిర్వహించారు. గొల్లల ఎండాడలో గల మండల పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎండాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీసీసీ కార్యదర్శి అల్లాడ ఉమామహేశ్వరరావు, రామాలయ ధర్మకర్త శంకరరావు, టీడీపీ ఆరో వార్డు అధ్యక్షుడు చెట్టుపల్లి గోపీ తదితరులు పాల్గొన్నారు. బీచ్‌రోడ్డులో గల అంధ బాలికల పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మహేశ్వరరెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. రుషికొండ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెన్నాదాస్, సీహెచ్ గోపీ, చినగోపీ, లక్ష్మణ్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

తోటివారికి సేవ చేయడమే దేశభక్తి

సింహాచలం: సమాజంలోని తోటి వారికి సేవ చేయడమే నిజమైన దేశభక్తి అనిపించుకుంటుందని సింహాచల దేవస్థానం ఈవో కె.రామచంద్రమోహన్ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం ఉదయం దేవస్థానం కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అలాగేఅడివివరం సహకార పరపతి సంఘం పాలకమండలి అధ్యక్షుడు కర్రి అప్పల స్వామి సొసైటీ కార్యాలయంలో, విజినిగిరిపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో, గోశాల లే అవుట్‌లోని ఎంపిపి స్కూల్‌లో, అడివివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జరిగిన పోటీలలో విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. సింహాచలం మధ్యవీధిలోని రోజా మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో టీడీపీ 72వ వార్డు అధ్యక్షుడు పి.వి.నరసింహం, దేవస్థానం హైస్కూల్‌లో హెచ్‌ఎం అప్పారావు, సింహాచలం గురుకుల పాఠశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. అలాగే మర్రిపాలెం ప్రాంతానికి చెందిన విశాఖ డిఫెన్స్ అకాడమీకి చెందిన విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భారీ ర్యాలీ నిర్వహించారు. మర్రిపాలెంలో మంగళవారం ఉదయం ప్రారంభమైన ర్యాలీ ఉదయం 10.30గంటలకు సింహాచలం తొలిపావంచాకు చేరుకుంది.

కొమ్మాది: పీఎంపాలెం ప్రభా డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో డైరెక్టర్ దీపక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఈ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా



వెల్లంకిలో 200 మీటర్ల జెండాతో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జ్యోత్స్న, వైస్ ప్రిన్సిపాల్ పి.అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. రిక్షా కాలనీ గురుకుల సాంఘిక సంక్షేమ ప్రతిభా కళాశాలలో ప్రిన్సిపాల్ రూపవతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. సేవానగర్‌లో చర్చి పాస్టర్ మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో వైసీపీ నాలుగో వార్డు ప్రధాన కార్యదర్శి గుమ్మడి మధు, పార్టీ సమన్వయకర్త అక్కరమాని విజయనిర్మల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సాయిరాం కాలనీ ఎంపీపీ పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో కురుమోజు గోవిందరావు విద్యార్థులకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాలుగో వార్డు అధ్యక్షుడు గొలగాని సన్యాసిరావు, గుమ్మడి మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పద్మనాభం: మండల పరిషత్తు కార్యాలయంలో ఎంపీపీ కె.పద్మ పతాకావిష్కరణ చేశారు. రెడ్డిపల్లి, మద్దిల్లోని జడ్పీ పాఠశాలల్లో, కస్తూరిబాగాంధీ బాలికల విద్యాలయంలో జడ్పీటీసీ సభ్యుడు కె.దామోదరరావు పతాకావిష్కరణ చేశారు. పాండ్రంగి యూపీ పాఠశాలలో మాజీమంత్రి ఆర్.ఎస్.డి.పి అప్పలనర్సింహరాజు, విద్యుత్ కార్యాలయం వద్ద ఏఈ డి.నరేష్, పద్మనాభం పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ కె.రామమూర్తి, తహసీల్దారు కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దారు రమేష్, అయినాడలోని పాఠశాలల్లో తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు కె.లీలావతి, కొవ్వాడలోని యూపీ పాఠశాలలో ఎంపీటీసీ సభ్యుడు టి.వెంకునాయుడు తదితరులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

జడ్పీ ఉన్నత పాఠశాలలో...

మధురవాడ : చంద్రంపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యాకమిటీ చైర్మన్ పిళ్లా కృష్ణ జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. పిఎంపాలెం పోలీస్‌స్టేషన్‌లో సీఐ లక్ష్మణమూర్తి, విజయం పాఠశాలలో ఐటీ మేనేజర్ ఎం.కాంతికిరణ్ జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మధురవాడ రంగస్థల కళాకారుల ఐక్య సంఘం ఆధ్వర్యంలో జాతీయపతాకావిష్కరణ జరిగింది. మిధిలాపురి వుడాకాలనీ వైశాఖీ ఫార్మ్యాన్‌లో అధ్యక్షుడు అనంతకుమార్, కార్యదర్శి రాంబాబు తదితరులు పతాకాన్ని ఆవిష్కరించారు. బీజేపీ ఆధ్వర్యంలో 5వ వార్డులో బండారు అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో పతాకావిష్కరణ చేశారు. మధురవాడ వసతి గృహాల్లో రమేష్, రవికుమార్, శ్యామల జాతీయ పతాకాలను ఆవిష్కరించారు.

మండలాభివృద్ధి కార్యాలయంలో...

ఆనందపురం: మండలాభివృద్ధి కార్యాలయ ఆవరణలో ఎంపీపీ చెన్నా వరలక్ష్మి జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, ఎంపీడీవో బి.అరుణశ్రీ తదితరులు పాల్గొన్నారు.వెల్లంకిలో జరిగిన కార్యక్రమంలో మాతృభూమి ఫౌండేషన్ ప్రతినిధులు 250 మీటర్ల జెండాతో ర్యాలీ నిర్వహించారు.

సమష్టి కృషితో తీర ప్రాంత భద్రత



మెరైన్ స్టేషన్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మెరైన్ డీఐజీ సత్తార్‌ఖాన్

ఎండాడ : దేశ భద్రత దృష్ట్యా తీర ప్రాంత భద్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని మెరైన్ డీఐజీ ఎ.సత్తార్ ఖాన్ పిలుపు నిచ్చారు. రుషికొండలో గల కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ (మెరైన్)లో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్‌పీ నవీన్ గులాటీ, అడిషనల్ ఎస్పీ వెంకటరామిరెడ్డి, డీఎస్పీ (సౌత్)నరసింగరావు, డీఎస్పీ (నార్త్) రాజారావు, సీఐ లక్ష్మణరావు, సీఐ పోర్టు స్టేషన్ శ్రీనివాసరావు, ఎస్ఐలు పి.రఘువీర్, ఉప్పులూరి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



దావూదీ బొహరా కమ్యూనిటీ బ్యాండ్


సిల్వర్‌ఓక్స్‌లో వేడుకలు



జెండా వందనం చేస్తున్న ఐఎన్ఎస్ కళింగ కమాండింగ్ ఆఫీసర్ కమొడోర్ గిరీష్ ఆర్ ప్రధాన్

ఎండాడ : రుషికొండలో గల సిల్వర్ ఓక్స్ స్కూల్‌లో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పాఠశాల ఆవరణలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఐఎన్ఎస్ కళింగ కమాండింగ్ ఆఫీసర్ కమొడోర్ గిరీష్ ఆర్ ప్రధాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిల్వర్ ఓక్స్ డైరెక్టర్లు డాక్టర్ పి.శ్రీనివాస్, సీహెచ్ కార్తీక్, స్కూల్ ప్రిన్సిపాల్ వై.సునీత పాల్గొన్నారు.

ప్రతిభకు పట్టాభిషేకం


అవార్డు అందుకుంటున్న జిల్లా ప్రజా పరిషత్ సూపరింటెండెంట్ ఏవీఎస్ఆర్ మూర్తి

జిల్లా అధికారులకు పురస్కారాలు

ఉప ముఖ్యమంత్రి, కలెక్టర్ చేతుల మీదుగా అందజేత

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ప్రతిభ కనబర్చిన వివిధ శాఖలకు చెందిన అధికారులు, ఉద్యోగులకు ఉప ముఖ్యమంత్రి చినరాజప్ప, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ ప్రతిభా పురస్కారాలను అందించారు. పోలీసు బ్యారెక్స్‌లో జరిగిన వేడుకల్లో పలువురు అధికారులు పురస్కారాలను అందుకున్నారు.

జిల్లా అధికారులు: సి.చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ ఆఫీసర్, జి.నాగమణి, జిల్లా విద్యాశాఖాధికారి, టీవీ సూర్య ప్రకాష్, సూపరింటెండింగ్ ఇంజనీర్, ఏపీఈపీడీసీఎల్, జి.అర్జున, సూపరింటెండెంట్, కేజీహెచ్, డాక్టర్ శారదారాణి, సూపరింటెండెంట్, ప్రభుత్వ మానసిక ఆసుపత్రి, ఆర్ జూనెగాలియాప్, జిల్లా స్పోర్ట్ డెవలప్‌మెంట్ ఆఫీసర్,ఎస్. వెంకటేశ్వరరావు, డిప్యూటీ ట్రాన్స్‌పోర్ట్ కమిషనర్, తాల్లూరి రవికుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్.

డిప్యూటీ కలెక్టర్లు: ఎంవీ గోవిందరాజులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, స్టీల్‌ప్లాంట్,ఎంవీ సూర్యకళ, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, అనకాపల్లి, డి.వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(టీడబ్ల్యు) అండ్ ఆర్డీవో, పాడేరు, ఎ.సిరి, సీఈవో, సెట్విస్, డి.పర్మిలా గాంధీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, భూ సంరక్షణ, ఎం.రాజేశ్వరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, కేఆర్ఆర్సీ, జి. జవహర్‌లాల్ నెహ్రూ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, సివిల్ డిఫెన్స్, ఎ.సుబ్బరాజు, స్పెషల్ డిప్యూటీకలెక్టర్ (ఎల్ఏ), ఎన్‌హెచ్, సీహెచ్ సత్తిబాబు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఎల్ఏ), ఏపీఐఐసీ, బీవీ రమణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్(ఎల్ఏ), ఎన్ఏటీబీ, యలమంచిలి, కె. పద్మలత, డిప్యూటీ ఎస్టేట్ మేనేజర్(క్లాస్-1), విశాఖ పోర్టు.

రెవెన్యూ విభాగం: బి.ఎస్.ప్రకాశరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, కలెక్టర్ ఆఫీస్,2 పి. నరసింహమూర్తి, సూపరింటెండెంట్, ఈ సెక్షన్, కలెక్టర్ ఆఫీస్, బీఎస్ఎన్ మూర్తి, సూపరింటెండెంట్, హెచ్ సెక్షన్, కలెక్టర్ ఆఫీస్, కేవీ రామలక్ష్మి, సూపరింటెండెంట్, సీ సెక్షన్, కలెక్టర్ ఆఫీస్, బీవీ రమణి, సూపరింటెండెంట్, జి.సెక్షన్, కలెక్టర్ ఆఫీస్, పి. రామారావు, తహసీల్దార్, సబ్బవరం, కేవీ ఈశ్వరరావు, తహసీల్దార్, ఆనందపురం, బి రవికుమార్, తహసీల్దార్, అచ్యుతాపురం, కేవీఎస్ రవి, తహసీల్దార్, చోడవరం,పి శేషశైలజ, తహసీల్దార్, మాడుగుల, పి.అంబేద్కర్, తహసీల్దార్, గొలుగొండ, పి.ఉమామహేశ్వరరావు, తహసీల్దార్, చింతపల్లి, డి.సీతారామరాజు, డిప్యూటీ తహసీల్దార్(డి సెక్షన్), కలెక్టర్ ఆఫీసు, పి.లచ్చపాత్రుడు, అసిస్టెంట్ తహసీల్దార్ (ప్రోటోకాల్),ఎ.వేణుగోపాల్,హెడ్‌క్వార్టర్స్, తహసీల్దార్, పాయకరావుపేట, యలమంచిలి గణేష్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, బి.రవిశంకర్, స్పెషల్ ఆర్ఐవో, తహసీల్దార్, విశాఖ రూరల్, సీహెచ్ రవికృష్ణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, తహసీల్దార్, పెందుర్తి, డి రమ, సీనియర్ అసిస్టెంట్, కలెక్టర్ ఆఫీస్, కేతు రాజవినీత్, జాయింట్ కలెక్టర్ సీసీ, ఐ.రమణ, జూనియర్ అసిస్టెంట్, కలెక్టర్ ఆఫీస్, ఆర్.రఘురామ్, జూనియర్ అసిస్టెంట్, కలెక్టర్ ఆఫీస్, టి.దివ్య, జూనియర్ అసిస్టెంట్, కలెక్టర్ ఆఫీస్, బి విజయ కుమారి, జూనియర్ అసిస్టెంట్, కలెక్టర్ ఆఫీస్, బి.శ్రీవాణి, జూనియర్ అసిస్టెంట్, కలెక్టర్ ఆఫీస్, ఎస్.భార్గవ్ వెంకటేష్, టైపిస్ట్, కలెక్టర్ ఆఫీస్, ఎ.ఆశాజ్యోతి, జూనియర్ అసిస్టెంట్, ఆర్డీవో ఆఫీస్, నర్సీపట్నం, డి.లక్ష్మీకాంత్, వీఆర్‌వో(ప్రోటోకాల్),ఎంటీ సుబ్బారావు, వీఆర్‌వో, డీవీ లక్ష్మి, వీఆర్‌వో, కె.మాధవ్ స్వామి, డ్రైవర్, బి.రాజు, ఆఫీస్ సబార్డినేట్, కలెక్టర్ ఆఫీస్, ఎస్.కిరణ్, ఆఫీస్ సబార్డినేట్, ఏసీ క్యాంప్ ఆఫీస్, ఎస్.ఖాదీర్‌బాబా, వీఆర్‌వో, ఎస్. రవి, వీఆర్‌వో, కె.శ్రీనివాసరావు, వీఆర్‌వో, ఎ.రమేష్, వీఆర్‌వో.

ఎంపీడీవోలు : కె.హరిప్రసాద్, భీమిలి, ఇ.సందీప్, యలమంచిలి, ఆర్.పూర్ణిమాదేవి, కె. కోటపాడు, ఎం.సువర్ణ రాజు, గొలుగొండ, పి.ఉమామహేశ్వరరావు, అనకాపల్లి, ఎన్ రమేష్ రమణ, అనంతగిరి.

జీవీఎంసీ: పి.ఆనందరావు, సూపరింటెండెంట్ ఇంజనీర్, వి.సుధాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కె.రాజారావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎస్.వెంకటి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఓ.సూర్యనారాయణ, సోషల్ ఆర్గనైజర్, జి.శ్రీనివాస్, సూపరింటెండెంట్, డీఎస్ఎస్ కుమార్, సూపరింటెండెంట్, కె.చంద్రశేఖర్, జూనియర్ అసిస్టెంట్, డి.శ్రీనివాస్, హెడ్ మాస్టర్, జీవీఎంసీ హై స్కూల్, అనకాపల్లి, ఏవీ బ్రహ్మానందం, హెడ్ మాస్టర్, గవరపాలెం, కేవీ సుబ్బారావు, హెడ్ మాస్టర్, మల్కాపురం

విశాఖ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(వుడా): వి.భవానీ శంకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఎం.బలరామరాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.దేవికుమారి, ప్లానింగ్ ఆఫీసర్, ఎంవీఎస్ రెడ్డి, అసిస్టెంట్ ప్లానింగ్ ఆఫీసర్, బీడీవి ప్రసాద్ పాత్రో, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వీవీఎస్‌డీ ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఎల్.నాని బాబు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, కె.సూర్యనారాయణ రాజు, ప్లానింగ్ వింగ్.

వ్యవసాయశాఖ : బి.రాజుబాబు, డిప్యూటీ డైరెక్టర్, బి.విజయ ప్రసాద్, అసిస్టెంట్ డైరెక్టర్, కె.ఉమా ప్రసాద్, అగ్రికల్చర్ ఆఫీసర్, సీహెచ్ చిట్టిబాబు, ఏఈవో, గ్రేడ్-11, ఎన్.మాధురి, ఎంపీఈవో, కె.తవిటన్నబాబు, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్, జి.పాండురంగారెడ్డి, సీనియర్ అసిస్టెంట్, వి.ఆదిత్య, ఆఫీస్ సబార్డినేట్.

పశుసంవర్థక శాఖ: డాక్టర్ కె.కోటిలింగ శర్మ, అసిస్టెంట్ డైరెక్టర్, వెటర్నరీ ఆసుపత్రి, మాడుగుల, డాక్టర్ బాగడి రాము, వెటర్నరీ సర్జన్, వెటర్నరీ డిస్పెన్సరీ, గవరపాలెం, డాక్టర్ ఎస్ఎల్ జ్ఞానేశ్వరరావు, వెటర్నరీ సర్జర్, వెటర్నరీ డిస్పెన్సరీ.

ఆంధ్రా మెడికల్ కళాశాల : డాక్టర్ టి.పద్మావతి, ప్రొఫెసర్, డాక్టర్ సి.శివ కల్యాణి, అసోసియేట్ ప్రొఫెసర్, విజినిగిరి రాజు, జూనియర్ అసిస్టెంట్

ఏపీఈపీడీసీఎల్ : బి.వేదమూర్తి, డీఈ, ఎస్‌వీఎస్ రామమూర్తి, ఏఈ (ఆపరేషన్స్), చిట్టివలస, కె.శేషగిరి కుమార్, ఏఈడీఈ, సీఎండీవో, చింతపల్లి, కె.స్వర్ణలత, సబ్ ఇంజనీర్, జోన్-1, ఎం.శ్రీనివాసరావు, ఏఎల్ఎం, డీ-3 సెక్షన్, జోన్-1, ఎస్‌కే జిలానీ భాష, ఫిల్టర్ ఆపరేటర్, ట్రాన్స్‌ఫార్మర్ డివిజన్.

ఏపీఎంఐపీ : పి.లక్ష్మణ ప్రసాద్, అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎస్.శ్రీదేవి, మైక్రో ఇరిగేషన్ ఏరియా ఆఫీసర్.

ఏపీ సర్వశిక్షాభియాన్ : పి.సత్యనారాయణమూర్తి, అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్, పీవీ రమణ, అసిస్టెంట్ ఐఈ కో-ఆర్డినేటర్.

ఏపీఎస్ఆర్టీసీ : జి.సత్యనారాయణ, డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్, రీజనల్ మేనేజర్ ఆఫీస్, రేపాక వెంకట రామకృష్ణ, సూపరింటెండెంట్(మెకానికల్).

పోలీసు శాఖ : జి.శ్రీకాంత్ (అడిషినల్ ఎస్పీ), ఐశ్వర్య రక్కూళ్లి (ఏఎస్పీ నర్సీపట్నం), అనిల్ కుమార్ (డీఎస్పీ చింతపల్లి), మహేంద్ర మహీ (డీఎస్పీ, పాడేరు), అప్పలరాజు (సీఐ), వెంకునాయుడు (సీఐ), నారాయణరావు (సీఐ), కె.కె.వి.విజయనాథ్(సీఐ), కోటేశ్వరరావు (సీఐ), మధుసూదనరావు (ఏఎస్ఐ), అరుణ్‌కిరణ్(ఎస్ఐ), అమ్మన్‌రావు(ఎస్ఐ), రామకృష్ణ (ఎస్ఐ), ధనుంజయరావు (ఎస్ఐ), రామకృష్ణ (ఎస్ఐ), ఎం.వి.రమణ (ఎస్ఐ), జి.సత్యనారాయణ (ఏఎస్ఐ), జి.సత్యనారాయణ (ఏఎస్ఐ), వి.ఎస్.వి. డి.ఆర్ .సిహెచ్.నాయుడు (ఆర్ఎస్ఐ), మన్మధరావు (ఆర్ ఎస్ఐ), అప్పలరాజు (ఏఎస్ఐ), రామకృష్ణ (ఏఎస్ఐ), భాస్కరరావు (ఏఎస్ఐ), జి.అప్పన్న (హెచ్‌సీ), శేష గిరిరావు (ఏఆర్‌హెచ్‌సీ), పెందుర్తి (హెచ్‌సీ), పి.ఎ.ఎస్.డి.ఫణిదత్తు (హెచ్‌సీ), కె.వి.మహేశ్వరరావు (హెచ్‌సీ), జె.అప్పలకృష్ణ (హెచ్‌సీ), కె.ఎస్.రెడ్డి (హెచ్‌సీ), కె.శ్రీను (హెచ్‌సీ), ఎల్.ప్రభాకరరావు (ఏఆర్‌హెచ్‌సీ), జి.కృష్ణారావు (ఏఆర్‌హెచ్‌సీ), ఎ.జె.వ ర్మ (పీసీ), ఎం.శ్రీనివాసరావు(పీసీ), కె.ఎం.ఎం .కిరణ్‌బాబు (పీసీ), డి.రమేష్‌బాబు (పీసీ), ఎ.వరహాలు (పీసీ), ఆర్.రాజేష్ (పీసీ), పి.ప్రసాదరావు (పీసీ), ఎం.డి.బాలగణేష్ (పీసీ), ఐ.గణేష్ (పీసీ), ఎన్.రాజు (పీసీ), దుర్గాప్రసాద్ (పీసీ), పి.ధనురాజ్ (పీసీ), ఎల్.ఆర్.ఎస్.కృష్ణ (పీసీ), ఆర్.మహేష్‌కుమార్ (పీసీ), బి.సన్యాసిరావు (ఏఆర్‌పీసీ), సీహెచ్.రమణ (ఏఆర్‌పీసీ), పి.సన్యాసిరాజు (ఏఆర్‌పీసీ), ఎం.స ముద్రం (పీసీ), ఎం.మహేశ్వరరావు (పీసీ), పి.నా గేశ్వరరావు (పీసీ), వై.వి.పి.ప్రసాద్ (పీసీ), రామకోటి (పీసీ), కె.బెన్నినాయుడు(పీసీ), సీహెచ్.అప్పల నాయుడు పీసీ, ఎస్.ఎస్.వాసు (పబ్లిక్ ప్రాసిక్యూటర్), ఎం.వేణుగోపాలరావు (పబ్లిక్ ప్రాసిక్యూటర్), నేమాని సన్యాసిరావు (అడిషినల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్), కుమార్‌దత్తు (అడిషినల్ సూపరింటెండెంట్), సీహెచ్.లీలాధర్ (స్టోర్ సూపరింటెండెంట్), శేషయ్య సీనియర్ అసిస్టెంట్), జి.ఇందిరా కుమారి (సీనియర్ అసిస్టెంట్), టి.భవాని (జూనియర్ అసిస్టెంట్), ఎస్.ప్రతాప్‌కుమార్ (జూనియర్ అసిస్టెంట్), కె.భవాని (జూనియర్ అసిస్టెంట్), కె.కుమార్ (జూనియర్ అస్టెంట్), ఎస్.కనకరాజు (అవుట్‌సోర్సింగ్).

బీవీఎస్ నాగేశ్వరరావు (ఏసీపీ), వై.గోవిందరా వు(ఏసీపీ), టి.వి.ఆర్.కె.కుమార్ (రిజర్వ్ ఇన్‌స్పెక్టర్), ఎస్.శ్రీరామ్మూర్తినాయుడు (అడిషినల్ పిపి మహిళా సెక్షన్), కె.పృధ్వీరాజ్ (ఏపీపీ గ్రేడ్-1), కె.సూర్యనా రాయణ (ఇన్‌స్పెక్టర్(క్రైమ్), కె.రామారావు (ఇన్‌స్పెక్టర్ క్రైమ్), సీహెచ్.రాజులునాయుడు (ఇన్‌స్పెక్టర్ క్రైమ్), కె.వి.నాయుడు (ఇన్‌స్పెక్టర్ క్రైమ్), టి.లక్ష్మి (ఇన్‌స్పెక్టర్ ట్రాఫిక్), వై.కె.కిషోర్‌కుమార్ (ఇన్‌స్పెక్టర్), నజీర్ అబ్దుల్ (వన్‌టౌన్), కె.శివప్రసాద్ (గాజువాక పీసీ), సీహెచ్.ధర్మానంద్ (భీమిలి ట్రాఫిక్), బి.సురేష్ (పీఎంపాలెం), వి.పద్మ (ఉమెన్ పీసీ), బి.గోపీ (సీసీఎస్), యు.బాలాజీ (పీసీ), బి.నర్సింహమూర్తి (ఎస్పీఎస్టీ సెల్), సీహెచ్.రామచంద్రారెడ్డి (సీటీఎఫ్), ఎ.చిన్నబాబు (సీటీఎఫ్), వి.వి.ఎస్.ప్రసాద్ (సిటీ ఆర్మడ్ రిజర్వ్), జి.ప్రకాష్ (సిటీ ఆర్మడ్ రిజర్వ్), డి.శ్రీనివాసరావు (సిటీ ఆర్మడ్ రిజర్వ్), కె.వి.ఎ ల్.ఎన్.ప్రసాద్ (సిటీ ఆర్మడ్ రిజర్వ్), కాళ్ల రాజేష్ (సిటీ ఆర్మడ్ రిజర్వ్), ఎం.అజుదిద్దీన్ (పీసీఆర్), ఎస్.హరి కిషోర్ (సెల్), టి.రమేష్ (దువ్వాడపీఎస్), ఎన్.వి.లక్ష్మి (స్టీల్‌ప్లాంట్ పీసీ), ఎం.విజయకుమార్ (పెందుర్తి ట్రాఫిక్), సీహెచ్.సంతోష్‌కుమార్ (సిటీ స్పెషల్ బ్రాంచి), ఎల్.లక్ష్మణ్ (కంచరపాలెం ట్రాఫిక్).

రిజిస్ట్రేషన్స్ అండ్ స్టాంప్స్ శాఖ : పి.జగదీష్ (సూపరింటెండెంట్) , బి.భారతి (జూనియర్ అసిస్టెంట్.

రహదారులు, భవనాలు: టి.మురళీకృష్ణ (ఏఈఈ), ఎం.సత్యవేణి (ఏఈఈ).

గ్రామీణ నీటి సరఫరాలు: బి.రాజేష్ (ఏఈఈ), డి.రాజేష్ (ఏఈఈ), కె.విశ్వతేజ్ (ఏఈఈ), కె.శ్రీనివాస్(ఏఈఈ), పి.ఈశ్వరీబాయ్(డీఈఈ).

సోషల్ వెల్ఫేర్: కె.రామారావు (డీఎస్‌డబ్ల్యువో), పి.వి.ఎస్.ఎస్.జయలక్ష్మి (ఏఎస్‌డబ్ల్యువో),

సర్వే అండ్ లాండ్స్ : ఎ.చిన్నబాబు (సర్వేయర్), కె.నాగేశ్వరరావు (ఏడీ సర్వేయర్), ఆర్.ఎస్.ప్రసాద్.

రవాణా : అమీర్ హుస్సేన్ (ఆర్టీవో అనకాపల్లి), జె.వి.ఎస్.ఎస్.ఎన్.ప్రసాద్ (ఎంఎవి, వి.కల్పన (సీనియర్ అసిస్టెంట్).

ఖజానా : గోపాల్‌శ్రావ్య (జూనియర్ అసిస్టెంట్), జె.స్నేహలత(ఏటీవో), ఎ.రామకృష్ణ (సీనియర్ అసిస్టెంట్), వి.రమణ (నైట్ వాచ్‌మన్),

జలవనరులు : కె.రమణ (ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), సతీష్‌కుమార్ జేఈఈ

సీనియర్ సిటిజన్ సంక్షేమ శాఖ : దుప్పల రమణ (వార్డెన్), ఐ.శ్రీనివాసరావు (ప్రూఫ్ రీడర్), పి.గురయ్య (సాంకేతిక సహాయకుడు).

జిల్లా పరిషత్ : ఏవీఎస్ఆర్.మూర్తి (సూపరిండెంటెంట్), వి.ఎన్.వి.శ్రీనివాస్ (సీనియర్ అసిస్టెంట్), సీహెచ్.వి.రమణ (జూనియర్ అసిస్టెంట్).

సేవా సంస్థలు : సొసైటీ ఫర్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్విరాన్‌మెంట్ డిపార్ట్‌మెంట్ - కె.రత్నకుమారి (అసిస్టెంట్ స్టేట్ ఆర్గనైజింగ్ కమిషనర్ ఫర్ భారత్ సౌత్ గైడ్స్), రొక్కం కుమార్ (శంకర్), స్నేక్ స్నేచర్.

ఇతర అధికారులు

డాబాగార్డెన్స్ : పి.కవితి(సెక్రటరీ ఏపీ వ్యాట్ ట్రిబ్యునల్), బీసీ వెల్ఫేర్ నుంచి ఎం.నర్సింహులు (అసిస్టెంట్ బీసీ వెల్ఫేర్ అధికారి), పీకేవీఎస్ నర్సింహారావు (హాస్టల్ వెల్ఫేర్ అధికారి), ఎస్.రామచంద్రుడు (హాస్టల్ వెల్ఫేర్ అధికారి), సివిల్ సప్లయ్ శాఖ నుంచి కె.మధుసూదన్‌రావు (అసిస్టెంట్ సివిల్ సప్లయ్ ఆఫీసర్), ఎస్.ఎస్.వి.శ్రీనివాసులునాయుడు (డిప్యూటీ తహసీల్దార్), బి.వి.ఎస్.నియాగ్ (సీనియర్ అసిస్టెంట్), ఎన్.సోమేశ్వరరావు (జోనల్ ఇన్‌చార్జి), కె.భాస్కరరావు (జీఈఎస్ఎల్ ఇన్‌చార్జి), ఎస్.అనిత (అకౌంటెంట్),

కమర్షియల్ ట్యాక్స్: పి.శ్రీనివాసరావు (సీటీవో), కె.గోవర్ధన్ రావు(సీటీవో), కె.దుర్గాసురేష్ (సీటీవో), ఎ.కల్యాణి (మేనేజర్), బి.వి.వాణిప్రసాద్ (డీసీటీవో), ఎల్.పద్మావతి(డీసీటీవో), పి.శ్వేత (ఏసీటీవో), పి.ప్రతిభాదేవి (ఏసీటీవో), బి.శివప్రకాష్ (సీనియర్ అసిస్టెంట్), కె.ప్రశాంత్‌భూషణ్ (సీనియర్ అసిస్టెంట్), పి.మిన్న రాజు (సీనియర్ అసిస్టెంట్), సీహెచ్.కనకరాజేష్ (జూనియర్ అసిస్టెంట్), డి.శాంతిస్వరూప్ (జూనియర్ అసిస్టెంట్), పి.ఈశ్వరరావు (ఆఫీస్ సబార్డినేటర్).

కస్టూమర్ శాఖ నుంచి పి.కె.లింగేశ్వరరావు (సెక్రటరీ), కె.వెంకటరమణ (అధ్యక్షుడు), ఐ.పి.ధర్మా(అధ్యక్షుడు), కో-ఆపరేటివ్ శాఖ నుంచి కె.మంజువాణి (డివిజనల్ కార్పొరేటివ్ అధికారి), జిల్లా వుమెన్ అండ్ చైల్డ్ ఏజెన్సీ (కె.శారదా (చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్), అల్లూ సత్యనారాయణ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి), జిల్లా కో-ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ లిమిటెడ్ శాఖ నుంచి ఎం.అశోక్‌కుమార్ (డిప్యూటీ జనరల్ మేనేజర్), వై.శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్, జిల్లా వాటర్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ డ్వామా డి.వి.మల్లికార్జునరావు (అడిషినల్ ప్రాజెక్టు డైరెక్టర్), ఎం.శ్రీనివాస్ (అడిషినల్ ప్రోగ్రామ్ ఆఫీసర్), వి.శంకరరావు (ఇంజనీరింగ్ కన్సల్టెంట్), బి.కిషోర్ (టెక్నికల్ అసిస్టెంట్), కె.విశ్వనాథం (టెక్నికల్ అసిస్టెంట్), కె.హేమలత (కంప్యూటర్ ఆపరేటర్), కె.వెంకట పార్థసారథి కంప్యూటర్ ఆపరేటర్), కె.అజయ్‌కాంత్ (కంప్యూటర్ ఆపరేటర్), కె.వి.శాస్త్రి సూపరింటెండెంట్ (డ్వామా), టి.శ్రీని వాసరావు (ఫీల్డ్ అసిస్టెంట్), జ్ఞానేశ్వరి, (ఫీల్డ్ అసిస్టెంట్), ఆర్.సన్యాసిరావు (ఫీల్డ్ అసిస్టెంట్), పీకేవీ ప్రసాద్ ఏపీవో డ్వామా), జి.నానిబాబు అడిషినల్ ప్రోగ్రామ్ ఆఫీసర్, ఎ.రామా నాయుడు (ఇంజనీరింగ్ కన్సల్టెంట్), ఎల్.సి.ఎన్.చంటిబాబు (టెక్నికల్ అసిస్టెంట్) , కె.చిరంజీవి ఫీల్డ్ అసిస్టెంట్, జిల్లా రూరల్ డెవలప్‌మెంట్ ఏజెన్సీ (డీఆర్‌డీఏ) శాఖ బి.రమేష్ (అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్), పి.వెంకటలక్ష్మి (అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్), బి.డి.తిలక్ (అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్), సీహెచ్.జీజీఎన్‌వీవీ వరప్రసాద్ (ఏరియా కో-ఆర్డినేటర్), పి.రమణ సీనియర్ క్లస్టర్ కో -ఆర్డినేటర్), వై.లక్ష్మి (మండల సమాఖ్య క్లస్టర్ కో-ఆర్డినేటర్), యు.జగన్‌మోహన్‌రావు (అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్), బి.వి.అప్పల రాజు (సీసీ టూ పీడీ), జి.బాబూజీ (డ్రైవర్), యు.నారాయణ (ఆఫీసర్ అసిస్టెంట్), దేవాదాయ శాఖ కె.శ్రీనివాసరావు (ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్), పి.రామకృష్ణ పరహంస (సూపరిండె టెంట్), బి.రాంబాబు (అసిస్టెంట్ ఇంజనీరింగ్), వి.బి.ఎన్. రమణమూర్తి (సూరింటెండెంట్), ఎన్‌సీసీ గ్రూప్ హెడ్ క్వార్టర్ శాఖ నుంచి ఆర్.మాధవన్, కె.వి.సత్యనారాయణ, నేషనల్ ఇన్ఫమేటిక్ సెంటర్ (ఎస్.బి.నాయుడురావు (అసిస్టెంట్‌డైరెక్టర్), పంచాయతీరాజ్ శాఖ ఎం.ఉషారాణి (ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్), ఎల్.యాదగిరిశ్వరరావు (ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్), ఎస్.జానకేశ్వరరావు (పంచాయతీరాజ్ సెక్రటరీ), సీహెచ్ ప్రసాదరావు (పంచాయతీరాజ్ సెక్రటరీ), పి.కె.బాస్కర్ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), ఆర్.గిరిధర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), కె.అప్పారావు (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖ ఎం.ప్రమీలా (అసిస్టెంట్ ఇంజనీర్), ఎం.విశ్వేశ్వరరావు, ఎస్.ఉమా మహేశ్వరరావు, ఎక్సైజ్ శాఖ ఆర్.జైభీమ్ (ఇన్‌స్పెక్టర్), డి.శ్రీనివాసరావు ఎక్సైజ్ కానిస్టేబుల్), ఎ.శ్రీనివాసరావు ఎక్సైజ్ కాని స్టేబుల్), ఎస్.కె.డి.వి.ప్రసాద్ (సూపరింటెండెంట్), వై.కిరణ్‌కుమార్ (జూనియర్ అసిస్టెంట్), ఆర్.డి.నాయుడు, టి.భాస్కరరావు.

పార్టీ కార్యాలయాల్లో మువ్వన్నెల పతాకం రెపరెపలు

తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..



మహారాణిపేట: టీడీపీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో పార్టీ నగర అధ్యక్షుడు వాసుపల్లి గణేశ్ కుమార్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుబావుల త్యాగం వల్లే స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి, పార్టీ అర్బన్ ప్రధాన కార్యదర్శి పట్టాభిరామ్, లొడగల కృష్ణ, బోట్టా పరదేశి యాదవ్ అల్లి అప్పలనారాయణ తదితరులు పాల్గొన్నారు.



రామ్‌నగర్: దేశాన్ని రక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బీజేపీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర అన్నారు. దసపల్లా హిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ఎమ్మెల్సీ మాధవ్, సీనియర్ నేత చలపతి రావు, ప్రకాశ్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, అప్పలకొండ యాదవ్, చొక్కాకుల రాంబాబు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.



జగదాంబ: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ సంబరాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకుడు గొల్ల బాబూరావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మిఠాయిలు పంపిణీ చేశారు. వార్డు అధ్యక్షుడు బత్తిన నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో పార్టీ నాయకులు మళ్ల విజయ్‌ప్రసాద్, వంశీకృష్ణ శ్రీనివాస్, కోలా గురువులు, జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం: స్వాతంత్ర్య దినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయలో ఘనంగా నిర్వహించారు. పార్టీ నగర అధ్యక్షుడు బెహరా భాస్కరరావు మువన్నెల పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహనీయుల త్యాగాలను అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఏపీసీసీ ప్రధాన కార్యదర్శి ద్రోణంరాజు శ్రీనివాస్, నాయకులు పి.సత్యనారాయణ, గంగాధర్, వేగి వెంకటేశ్, కంపర సత్తిబాబు, అలీ షింకా తదితరులు పాల్గొన్నారు.



మహనీయుల త్యాగాలను మరువరాదు

జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను మరువరాదని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. మంగళవారం ఉదయం కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఆయన ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధనకు ప్రాణాలను తృణప్రాయంగా అర్పించిన పలువురు దేశభక్తుల సేవలను కొనియాడారు. మహోన్నత వ్యక్తుల స్ఫూర్తితో దేశాన్ని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సృజన, సహాయ కలెక్టర్ మిషాసింగ్, డీఆర్వో చంద్రశేఖర్‌రెడ్డి, ఆర్‌డీవో వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ పరిపాలనాధికారి సూర్య ప్రకాష్, కలెక్టరేట్‌లోని వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

జడ్పీ కార్యాలయంలో..

జిల్లా పరిషత్ కార్యాలయంలో జడ్‌పీ చైర్‌పర్సన్ లాలం భవానీ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జిల్లాలో జరిగిన ప్రగతిని వివరించారు. స్వాతంత్ర్య సాధన కోసం ఎన్నో పోరాటాలు సాగించిన మహనీయుల సేవలను స్ఫూర్తిగా తీసుకుని అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో జయప్రకాశ్ నారాయణ్, వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు హాజరయ్యారు.

స్వాతంత్ర్యం స్ఫూర్తిగా నగరాభివృద్ధికి అంకితమవుదాం

జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం గౌరవ వందనం చేస్తున్న జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్...పక్కన చిన్నారుల ప్రదర్శన

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఎంతోమంది త్యాగధనుల పోరాట ఫలితంగా దేశానికి లభించిన స్వాతంత్ర్యం స్ఫూర్తిగా నగరాభివృద్ధికి అంకితం కావాలని జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ కోరారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ 2022 నాటికి అందరికీ గృహాలు, నగర సుందరీకరణ వంటి అభివృద్ధి కార్యాక్రమాలకు ప్రాధాన్యతనిస్తున్నామన్నారు. జాతీయ స్థాయిలో అత్యధిక ఎల్‌ఈడీ లైట్ల వినియోగం ద్వారా విద్యుత్ పొదుపు, ఉత్తమ పర్యవేక్షణలో జీవీఎంసీకి జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి పనుల ప్రారంభంతో పాటు అభాగ్యుల ఆశ్రయం కోసం ఆరు నైట్ షెల్టర్లు ఏర్పాటు పూర్తిచేశామన్నారు. స్వచ్ఛ విశాఖ లక్ష్యంగా అనేక కార్యక్రమాలను నిర్వస్తున్నామని పేర్కొన్నారు. చెత్తరహిత నగరంగా, బహిరంగ మలవిసర్జన రహిత నగరంగా విశాఖను కేంద్రం గుర్తించిందన్నారు. 2016లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నగరానికి జాతీయస్థాయిలో ఐదో స్థానం దక్కితే ఈ ఏడాది మూడో స్థానంలో నిలిచిందన్నారు. స్మార్ట్‌సిటీగా ఎంపికైన విశాఖకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే రూ.394 కోట్లు విడుదల చేశాయని, వీటితో స్మార్ట్‌సిటీ పనులు వేగంగా జరుగుతున్నాయని హరినారాయణన్ వివరించారు. నగరాభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి చినరాజప్ప, పురపాలకశాఖ మంత్రి పి.నారాయణ, జిల్లా మంత్రులు గంటా శ్రీనివాసరావు, అయ్యన్నపాత్రుడు, ఎమ్మెల్యేల తోపాటు గ్రేటర్ అధికారులు, సిబ్బంది, నగరవాసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.



యువోత్తేజం


జాతీయ పతాకాలతో జాతీయ రహదారిపై రైల్వే న్యూకాలనీ యువకుల ర్యాలీ

యువతలో దేశభక్తి ఉప్పొంగింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునేందుకు ముందుకు కదిలింది. జాతీయ జెండాలను చేతబూని నగరంలో యువకులు మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. జై భారత్ నినాదాలతో హోరెత్తించారు. బీచ్ రోడ్డులో సందడి చేశారు. అధిక సంఖ్యలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

- ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం


బీచ్ రోడ్డులో బైక్‌ర్యాలీ












ముస్లింల ర్యాలీ







మురిసిన మువ్వన్నెలు


యువకుల బైక్ ర్యాలీ

ఘనంగా పోలీస్ బ్యారెక్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవం

- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- సంక్షేమ పథకాలకు అద్దం పట్టిన శకటాలు


పోలీస్ బ్యారెక్స్ గ్రౌండ్‌లో జాతీయ పతాకావిష్కరణ చేస్తున్న డిప్యూటీ సీఎం చినరాజప్ప


బెలూన్లు ఎగురవేస్తున్న మంత్రి చినరాజప్ప

స్వాతంత్ర్య సంబరం


విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శన

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అబ్బురపరిచాయి. ప్రత్యేకంగా రూపొందించిన శకటాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అద్దం పట్టాయి. నగరంలోని పోలీస్ బ్యారెక్స్‌లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో పలు శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. లబ్ధిదారులకు వివిధ పథకాల కింద ఆస్తులు పంపిణీ చేశారు.

- ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం


పరేడ్‌ను పరిశీలిస్తున్న నిమ్మకాయల చినరాజప్ప


ప్రథమ బహుమతి సాధించిన డీఆర్‌డీఏ వెలుగు శకటం


ద్వితీయ బహుమతి సాధించిన గృహ నిర్మాణ శాఖ శకటం


తృతీయ బహుమతి సాధించిన వైద్య, ఆరోగ్య శాఖ శకటం


కలెక్టర్ దంపతులతో హోం మంత్రి చినరాజప్ప


లాక్‌హౌస్ కెమెరాను ఆవిష్కరిస్తున్న చినరాజప్ప


డ్వాక్రా మహిళలకు చెక్కులు పంపిణీ


విద్యార్థులను అభినందిస్తున్న హోం మంత్రి





మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పిల్లలు, పెద్దలు బీచ్ రోడ్డులో గుర్రాలు, ఒంటెలపై ఆశీనులై జాతీయ జెండాను చేతబూని స్వాతంత్ర్య దినోత్సవ శోభను ఇనుమడింపజేశారు. మేరా భారత్ మహాన్ అంటూ నినాదాలు చేశారు. వీరిని సందర్శకులు ఆసక్తిగా తిలకించారు.

- ఆంధ్రజ్యోతి, విశాఖపట్నం



సినిమా గైడ్



● **లై :** లీలామహల్, వెంకటేశ్వర, మెలోడి (మార్నింగ్ షో), కామేశ్వరి (2 ఆటలు), గోకుల్, సంగం, లక్ష్మీనరసింహా స్క్రీన్-2 (104 ఏరియా), శంకర (గోపాలపట్నం)

● **నేనే రాజు నేనే మంత్రి :** జోతి, శారద, శ్రీరామ, శ్రీకన్య, విమ్యాక్స్-2, ఊర్వశి (2 ఆటలు), సుకన్య (గోపాలపట్నం)

● **జయ జానకి నాయక :** విమ్యాక్స్-1, శరత్, వెంకటేశ్వర, కామేశ్వరి, రమాదేవి, శ్రీలక్ష్మీనరసింహ స్క్రీన్-1 (104 ఏరియా), మౌర్య, నరసింహ (గోపాలపట్నం)

● **ఫిదా :** జగదాంబ, కిన్నెర, ఊర్వశి (2 ఆటలు) (కంచరపాలెం)

● **గౌతమ్‌నంద :** మెలోడి (3 ఆటలు), పరమేశ్వరి (104 ఏరియా), సత్యం (గోపాలపట్నం)

● **నక్షత్రం :** విమ్యాక్స్-3 (2 ఆటలు), శ్రీనరసింహ (గోపాలపట్నం)

● **దర్శకుడు :** విమ్యాక్స్-3 (2 ఆటలు)

రైతు బజార్‌లో ధరలు


ధరలు		(కిలో/ రూ.ల్లో)	
అల్లం (కొత్తది)	54	గోరుచిక్కుడు	26
ఆగాకర	100	చేమదుంపలు	26
ఆగాకర(హైబ్రీడ్)	38	కంద	30
చిలకడదుంప	24	కాకరకాయలు	28
ఆనప	10	పచ్చి బఠాణి	100
అరటికాయ (పె)	8	పొటల్స్	37
అరటికాయ (చి)	6	పొట్లకాయ	12
బీరకాయలు	22	బంగాళాదుంపలు	11
బెండకాయలు	24	ఉల్లిపాయలు	29
బరబాటి	34	ఉల్లిపాయలు (దేశీవాళి)	24
బీన్స్	48		
బీన్స్ పిక్కలు	52	టమాటా	50
బీట్‌రూట్	28	టమాటా(హైబ్రీడ్)	50
వంకాయలు (తెలుపు)	24	మునగకాయలు (కిలో)	46
వంకాయలు (నలుపు)	26	కర్రపెండలం	20
		పెండలం	24
		చిక్కుడు	40
వంకాయలు (వెల్లంకి)	36	దేవుడు చిక్కుడు	66
క్యారట్	26	పచ్చబఠాని	64
క్యాబేజీ	20	వెల్లుల్లి	55
క్యాబేజీ (అరకు)	17	కాలీఫ్లవర్	32
కాప్సికమ్	48	మిర్చి (నలుపు)	36
దొండకాయలు	24	మిర్చి (తెలుపు)	32
దోసకాయలు	20	మిర్చి (బజ్జీ)	38
కీరదోస	18	ముల్లంగి	14

చికెన్ ధరలు




	వెంకాబ్	బ్యాగ్
లైవ్ ధర	87.00	85.00
విత్ స్కిన్	122.00	140.00
స్కిన్ లెస్	144.00	150.00

కోడిగుడ్లు (నెక్) (వంద - రూ.లలో)



విశాఖపట్నం	360
విజయనగరం	364
శ్రీకాకుళం	364

రైల్వే సమాచారం



రైళ్ల రాకపోకల వేళలు, రిజర్వేషన్ ఖాళీల వివరాలు, టికెట్ చార్జీలు, ఇతర సమాచారం కోసం... 139

ప్రయాణికుల భద్రతకు రైల్వే రక్షణ దళం (ఆర్పీఎఫ్) టోల్ ఫ్రీ నంబరు 182

విశాఖ రైల్వే పోలీసు స్టేషన్... 0891-2746211

అంగరంగవైభవంగా శ్రీకృష్ణాష్టమి



పుష్పాలతో సుందరంగా అలంకృతులైన రాధాకృష్ణులు

కృష్ణాష్టమి సందర్భంగా సాగర్‌నగర్‌లోని ఇస్కాన్‌లో మంగళవారం విశాఖ నగర శాఖ అధ్యక్షుడు సాంబాదాస్, మాతాజీ నితాయిసేవిని ఆధ్వర్యంలోప్రత్యేక పూజలు, కార్యక్రమాలు నిర్వహించారు.



రాధాకృష్ణుల అలంకరణలో ముచ్చటగొలిపిన చిన్నారులు

శ్రీకృష్ణా విద్యామందిర్‌లో..



శ్రీకృష్ణుడి చరిత్రను వివరిస్తున్న విద్యార్థులు



బాలకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు



బాలగోపాలంలో అలరించిన చిన్నారులు

ద్వారకానగర్‌లోని శ్రీకృష్ణా విద్యామందిర్‌లో మంగళవారం మన సంస్కృతీసంప్రదాయాలు ఉట్టిపడేలా కృష్ణాష్టమి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలో అలరించారు. భాగవతంలోని పలు ఘట్టాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు, వివిధ ప్రదర్శనలు నిర్వహించి బహుమతులు ప్రకటించారు. ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహించినందుకు కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్యఅతిథులు నిర్వాహకులను అభినందించారు.

ఒకరిపై హత్యాయత్నం

- కత్తితో పొడిచి పరారైన ఇద్దరు దుండగులు
- కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న బాధితుడు
- హత్యాయత్నానికి తెలియని కారణాలు



కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న కిషోర్

ఆశీల్‌మెట్ట : బాత్‌రూమ్‌లో స్నానం చేసి బయటకు వస్తున్న వ్యక్తిపై మంగళవారం రాత్రి ఏడు గంటల సమయంలో గుర్తుతెలియని ఇద్దరు దుండగులు కత్తితో దాడి చేసి పరారయ్యారు. నగరంలోని శివాజీపాలెంలో జరిగిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి.

విజయవాడలోని కొత్తపేటకు చెందిన పల్లెల కిషోర్ (30) శివాజీపాలెంలో గల ఆరు కొళాయిల వద్ద ఒక ఇంటిలో అద్దెకు ఉంటున్నారు. తాపీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అతడితో సుమారు పదేళ్ల కిందట నగరంలోని తాటిచెల్ల పాలేనికి చెందిన అనూరాధ అనే యువతికి వివాహమైంది. పెళ్లైన కొద్ది రోజులకే ఇద్దరికీ మనస్పర్థలు రావడంతో ఆమె తన తల్లిదండ్రులకు వద్దకు వచ్చేసింది. అయితే, భార్య వదిలివెళ్లిపోవడంతో కిషోర్ మానసికంగా కుంగిపోయాడు. విజయవాడలో ఉంటే పరిస్థితి బాగోలేదన్న ఉద్దేశంతో నగరంలోని శివాజీపాలెంలో గల తన అక్క ఇంటికి తల్లితో కలిసి కొద్ది నెలల కిందట వచ్చేశాడు. అప్పటి నుంచి కిశోర్ సోదరే అతడికి కావాల్సిన మందులు, ఇంటి అద్దెను చెల్లిస్తూ వస్తున్నది.

ఈ నేపథ్యంలో కిశోర్ భార్య అనూరాధ పెద్ద మనుషుల ద్వారా భర్త వద్దకు వస్తానని చెప్పడంతో కొద్దిరోజుల కిందట తీసుకువచ్చి కిషోర్ దగ్గర పెట్టారు. అయితే, రాఖీ పౌర్ణమిరోజున వీరిద్దరూ మరోసారి గొడవ జరగడంతో అనూరాధ మళ్లీ తల్లిదండ్రుల వద్దకు వెళ్లిపోయింది. ఇదిలావుండగా మంగళవారం సాయంత్రం కృష్ణాష్టమి కావడంతో కిషోర్ ఇంటి చుట్టుపక్కల వారంతా ఉట్టి కట్టే చోటకు వెళ్లిపోయారు. ఆ సమయంలో కిషోర్ బాత్‌రూమ్‌లోకి వెళ్లి బయటకు వస్తున్న సమయంలో ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో అతడిపై దాడి చేసి కడుపులో పొడిచారు. దీంతో గాయమైన కిషోర్ అక్కడే పడిపోయాడు. సాయంత్రం ఏడున్నర గంటల వరకు భోజనానికి రాకపోవడంతో అతడి సోదరి ఓ వ్యక్తిని కిషోర్ ఉన్న ఇంటికి పంపించింది. అప్పటికే గాయంతో పడి ఉన్న కిషోర్‌ను చూసిన సదరు వ్యక్తి వెనక్కు వచ్చి విషయాన్ని తెలిపాడు. ఆమె కిషోర్ వద్దకు చేరుకుని 108కు ఫోన్ చేశారు. ప్రాథమిక చికిత్స అనంతరం కేజీహెచ్‌కు తరలించారు. కేజీహెచ్‌లో చికిత్స పొందుతున్న కిషోర్‌కు ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. అయితే, హత్యాయత్నానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

తల్లి చెంతకు చిన్నారి

- మూడు రోజుల కిందట అపహరణకు గురైన బాలిక



విలేఖరులతో మాట్లాడుతున్న సీఐ మురళి, పోలీసులు అప్పగించిన చిన్నారితో తల్లి రమణమ్మ


పెందుర్తి : ఇటీవల అపహరణకు గురైన మూడు నెలల చిన్నారి పాప తల్లి ఒడికి చేరింది. పెందుర్తి నల్ల క్వారీ సాయిబాబా ఆలయం వద్ద లభ్యమైన ఈ చిన్నారిని సీఐ జె.మురళి ఆమె తల్లి చెంతకు చేర్చారు. ఈ కేసుకు సంబంధించి మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సీఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.

నగరంలో గల జగదాంబ కూడలిలో యాచన చేసే కె.రమణమ్మ ఈ నెల 11న పెందుర్తి వెళ్లేందుకు మూడు నెలల చిన్నారితో ఆటో ఎక్కింది. ఆటో రెడ్నంగార్డెన్‌లో ఉండగా, ఇక్కడ తనకు చిన్న పని ఉందంటూ రమణమ్మ చిన్నారిని చూస్తూ ఉండమని చెప్పి వెళ్లింది. ఆమె తిరిగి వచ్చేసరికి ఆటోతో పాటు చిన్నారి కనిపించలేదు. చిన్నారి అపహరణకు గురైందని గ్రహించిన ఆమె వెంటనే భర్త భాస్కరరావుకు తెలిపింది. దీనిపై రమణమ్మ దంపతులు మూడో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

పెందుర్తిలో చిన్నారి ప్రత్యక్షం

మూడు రోజులు క్రితం అపహరణ గురైన మూడు నెలలు చిన్నారి మంగళవారం తెల్లవారుజామున పెందుర్తిలో ప్రత్యక్షమైంది. స్థానిక నల్లక్వారీ వద్ద ఉన్న సాయిబాబా ఆలయం వద్ద చిన్నారి ఏడుపు వినపడడంతో రాత్రి గస్తీ నిర్వహిస్తున్న పోలీసులు చూశారు. పాప ఉందన్న సమాచారాన్ని సీఐ జె.మురళికి తెలియపరిచారు. దీంతో సీఐ చిన్నారి ఆచూకీ కోసం ఆరా తీశారు. నల్ల క్వారీలో నివసిస్తున్న రమణమ్మ చిన్నారి తల్లి అని విచారణలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో రమణమ్మకు మంగళవారం పాపను అప్పగించారు. కేసును మూడో పట్టణ పోలీసులకు బదిలీ చేశారు. సమావేశంలో ఎస్ఐ రామారావు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సులో ప్రయాణికుడి మృతి



మృతి చెందిన ప్రయాణికుడు

సింహాచలం : విజయనగరం నుంచి సింహాచలం వస్తున్న ఆర్టీసీ బస్సులో గుర్తు తెలియని ప్రయాణికుడు మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి.

మంగళవారం ఉదయం 11 గంటలకు విజయనగరంలో పల్లెవెలుగు బస్సు ఎక్కిన గుర్తుతెలియని వ్యక్తి (58) సింహాచలానికి టికెట్టు తీసుకుని వెనుక సీటులో కూర్చున్నాడు. బస్సు సింహాచలం సమీపంలోని అడివివరం కూడలికి చేరుకునే సరికి అతడికి వెక్కిళ్లు మొదలై అంతలోనే స్పృహ తప్పారు. బస్సు కండక్టర్, తోటి ప్రయాణికులు వెంటనే 108కు సమాచారం అందించారు. బస్సు సింహాచలం బస్సుస్టేషన్‌కు చేరుకున్న అనంతరం 108 సిబ్బంది పరిశీలించి అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. బస్సు సిబ్బంది ఆర్టీసీ అధికారులు, గోపాలపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.

తురుముగెడ్డ జలాశయంలో మృతదేహం



మధురవాడ : జీవీఎంసీ నాలుగో వార్డు పీఎం పాలెం రత్నగిరి కాలనీ సమీపంలో ఉన్న తుమురుగెడ్డ జలాశయంలో ఒక వ్యక్తి మృతదేహాన్ని మంగళవారం గుర్తించారు. పీఎం పాలెం పునరావాస కాలనీకి చెందిన నరవ నాగేంద్ర (42) సోమవారం రాత్రి ఇంటి నుంచి వెళ్లిపోయాడు. కుటుంబ సభ్యులు వెతికినా కనిపించలేదు. మంగళవారం ఉదయం స్థానికులు జలాశయంలో నాగేంద్ర మృతదేహం ఉన్నట్టు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడి భార్య రెండేళ్ల కిందట మృతిచెందింది. కుమారుడు,కుమార్తె ఉన్నారు. మృతుడి తండ్రి అప్పారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు లక్ష్మణమూర్తి తెలిపారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు అందజేత



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నగరంలోని పోలీస్ బ్యారెక్స్‌లో జిల్లా ఇన్‌చార్జి మంత్రి నిమ్మకాయల చినరాజప్ప చేతులమీదుగా ప్రశంసా పత్రాలు అందుకుంటున్న జిల్లా అధికారులు సి.చంద్రశేఖర్‌రెడ్డి, ఎ.కల్యాణచక్రవర్తి, జి.నాగమణి, టీవీ సూర్యప్రకాశ్, జాన్ గాలియట్, జి.అర్జున్, ఎస్.వెంకటేశ్వరరావు, ఎస్.రాధారాణి, ఎంవీ గోవిందరాజులు, ఎంవీ సూర్యకళ, డి.వేణుగోపాల్, ఎ.సిరి (వరుసగా కుడివైపు నుంచి ఎడమకు)



...అందుకుంటున్న అధికారులు, సిబ్బంది డి.ప్రమీలాగాంధీ, ఎం.రాజేశ్వరి, జి.జవహర్‌లాల్‌నెహ్రూ, సత్తిబాబు, బీవీ రమణ, కె.పద్మలత, ప్రకాశరావు, పి.నరసింహమూర్తి, కేవీ రాజ్యలక్ష్మి, పి.రామారావు, కేవీ ఈశ్వరరావు, పి.శేష శైలజ, సీతారామరాజు, హరిప్రసాద్



...ఇ.సందీప్, ఆర్.పూర్ణిమాదేవి, ఎం.సువర్ణ రాజు, పి.ఆనందరావు, వి.సుధాకర్, కె.రాజారావు, ఎస్.వెంకట్, ఓ.సూర్యనారాయణ, వి.భవానీశంకర్, ఎం.బలరామరాజు, పి.దేవీకుమారి, ఎంవీఎస్ రెడ్డి, కె.కోటిలింగశర్మ, టి.పద్మావతి



...విజినిగిరి రాజు, బి.వేదమూర్తి, ఎస్‌వీఎస్ రమణమూర్తి, కె.శేషగిరికుమార్, కె.స్వర్ణలత, ఎం.శ్రీనివాసరావు, జిలానీ బాషా, జి.సత్యనారాయణ, ఎం.నరసింహులు, కె.మధుసూదనరావు, పి.శ్రీనివాసరావు, కె.దుర్గాసురేఖ, ఎల్.పద్మావతి, బి.రమేశ్, కె.శ్రీనివాసరావు



...జె.సీతారామరాజు, కె.స్వర్ణలత, జీవీఎన్ చంద్రశేఖర్‌రావు, డి.రాజేశ్, ఎల్‌బీఎస్‌హెచ్ దేవి, బి.సత్యవాణి, వై.గోవిందరావు, టీవీఆర్‌కే కుమార్, ఎస్.రామ్మూర్తి, కె.సూర్యనారాయణ, కె.రామారావు, రాజులనాయుడు, కె.పైడపునాయుడు, టి.లక్ష్మి, వైకే కిశోర్‌కుమార్



...ఎంవీ నారాయణ, సింహాద్రినాయుడు, కె.వైకుంఠరావు, సీహెచ్ ఉమాకాంత్, జె.ధర్మేంద్ర, ఎస్.రమేశ్, కొల్లి సతీశ్, జి.నరసింగరావు, జి.శ్రీకాంత్, ఐశ్వర్య రస్తోగి, పి.అనిల్‌కుమార్, మహేంద్ర మాథే, కె.అప్పలరాజు, పి.జగదీశ్, అమీర్‌హుస్సేన్ ఖాన్



పోలీసులకు ఉత్తమ సేవా పతకాలు..

స్వాతంత్ర్య సంబరాల్లో భాగంగా ఉత్తమ సేవలు అందించినందుకుగాను రాష్ట్ర హోం శాఖా మంత్రి నిమ్మకాయల చినరాజప్ప చేతులమీదుగా మెడల్స్ అందుకుంటున్న పోలీస్ అధికారులు శంకరరావు, కె.కాళిదాస్, వి.ధనరాజు, పి.రమణ, జీఎం గాంధీ, ఎస్.సత్యనారాయణ తదితరులు (వరుసగా కుడివైపు నుంచి ఎడమకు)

ప్రభుత్వ న్యాయవాది రవికుమార్‌కు

ప్రతిభా పురస్కారం

విశాఖపట్నం, ఆగస్టు 15 (ఆంధ్రజ్యోతి): ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లా కోర్టులోని ప్రభుత్వ న్యాయవాది తాళ్లూరి రవికుమార్‌కు రాష్ట్ర హోం శాఖా మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప ప్రతిభా పురస్కారాన్ని అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం పోలీస్ బ్యారెక్స్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని రవికుమార్ అందుకున్నారు. 2015లో ప్రభుత్వ న్యాయవాదిగా నియమితులైన రవికుమార్ విధి నిర్వహణలో చూపుతున్న ప్రతిభను గుర్తించిన న్యాయశాఖ అధికారులు గత మూడేళ్లుగా ఆయన్ను ప్రతిభా పురస్కారానికి ఎంపిక చేశారు.

జిల్లాలో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతం, కబ్జాలు, రికార్డుల ట్యాంపరింగ్‌ను సకాలంలో రవికుమార్ గుర్తించి తగిన చర్యలకు జిల్లాకలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వస్తున్నారు. దీంతో ప్రభుత్వ భూముల అన్యాక్రాంతానికి అడ్డుకట్టపడినట్టయింది. రవికుమార్‌కు పురస్కారం అందుకోవడం పట్ల పలువురు న్యాయశాఖ అధికారులు, న్యాయ వాదులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ నమ్మి సన్యాసిరావు కూడా మంత్రి చినరాజప్ప చేతులమీదుగా ప్రతిభా పురస్కారాన్ని అందుకున్నారు.



చినరాజప్ప చేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న తాళ్లూరి రవికుమార్, నమ్మి సన్యాసిరావు

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. **GAME: EmAg :: PLAY : -------**
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. **RENT: UOFS :: SOFT : --------**
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. **KIND : JLHJMOCE :: BEST : ------**
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. **FOUND: ENTMC :: GIVEN : -----**
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. **SMILE : DKHLR :: EXIST : -------**
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.

6. **MAP : 30 :: AIM : --------**
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. **EXAM: VCZN :: NOTE :-------**
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో అయిదో అక్షరం E
అపసవ్య దిశలో అయిదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. **CALM : 158 :: LONG: --------**
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120

9. **PARTNER: OBPUKFN :: CREATOR : --------**
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4	-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. **MISTAKE : IAEMSTK :: TEACHER: --------**
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాసారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. **COUSIN: NSOCUI :: REASON:--------**
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. **KING : TMRP :: NIKE : ------**
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRP గా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. **EAR : 90 :: BIG : --------**
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. **SMILE : TOLPJ :: LAUGH : --------**
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. **ICE: HAB::BIG : -------**
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. **TABLE : UDGSN :: CHAIR: ----------**
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. **5: 125 :: 7: --------**
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. **11: 132 :: 14 : --------**
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. **20:44:: 35: ----------**
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. **5:120:: 8: --------**
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. **3:27 :: 5: --------**
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. **I + K : 60 :: L + T : ----------**
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. **3: 81 :: 4 : ----------**
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయిల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పీహెచ్‌డీ పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in



పరాక్రమ పతకాల ప్రదానం

స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పరాక్రమ పతకాలు అందుకుంటున్న పోలీసు అధికారులు : కింజరపు ప్రభాకర్, ఏసీపీ ట్రాఫిక్, వైజాగ్ (సీ), రెడ్డిశ్రీనివాస్, డీఎస్పీ, డీటీసీ, వైజాగ్, ఎ.వెంకటరావు, ఇన్‌స్పెక్టర్, ఎస్‌బీపై, వైజాగ్ (ఆర్), మైలవరపు శ్రీనివాసరావు - ఎస్‌ఐ వైజాగ్ సిటీ, మండపాటి చంద్రశేఖరరాజు, హెడ్‌కానిస్టేబుల్, సీఐడీ, వైజాగ్ (ఎడమ నుంచి కుడి)

పంద్రాగస్టు రోజున మద్యం అమ్మకం !

•ఒకరి అరెస్టు •57 మద్యం సీసాలు స్వాధీనం

సీతంపేట: స్వాతంత్ర్య దినోత్సవం రోజున మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని నాలుగో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి 57 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. వివరాలిలా ఉన్నాయి. అక్కయ్యపాలెం నరసింహనగర్‌లోని గణేష్ వైన్స్‌లో వెనుక నుంచి మద్యం అమ్ముతున్నారన్న సమాచారంతో ఫోర్త్ టౌన్ ఎస్‌ఐ శివ తన సిబ్బందితో దాడి చేశారు. మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని అరెస్టు చేశారు.



మద్యం సీసాలతో నిందితుడు

ట్రాఫిక్ ఉల్లంఘనులపై కొరడా

సిగ్నల్ జంప్ చేస్తే రూ.1000...ట్రిపుల్ రైడింగ్ అయితే రూ.1000, రాంగ్ పార్కింగ్ అయితే రూ.1000, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే రూ.1,500, మైనర్ డ్రైవింగ్ అయితే రూ.1,500, మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష...మత్తులో ప్రమాదానికి కారణమైతే క్రిమినల్ కేసు...ఇవి ట్రాఫిక్ ఉల్లంఘనులపై పోలీసులు గత రెండు నెలలుగా తీసుకుంటున్న చర్యలు...వసూలు చేస్తున్న జరిమానాలు.

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

రోడ్డు ప్రమాదాలకు అడ్డుకట్ట వేయడంపై పోలీసులు సీరియస్‌గా దృష్టిసారించారు. ఉల్లంఘనకు పాల్పడిన వాహన చోదకులు జరిమానా నుంచి తప్పించుకునేందుకు వీల్లేకుండా సాంకేతిక పరిజ్ఞానం సహాయం తీసుకుంటున్నారు. నగరంలో సుమారు ఎనిమిది లక్షల వరకూ వాహనాలు వున్నాయి. వీటిలో ఆరు లక్షలు ద్విచక్ర వాహనాలు కాగా 1.5 లక్షల వరకూ కార్లు, మిగిలినవి ఇతర వాహనాలు వుంటాయి. నగర విస్తరణకు అనుగుణంగానే వాహనాల సంఖ్య కూడా పెరుగుతోంది. వాహనాల సంఖ్య పెరుగుదలకు అనుగుణంగా రోడ్ల విస్తరణ జరగకపోవడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. దీనికితోడు జాతీయ రహదారి కూడా నగరం మధ్య నుంచే వెళుతుండడంతో కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్య తీవ్రంగా వుంటోంది. ఈ నేపథ్యంలో హనుమంతవాక, వెంకోజీపాలెం, ఇసుకతోట, మద్దిలపాలెం, సత్యం కూడలి, ఎన్ఏడీ జంక్షన్ వంటి ప్రాంతాల్లో సిగ్నల్ పడితే వాహనాలు రోడ్లపై భారీగా నిలిచిపోతాయి. అయితే గ్రీన్‌సిగ్నల్ పడేంత వరకూ వేచివుండే ఓపికలేక కొందరు ముందుకు వెళ్లిపోతున్నారు. దీనివల్ల చాలాసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. నగర పరిధిలో ఏటా సగటున 1500 వరకూ రోడ్డు ప్రమాదాలు జరిగి 400 మంది వరకూ మృత్యువాత పడుతున్నారు. మరో 1500 మంది క్షతగాత్రులుగా మారుతున్నారు. ఏటేటా ఈ సంఖ్య పెరుగుతుండడంతో వీటికి అడ్డుకట్ట వేయడంపై పోలీసులు దృష్టిసారించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తూ పట్టుబడే వారిపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధిస్తున్నా, స్వల్ప మొత్తం కావడంతో పెద్దగా పట్టించుకోవడంలేదు. కొందరైతే పోలీసులకు పట్టుబడినా తమకున్న పలుకుబడితో ఒత్తిడి తెచ్చి జరిమానా కట్టకుండా తప్పించుకుంటున్నారు. దీంతో పోలీసులు ఎన్ని చర్యలు తీసుకున్నా ఫలితం లేకుండా పోతోంది. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించే వారికి విధించే జరిమానాలను రాష్ట్ర ప్రభుత్వం భారీగా పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. ప్రమాదకరంగా వ్యవహరించే వాహనచోదకులకు భారీ జరిమానా విధించడంతో పాటు కఠిన చర్యలు తీసుకునే వెసులుబాటును పోలీసులకు కల్పించింది. దీనిప్రకారం ఎవరైనా జంక్షన్ వద్ద రెడ్‌సిగ్నల్ పడితే స్టాప్‌లైన్‌ను దాటి వాహనం ఆపినా, సిగ్నల్ జంప్ చేసినా తీవ్ర ఉల్లంఘనగా భావించి రూ.వెయ్యి నుంచి రూ.1,500 వరకూ జరిమానా విధించవచ్చు. అలాగే కూడళ్ల వద్ద ఫ్రీ లెఫ్ట్ కార్నర్‌ల వద్ద వాహనాలను పార్కింగ్ చేసినట్టయితే ప్రమాదాలకు కారణంగా వ్యవహరించారనే అభియోగంపై పోలీసులు రూ.వెయ్యి వరకూ జరిమానా విధిస్తున్నారు. సెల్‌ఫోన్ డ్రైవింగ్ చేస్తే కూడా రూ.1,500 జరిమానా విధిస్తున్నారు. డ్రైవింగ్ లైసెన్సు లేకుండా వాహనం నడిపినా, మైనర్లు వాహనం నడుపుతూ పట్టుబడినా వాహనం నడిపే వ్యక్తితోపాటు వాహన యజమానికి రూ.1,500 జరిమానా విధిస్తున్నారు. ట్రిపుల్ రైడింగ్‌తో పట్టుబడినా ఎదుటివారి ప్రాణాలకు ముప్పు కలిగేలా డేంజరస్ డ్రైవింగ్ చేస్తున్నారనే అభియోగంపై కేసు నమోదుచేసి రూ.వెయ్యి వరకూ జరిమానా విధిస్తున్నారు. మద్యం సేవించి వాహనాలను నడిపితే తమ ప్రాణాలతోపాటు ఎదుటివారి ప్రాణాలకు కూడా అపాయం కలిగించారనే అభియోగంపై కేసు నమోదుచేసి జైలుకు తరలిస్తున్నారు. ఎక్కడైనా ప్రమాదం జరిగి ఎవరైనా మృతిచెందినట్టయితే...ఆ ప్రమాదానికి కారణమైన వాహన చోదకుడు మద్యం మత్తులో వున్నట్టయితే అతనిపై 304ఏ సెక్షన్ కాకుండా తీవ్రమైన నేరంగా పరిగణించి 304 (2) సెక్షన్ కింద క్రిమినల్ కేసు నమోదుచేస్తున్నారు.

అక్కడికక్కడే జరిమానా రశీదు

ట్రాఫిక్ ఉల్లంఘనకు పాల్పడి పోలీసులకు పట్టుబడితే కొంతమంది తమ పలుకుబడితో ఒత్తిడి తెచ్చి జరిమానా లేకుండా తప్పించుకుని వెళ్లిపోతున్నారు. దీనివల్ల వాహన చోదకులకు ట్రాఫిక్ నిబంధనల ఆవశ్యకత తెలియకపోవడంతోపాటు పోలీసులు వున్నారనే భయం కూడా లేకుండాపోతోంది. దీనివల్ల ప్రమాదాలు యథావిధిగానే జరిగిపోతున్నాయి. ఈ విషయాన్ని గుర్తించిన పోలీస్ ఉన్నతాధికారులు దీనికి అడ్డుకట్ట వేయడంపై దృష్టిపెట్టారు. విజయవాడకు చెందిన 'డేటా ఇవాల్వ్' కంపెనీతో ఒప్పందం చేసుకున్నారు. ఆ కంపెనీ రూపొందించిన మొబైల్‌యాప్‌ను ట్రాఫిక్ పోలీసుల సెల్‌ఫోన్లలో ఇన్‌స్టాల్ చేయించారు. ట్రాఫిక్ పోలీసులు నిబంధనలు అతిక్రమిస్తూ పట్టుబడిన వారికి యాప్ సహాయంతో అక్కడికక్కడే జరిమానా విధించి దానికి రశీదు అక్కడే అందజేస్తున్నారు. వాహన చోదకులు ఆ మొత్తాన్ని అక్కడే చెల్లించి లేదా మీ సేవా కేంద్రాల్లో చెల్లించి తమపై కేసును క్లియర్ చేసుకోవాల్సి వుంటుంది. ఒకవేళ వాహనచోదకుడి వద్ద ఆ సమయంలో నగదు లేకపోయినా డెబిట్‌కార్డు సహాయంతో ఆ మొత్తాన్ని చెల్లించే వెసులుబాటు వుంటుంది.

యాప్ ఎలా పనిచేస్తుందంటే...

నిబంధనలు అతిక్రమించిన వారిని పోలీస్ సిబ్బంది ఎస్ఐ లేదా సీఐ వద్దకు తీసుకువెళతారు. సదరు అధికారి తన మొబైల్‌లోని యాప్‌ను లాగిన్ చేయగానే విజయవాడ కేంద్రంగా పనిచేసే సర్వర్‌కు అనుసంధానం అవుతుంది. పట్టుబడిన వాహన చోదకుడి అతిక్రమణను ఎంపిక చేయగానే దానికి చెల్లించాల్సిన అపరాధ రుసుము వివరాలు వస్తాయి. తర్వాత వాహనం నంబర్ ఎంటర్ చేయగానే వాహన యజమానికి సంబంధించిన వివరాలు, చిరునామా వస్తాయి. తర్వాత వాహనం చోదకుడి డ్రైవింగ్ లైసెన్స్ నంబర్‌ను ఎంటర్ చేయగానే అతనికి సబంధించిన వివరాలు డిస్‌ప్లే అవుతాయి. వాహన చోదకుడు ఆ మొత్తాన్ని నగదు రూపంలో చెల్లిస్తాడా? కార్డు ద్వారా చెల్లిస్తాడా? లేదా మీ సేవా కేంద్రంలో చెల్లిస్తాడా? లేదా వాహనం సీజ్ చేస్తున్నారా? అనేదాని ప్రకారం ఆప్షన్ ఇవ్వగానే అక్కడే వున్న ప్రింటర్ నుంచి ఒక రశీదు వచ్చేస్తుంది. దానిని వాహన చోదకుడికి ఇచ్చి ట్రాఫిక్ పోలీసులు తదుపరి చర్యలు తీసుకుంటారు.

సర్వేయర్ లీలలు

(ఆంధ్రజ్యోతి/విశాఖపట్నం)

విశాఖపట్నంలో వేల కోట్ల రూపాయల విలువైన భూ కుంభకోణంలో కీలక నిందితుడైన గేదెల లక్ష్మీగణేశ్వరరావు అల్లాటప్పా మనిషి కాదని, అక్రమాల్లో ఆరితేరినవాడనే మాటలు వినిపిస్తున్నాయి. సర్వేయర్‌గా పనిచేసిన కార్యాలయాల్లో కీలకమైన ప్రభుత్వ రికార్డులను కొల్లగొట్టి, వాటి సాయంతో ఎక్కడికక్కడ భూములను తన కుటుంబ సభ్యులు, బంధువుల పేరిట మార్పించేశాడు. వాటిపై సిట్ లోతుగా దర్యాప్తు చేస్తోంది. ఇప్పటికే కొడుకులు, వారి స్నేహితుల పేరిట పలు భూములను రిజిష్టర్ చేసినట్టు గుర్తించింది. తాజాగా కొమ్మాదిలో ఏడెకరాల అటవీ భూమికి గణేశ్వరరావు తన పెద్దన్నయ్య కృష్ణారావు పేరిట రికార్డులు సృష్టించాడని సిట్‌కు సమాచారం అందింది. ప్రస్తుతం ఆ వివరాల సేకరణలో నిమగ్నమైంది.

కొమ్మాదిలో సర్వే నంబర్ 28 అటవీ భూమి. సర్వేయర్ గణేష్ తెలివిగా ఆ సర్వే నంబరును సబ్ డివిజన్ చేసి 28/2లో 3.9 ఎకరాలు, 28/3లో 3.18 ఎకరాలు అన్నయ్య కృష్ణారావు పేరిట రిజిష్టర్ చేసినట్టు అనుమానిస్తున్నారు. ఇందుకు సంబంధించిన కీలక పత్రాలు కూడా సేకరించినట్టు తెలిసింది. అయితే ఇదే సర్వే నంబర్లలో కొంత భూమిని జి.శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి తన స్వాధీనంలో వుంచుకున్నాడు. దీంతో గేదెల కృష్ణారావు, శ్రీనివాసరెడ్డి మధ్య అటవీ భూమి కోసం పోరాటం జరుగుతోంది. ఒకరిపై మరొకరు కేసులు కూడా పెట్టుకున్నట్టు సమాచారం. శ్రీనివాసరెడ్డిపై కృష్ణారావు పోతిన మల్లయ్యపాలెం పోలీసు స్టేషన్‌లో ఎస్సీ, ఎస్టీ వేధింపుల కేసు కూడా పెట్టారని విశ్వసనీయంగా తెలిసింది. సర్వే నంబర్లు 28/2, 28/3ల్లో లేఅవుట్ వేసిన శ్రీనివాసరెడ్డి దాన్ని సక్రమం చేసుకునేందుకు వుడాకు ఎల్‌ఆర్‌ఎస్ కింద దరఖాస్తు చేసుకున్నారు. అక్కడ దానికి ఆమోదం లభించకుండా కృష్ణారావు పావులు కదిపినట్టు సమాచారం.

సీపీఐ నారాయణ గొడవ పడింది ఆ భూమిలోనే...

ఇటీవల సిట్ దర్యాప్తు మొదలైన నేపథ్యంలో ప్రభుత్వ భూములను పరిరక్షించాలంటూ సీపీఐ నాయకుడు నారాయణ కొమ్మాది వెళ్లి ఆందోళన చేపట్టారు. సర్వే నంబరు 28/2 దగ్గరకు వెళ్లి అక్కడ నిర్మించిన ప్రహరీని కాలితో తన్నగా అది విరిగి కాలిపై పడడంతో గాయమైంది. వారు ఏ స్థలం కోసం ఆందోళన చేశారో ఆ భూమి తనదంటూ సర్వేయర్ గణేష్ అన్నయ్య కృష్ణారావు కోర్టులో వ్యాజ్యం నడుపుతున్నారు. సర్వే నంబరు 28/2లో 10.18 ఎకరాలు వుండగా అందులో కొంత మాజీ సైనికుడు దాకవరపు రాములుకు కేటాయిస్తే వారి నుంచి తాను కొనుగోలు చేసినట్టు శ్రీనివాసరెడ్డి చెబుతున్నారు. అయితే ఆ పేరు గల వ్యక్తి, పత్రాల్లో పేర్కొన్న చిరునామాలో లేరని, ఇదంతా లేని వ్యక్తి పేరుతో భూమిని కొట్టేశారంటూ కలెక్టర్‌కు, సిట్‌కు సీపీఐ జిల్లా కార్యదర్శి స్టాలిన్ ఫిర్యాదు చేశారు. దీనిపై దర్యాప్తు చేస్తున్నప్పుడు సర్వేయర్ గణేశ్, ఆయన సోదరుడు కృష్ణారావుల సంబంధం బయటకు వచ్చినట్టు సమాచారం..

గేదెల సోదరులపై కూపీ

సర్వేయర్ గణేశ్వరరావు అన్నయ్యలు ఇద్దరు విశాఖపట్నంలో వుంటున్నారు. వారిలో ఒకరి పేరు కృష్ణారావు. ఆయన ఎంవీపీ కాలనీ సెక్టార్-1లో వుంటారు. వాణిజ్య పన్నుల శాఖలో ఏసీటీఓగా పనిచేసి పదవీ విరమణ చేశారు. ఆ తరువాత ఆయన 2014 ఎన్నికల్లో విశాఖపట్నం పార్లమెంటు స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి 1,118 ఓట్లు తెచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన ఎన్నికల సంఘానికి సమర్పించిన అఫిడవిట్‌లో తనకు రూ.65 కోట్ల స్థిర, చరాస్తులు వున్నాయని పేర్కొన్నారు. సిట్ ఇప్పుడు దీనిపై కూడా దృష్టి సారించింది. ఒక ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసి రిటైరైన వ్యక్తికి రూ.65 కోట్ల విలువైన ఆస్తులు ఎలా వచ్చాయి?, వారసత్వంగా వారికి ఏమైనా ఆస్తులు వచ్చాయా? అనే వివరాలపై కూపీ తీస్తోంది. ఈ వివరాలను ఆదాయ పన్ను శాఖకు కూడా పంపించి ఎంత పన్ను కడుతున్నారు? ఈ ఆస్తులన్నీ ఆయన కొనడానికి సర్వీసులో వుండగా అనుమతులు తీసుకున్నారా? లేదా? అనే అంశాలు కావాలని కోరింది.

ఇంకో అన్నయ్యదీ అదే పరిస్థితి

గణేశ్‌కు అప్పారావు పేరుతో మరో అన్నయ్య వున్నారు. ఆయన అక్కయ్యపాలెం లలితానగర్‌లో నివాసం వుంటున్నారు. ఆయన కూడా వాణిజ్య పన్నుల శాఖలో చినవాల్తేరు సీటీఓగా పనిచేసి రిటైరయ్యారు. ఆయన 2014 ఎన్నికల్లో బీఎస్పీ తరపున అరకులోయ ఎంపీగా పోటీ చేయడానికి టిక్కెట్ కోసం శత విధాలా ప్రయత్నించారు. ఎన్నికల్లో బాగా ఖర్చు చేయగలనంటూ ఆయన పార్వతీపురంలో మెయిన్‌రోడ్డును ఆనుకొని తనకు 25 ఎకరాల భూమి వుందని ఆ పార్టీ నాయకులకు చెప్పినట్టు సమాచారం. అయితే ఆయనకు టిక్కెట్ రాకపోవడంతో పోటీ చేయలేకపోయారు.

రికార్డులు ఒకలా...

గేదెల కుటుంబీకులు ఎస్టీ సామాజిక వర్గానికి చెందినవారమంటూ ఉద్యోగాలు పొందారు. దీనిపై ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘమే కేసు వేసింది. సర్వేయర్ గణేష్ విశాఖపట్నం నుంచి విజయనగరం బదిలీ కాగా అక్కడ జాయింట్ కలెక్టర్‌గా పనిచేసిన చంద్రవదన్ ఆయన్ను విధుల్లో చేర్చుకోవడానికి నిరాకరించినట్టు సర్వే శాఖకు చెందిన ఉద్యోగులు చెబుతున్నారు. ఈ వివాదం ఇంకా తేలకపోవడం వల్లనే మూడేళ్ల క్రితం రిటైరైన ఓ అన్నయ్యకు ప్రభుత్వం నుంచి ఇంకా పెన్షన్ సెటిల్‌మెంట్ జరగలేదని వీరి గురించి తెలిసిన వారు చెబుతున్నారు.

మొత్తం కూపీ లాగాలి

సర్వేయర్ గణేష్‌పైనే కాకుండా వారి అన్నదమ్ముల వ్యవహారాలపైనా సిట్ పూర్తి వివరాలు సేకరిస్తే..కళ్లు తిరిగే వాస్తవాలు బయటకు వస్తాయని సర్వే శాఖ వర్గాలు పేర్కొంటున్నాయి. ఆ దిశగా దర్యాప్తు సాగాలని అంతా కోరుకుంటున్నారు.

గణేష్ విచారణకు సన్నాహం

నేడు కోర్టులో పిటిషన్ వేయనున్న పోలీసులు

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ భూముల రికార్డులు ట్యాంపరింగ్ కేసులో ఆరిలోవ పోలీసులు అరెస్టు చేసిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే గణేశ్వరరావు అలియాస్ గణేష్‌ను కస్టడీకి కోరుతూ పోలీసులు బుధవారం కోర్టులో పిటిషన్ వేయనున్నట్టు తెలిసింది. మధురవాడ, కొమ్మాది, పీఎంపాలెం రెవెన్యూ పరిధిలోని సుమారు 395 ఎకరాల ప్రభుత్వ భూమికి సంబంధించిన రికార్డులను ట్యాంపరింగ్ చేయడంలో కీలకంగా వ్యవహరించిన గణేష్‌ను పోలీసులు హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. ఈ కేసులో కీలకం సమాచారం రాబట్టడం కోసం గణేష్‌ను తమకు అప్పగించాలని పోలీసులు కోర్టును కోరనున్నారు.

సిట్ కూడా సిద్ధం..

సర్వేశాఖ ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావును విచారించేందుకు సిట్ సిద్ధమవుతున్నట్లు తెలిసింది. జ్యుడీషియల్ కస్టడీలో వున్న గణేశ్వరరావును విచారణ చేసేందుకు అనుమతి కోసం సిట్ అధికారులు బుధ లేదా గురువారాల్లో కోర్టులో పిటిషన్ దాఖలు చేసే అవకాశముందని సమాచారం.

... మొదటి పేజీ తరువాయి

పునరంకితమవ్వాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. స్మార్ట్‌సిటీగా, రాష్ట్ర ఆర్థిక రాజధానిగా విశాఖ దిన దినాభివృద్ధి చెందుతోందని చినరాజప్ప అన్నారు. అందరూ కలిసి జిల్లాను మరింత ప్రగతి పథంలో నడిపించేందుకు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. జిల్లాలో వ్యవసాయ, అనుబంధ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ 2018 నాటికి పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషిచేస్తున్నదని పేర్కొన్నారు. ఇది పూర్తయితే జిల్లాలో 1.45 లక్షల ఎకరాలకు సాగునీరు అందే మార్గం ఏర్పడుతుందన్నారు. ఖరీఫ్ సీజన్‌లో రూ.1537 కోట్లు పంట రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకొని, 82,989 మందికి రూ.602 కోట్ల రూపాయలు అందజేశామన్నారు.

విద్య, వైద్య రంగాలకు పెద్దపీట

విశాఖ జిల్లాను విద్య, వైద్య రంగాల్లో ముందు వరుసలో వుంచాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. పలు పాఠశాలల్లో డిజిటల్, ఆన్‌లైన్ పద్ధతిలో విద్యాబోధన జరుగుతోందని పేర్కొన్నారు. విశాఖను ప్రముఖ విద్యాకేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఐఐఎం, పెట్రోలియం విశ్వవిద్యాలయం, లా యూనివర్సిటీ తదితర విద్యాసంస్థలను ఏర్పాటు చేశామన్నారు. గిరిజనులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఏజెన్సీలోని 11 మండలాల్లో వైద్యుల కొరత లేకుండా పోస్టులు భర్తీ చేశామన్నారు. రెండు హెల్త్ ఏటీఎంలను, గర్భిణుల కోసం తల్లీబిడ్డా ఎక్స్‌ప్రెస్‌లను నడుపుతున్నామని తెలిపారు. కాపు కార్పొరేషన్ ద్వారా జిల్లాలో ఆర్థికంగా వెనుకబడిన పలువురికి రూ.10 కోట్ల విలువైన 40 యూనిట్లను 50 శాతం రాయితీపై అందజేశామని చెప్పారు. బీసీ అభ్యుదయ యోజన కింద 2,469 మంది లబ్ధిదారులకు రూ.27.74 కోట్లు మంజూరు చేశామన్నారు. షెడ్యూల్ కులాల సేవా సహకార సంస్థ ద్వారా డైరెక్ట్ లోన్ పథకం కింద ఎస్సీ నిరుద్యోగులు 93 మందికి ఇన్నోవాలు, ట్రాక్టర్లు, ఆటోలు, జెరాక్స్ యూనిట్ల కోసం రూ.4 కోట్లు మంజూరుచేశామన్నారు. మహిళా సాధికారత సాధనే లక్ష్యంగా చంద్రన్న చేయూత ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని ఒక్కొక్క మహిళకు రూ.10 వేలు పెట్టుబడి నిధిగా అందించామని తెలిపారు. జిల్లాలో 44,214 సంఘాలకు లబ్ధి చేకూరిందన్నారు. స్త్రీ నిధి పథకం కింద ఈ ఏడాది 8,313 మంది మహిళా స్వయంసహాయక సంఘ సభ్యులకు రూ.19.26 కోట్లు కేటాయించామన్నారు. శ్రీ శిశు సంక్షేమానికి అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు అన్న అమృత హస్తం కింద గుడ్డు, పాలు అందించామన్నారు.

విశాఖకు పర్యాటక వన్నెలు

విశాఖను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నామని చినరాజప్ప తెలిపారు. ఏజెన్సీలోని పలు ప్రాంతాల్లో కొత్తగా రూ.10 కోట్ల వ్యయంతో రిసార్ట్ నిర్మాణంతో పాటు రుషికొండ, యారాడ బీచ్‌లలో అనేక ప్రాజెక్టులు రానున్నాయన్నారు. వుడా ఆధ్వర్యంలో హెలీ టూరిజం, కైలాసగిరి స్కైటవర్, టీయూ-142 ఎయిర్‌క్రాఫ్ట్ మ్యూజియాలను త్వరలోనే ప్రారంభిస్తామని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో హోటళ్ళు, ట్రావెల్స్, బోటింగ్ క్లబ్బుల ఏర్పాటుకు ప్రతిపాదించామన్నారు.

పరిశ్రమల స్థాపనకు కృషి

విశాఖలో నిర్వహించిన సీఐఐ భాగస్వామ్య సదస్సుల్లో రూ.4.78 కోట్ల విలువైన 361 ఒప్పందాలు జరిగాయని పేర్కొన్నారు. ఇందులో భాగంగా విశాఖ జిల్లాలో రూ.56,443 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు 26 ఒప్పందాలు జరిగాయని, ఇవి త్వరలోనే కార్యరూపం దాల్చనున్నాయన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో 2016-17లో 1.1 లక్షల కుటుంబాలకు వంద రోజులు పని కల్పించామన్నారు. ఉపాధి వ్యయంలో రూ.642.15 కోట్లు ఖర్చుతో దేశంలోనే జిల్లాను నాల్గవ స్థానంలో నిలపగలిగామన్నారు. నీరు-చెట్టు పథకం కింద చెరువుల పూడికతీత, కొత్త చెక్‌డ్యామ్‌ల నిర్మాణాలు చేపట్టామని పేర్కొన్నారు. జిల్లాలో రూ.39 కోట్ల అంచనాలతో 941 పనులు ప్రగతిలో ఉన్నాయని వెల్లడించారు.

సంక్షేమం, అభివృద్ధి

స్మార్టు విశాఖ..

విశాఖ నగరాన్ని ఆకర్షణీయ నగరంగా తీర్చిదిద్దేందుకు రూ.1,602 కోట్ల అంచనా వ్యయంతో ఐదు సంవత్సరాలకు కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. స్మార్ట్‌సిటీ ప్రతిపాదనల్లో నిరంతర మంచినీటి సరఫరా, మురుగునీటి పారుదల, స్మార్టు వీధులు, పచ్చదనం, భూగర్భ విద్యుత్ లైన్లు, తీరప్రాంత రక్షణ, బీచ్‌రోడ్డు అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గతేడాది స్వచ్ఛ సర్వేక్షణ్‌లో విశాఖకు ఐదవ ర్యాంకు రాగా ఈ ఏడాది మూడో స్థానం దక్కిందని గుర్తుచేశారు. ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ ఎకానమికీ, లావాదేవీలకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాలు, హ్యాకింగ్‌ను అరికట్టేందుకు పటిష్ఠమైన వ్యవస్థను రూపొందించాలనే లక్ష్యంతో ప్రపంచంలోనే తొలిసారిగా ఫిన్‌టెక్ టవర్‌ను విశాఖలో ప్రారంభించామని మంత్రి తెలిపారు.

మహిళలకు ఇళ్ల పట్టాలు

దేశంలో ఎక్కడా లేనివిధంగా తొలిసారిగా విశాఖలో మహిళల పేరిట ఇళ్ల స్థలాల పట్టాలను అందించిన ఘనత ప్రభుత్వానికే చెందుతుందని మంత్రి చినరాజప్ప అన్నారు. నిరుపేదలు నివాసముంటున్న వంద గజాల్లోపు భూములను క్రమబద్ధీకరిస్తూ రెండు విడతల్లో 51,911 మంది మహిళా లబ్ధిదారులకు సుమారు రూ.8,369 కోట్ల విలువైన 35.9 లక్షల చదరపు గజాల భూమిని పంపిణీ చేశామని పేర్కొన్నారు.

భూసమస్యల పరిష్కారానికి సిట్

విశాఖలో భూవివాదాల పరిష్కారానికి ప్రభుత్వం ప్రత్యేకంగా సిట్‌ను నియమించిందని మంత్రి తెలిపారు. భూవివాదాలు, రికార్డుల ట్యాంపరింగ్ వంటి సమస్యలపై ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను నిష్పక్షపాతంగా పరిశీలించి, బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ప్రభుత్వ భూములకు పూర్తిస్థాయి రక్షణ కల్పిస్తామన్నారు.

స్వచ్ఛ భారత్‌లో ప్రగతి

జిల్లాలో గత ఏడాది 28 గ్రామ పంచాయతీలను, ఈ ఏడాది ఇప్పటివరకు 106 గ్రామ పంచాయతీలను బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దామని పేర్కొన్నారు. స్వచ్ఛభారత్, గ్రామీణ ఉపాధి కింద 2,43,988 మరుగుదొడ్లు మంజూరుచేశామని తెలిపారు. నిరుపేద హిందూ, ముస్లిం, క్రైస్తవులకు చంద్రన్న కానుకలు అందించి పండుగపూట వెలుగులు నింపామని చెప్పారు. జిల్లాలో కొత్తగా 66,860 వంట గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేశామన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం కింద ప్రతినెలా సుమారు మూడు లక్షల మందికి రూ.36.86 కోట్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

రెండు జాతీయ రహదారులు

జిల్లాలో సుమారు రూ.1900 కోట్ల అంచనాతో 284 కిలోమీటర్ల పొడవుగల రెండు జాతీయ రహదారులకు డీపీఆర్ సిద్ధం చేశామని తెలిపారు. మరో రూ.3 వేల కోట్ల అంచనాతో రాజమండ్రి నుంచి విజయనగరం కలుపుతూ 444 కిలోమీటర్ల పొడవున డబుల్ రోడ్డు మంజూరు చేశామని తెలిపారు. క్రీడలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ కొమ్మాదిలో రూ.2.41 కోట్ల వ్యయంతో మినీస్టేడియం పనులు పూర్తయ్యాయన్నారు. మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం కన్వర్జెన్సీతో 123 పాఠశాలల్లో క్రీడామైదానాలను అభివృద్ధి చేశామన్నారు. గిరిజనుల సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి రూ.5 లక్షల ఎకరాల్లో కాఫీ, మిరియాల సాగు లక్ష్యంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎన్టీఆర్ సుజల స్రవంతి పథకం కింద రూ.2కే 20 లీటర్ల తాగునీరు అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో గత మూడేళ్లలో నేరాల సంఖ్య తగ్గించామని తెలిపారు. జిల్లా అభివృద్ధికి అన్నివిధాలా కృషిచేసిన అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీసు ఇతరత్రా అన్నివర్గాలకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి శుభాకాంక్షలు తెలిపారు.

హాజరైన అతిథులు

పతాకావిష్కరణ అనంతరం మంత్రి చినరాజప్ప, కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ వివిధ విద్యా సంస్థల నుంచి వచ్చిన ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకల్లో డీఐజీ శ్రీకాంత్, నగర పోలీస్ కమిషనర్ యోగానంద్, జాయింట్ సీపీ నాగేంద్రకుమార్, జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్‌శర్మ, జాయింట్ కలెక్టర్ సృజన, ఎమ్మెల్సీ ఎంవీవీఎస్ మూర్తి, జడ్పీ చైర్పర్సన్ లాలం భవానీ, ఎమ్మెల్యేలు వాసుపల్లి గణేష్‌కుమార్, విష్ణుకుమార్‌రాజు, డీసీసీబీ చైర్మన్ సుకుమారవర్మ తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ సతీసమేతంగా హాజరయ్యారు.

అలరించిన శకటాలు

స్వాతంత్ర్య వేడుకల్లో భాగంగా పలు శాఖలు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రదర్శించిన శకటాలు ఆకట్టుకున్నాయి. డీఆర్‌డీఏ శకటానికి మొదటి బహుమతి, గృహనిర్మాణ శాఖ శకటానికి ద్వితీయ, వైద్య, ఆరోగ్య శాఖ శకటానికి తృతీయ బహుమతులు ప్రకటించారు. మిగిలిన అన్ని శాఖల శకటాలు కూడా చూపరులను అలరించాయి.

ప్రత్యేక ఆకర్షణగా చిన్నారుల నృత్యాలు

వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు ఇచ్చిన ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మధురవాడకు చెందిన విజయం పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన పాడుదుమా స్వేచ్ఛాగీతం, శాక్రెడ్ హార్ట్ హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన దేశమేరా రంగీలా నృత్యాలు ఆకట్టుకున్నాయి. మల్కాపురం, జ్ఞానాపురం జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థులు ఇచ్చిన ప్రదర్శనలు అలోచింపజేసింది. పెన్ స్కూల్ విద్యార్థులు, మధురవాడ జీవీఎంసీ స్కూల్ విద్యార్థులు జయహో జయహో నృత్యం ఆకట్టుకున్నాయి.

ఆస్తుల పంపిణీ...

వివిధ ప్రభుత్వ పథకాల లబ్ధిదారులకు మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ రుణాలు పంపిణీ చేశారు. డీఆర్‌డీఏ, ఎస్సీ, బీసీ, కార్పొరేషన్, వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా ఏర్పాటుచేసిన స్టాళ్లలో 4,355 మంది లబ్ధిదారులకు వివిధ పథకాల కింద రూ. 13,565 కోట్ల విలువ చేసే ఆస్తులను అందజేశారు.



కళాకారుల సంస్కృతిక ప్రదర్శన

లక్ష్యం దిశగా వాల్తేరు డివిజన్

రైల్వేలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

విశాఖపట్నం: తూర్పుకోస్తారైల్వే వాల్తేరు డివిజన్‌లో స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగాయి. ఆర్పీఎఫ్ పరేడ్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన ఈ కార్యక్రమానికి వాల్తేరు డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ అజయ్ అరోరా ముఖ్యఅతిథిగా విచ్చేసి పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయ రైల్వేలో అత్యధిక ఆదాయాన్ని సమకూరుస్తున్న డివిజన్లలో వాల్తేరు డివిజన్ ప్రథమ స్థానంలో నిలుస్తోందన్నారు. గత వార్షిక సంవత్సరంలో (2016-17) 52.70 మిలియన్ టన్నుల సరుకు రవాణా చేసి రూ.5864.24 కోట్లు, 35.57 మిలియన్ ప్రయాణికులను వివిధ గమ్యాలకు చేర్చి రూ.498.92 కోట్లు సమకూర్చడం ద్వారా మొత్తం రూ.6456.39 కోట్లను ఆర్జించిందని తెలిపారు. ఈ వార్షిక సంవత్సరానికి సంబంధించి ఏప్రిల్ నుంచి జూలై వరకు 17.77 మిలియన్ టన్నుల సరుకు రవాణా ద్వారా రూ.2054.16 కోట్లు, ప్రయాణికులను గమ్యాలకు చేర్చడం ద్వారా రూ.184.77 కోట్లు సమకూర్చి గత ఏడాదితో పోల్చితే 10.97 శాతం అభివృద్ధి పథంలో నడుస్తోందని పేర్కొన్నారు. ప్రయాణికుల మౌలిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామన్నారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు, స్కౌట్స్ అండ్ గైడ్స్ వలంటీర్లు ప్రదర్శించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వేడుకల్లో వాల్తేరు డివిజన్ బ్రాంచి అధికారులు, ఉద్యోగులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.




కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సన్మానంలో పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల అంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారుల, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ




భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంత మంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND CAME AND WHAT
FOR CAN ARE
FUN CAR TOO

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

రంగులు వేయండి



చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గరుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

నవ్వుల్ నవ్వుల్

రాంబాబు : !!!!!!!!

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్‌ఎమ్‌ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్‌ఎమ్‌ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

దారి కనుక్కోండి



జవాబులు

చెప్పగలరా?: వధువు
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
16
విశాఖ సిటీ
బుధవారం 16 ఆగస్టు 2017

తిరుమల సమాచారం

వసతి గదులు: రూ.500: అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.100 : అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.
రూ.50: ఖాళీలు లేవు
శ్రీనివాసమ్: అక్టోబర్ 8 నుంచి డిసెంబర్ 3 వరకు ఉన్నాయి.

రూ.300 దర్శనం: ఆగస్టు 28 నుంచి నవంబర్ 30 వరకు ఉన్నాయి. (మధ్యలో సెప్టెంబర్ 5, 19, 23, 27 తేదీల్లో తప్ప)
రూ.50 దర్శనం: ఖాళీలు లేవు.
ఆర్జిత సేవలు : డిసెంబర్ 15న ఉన్నాయి.
టీటీడీ కల్యాణ మండపం: ఆగస్టు నెలలో 18, 19, 21, 22, 23, 24, 25, 26, 27, 28, 30, 31 ఖాళీ ఉంది.

-ఎంవీపీకాలనీ

సిటీ వెదర్ ఉష్ణోగ్రత

	గరిష్ఠం	కనిష్ఠం
వాల్తేర్	32.0	27.4
విమానాశ్రయం	34.0	26.2

బుధవారం ఆకాశం మేఘావృతమై ఉంటుందని విశాఖ తుఫాన్ హెచ్చరికల కేంద్రం తెలిపింది. వాల్తేర్‌లో గాలిలో తేమ మంగళవారం ఉదయం 7.30 గంటలకు 73, ఎయిర్ పోర్టులో 79, సాయంత్రం ఐదు గంటలకు వాల్తేర్‌లో 78, ఎయిర్‌పోర్టులో 72 శాతంగా నమోదైంది.




గౌరవ వందనం స్వీకరిస్తున్న ఈఎన్‌సీ చీఫ్ బిస్త్, స్టీల్‌ప్లాంట్ సీఎండీ పి.మధుసూదన్



ఉద్యోగిని అభినందిస్తున్న కోస్టుగార్డు డీజీ హరబోలా



పతాకావిష్కరణ చేస్తున్న ఈపీడీసీఎల్ సీఎండీ నాయక్




విక్టరీ ఎట్ సీ వద్ద నివాళులర్పిస్తున్న నేవల్ డీజీఎన్‌పీ వైస్ అడ్మిరల్ యస్.ఆర్.శర్మ

మువ్వన్నెల రెపరెపలు

అట్టహాసంగా పంద్రాగస్టు పండుగ

ప్రభుత్వ రంగ సంస్థల్లో మిన్నంటిన సంబరాలు

విశాఖపట్నం: ప్రభుత్వ రంగ సంస్థల్లో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాలను ఘనంగా నిర్వహించారు. స్టీల్‌ప్లాంట్‌లో సీఎండీ పి.మధుసూదన్ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరించారు. సింహా ద్రి ఎన్టీపీసీలో జరిగిన వేడుకలో ప్లాంట్ గ్రూప్ జనరల్ మేనేజర్ (జీజీఎం) నవ్ కుమార్ సిన్హా జెండా ఎగురవేసి సీఐఎస్‌ఎఫ్ జవాన్ల నుంచి గౌరవ వందనం స్వీకరిం చారు. వీఎస్‌ఈజడ్‌లో జరిగిన కార్యక్రమం లో కమిషనర్ శోభనా కేఎస్ రావు జెండా వందనం చేశారు. బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్‌లో సంస్థ రీజనల్ డైరెక్టర్ డి.వెంకటేశ్వర్లు పతాకావ్కిరణ చేశారు. భెల్-హెచ్‌పీవీపీలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవంలో సంస్థ సీనియర్ ఉద్యోగి కె.సత్యారావు జెండా ఆవిష్కరించగా, ఈడీ జె.గోవిందస్వామి గౌరవ వందనం స్వీకరిం చారు. విశాఖ విమానాశ్రయంలో సంచాలకులు జి.ప్రకాశ్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్ఎస్‌టీఎల్ లో జరిగిన వేడుకల్లో సంచాలకులు ఓఆర్ నందగోపన్, హెచ్‌పీసీఎల్‌లో సంస్థ ముఖ్యఅధికారి ప్రసాద్ శర్మ పతాకావిష్కరణ చేశారు.



వందనం చేస్తున్న సీఓసీ సుశీల్ ముల్చాందాని



గౌరవ వందనం స్వీకరిస్తున్న కస్టమ్స్ కమిషనర్ శ్రీనివాస్



వందనం స్వీకరిస్తున్న డీఐసీ సీఎండీ రాజేశ్ త్రిపాఠీ

విశాఖపట్నం నగరాభివృద్ధి సంస్థలో..


సిరిపురం జంక్షన్‌లోని వుడా కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ చంద్రయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీయూపీ భవానీ శంకర్, ఈఈ సూరయ్య పాల్గొన్నారు.

కోస్టుగార్డులో..

విశాఖపట్నం కోస్టుగార్డు కేంద్రంలో డైరెక్టర్ జనరల్ హరబోలా నేతృత్వంలో స్వాతంత్ర్య దినోత్సవం జరిగింది. ఇక్కడ హెలికాప్టర్ స్క్వాడ్రన్‌గా పనిచేస్తున్న రాజప్పన్ రమేశ్‌కు తత్రక్షక్ గ్యాలెంట్రీ అవార్డు లభించిందని, ఆయన రాష్ట్రపతి చేతులు మీదుగా అందుకున్నారని పేర్కొన్నారు.

కస్టమ్స్ కార్యాలయంలో..

కస్టమ్స్ కార్యాలయంలో కస్టమ్స్ కమిషనర్ బీడీకే శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



సింహాద్రి ఎన్టీపీసీలో గౌరవ వందనం స్వీకరిస్తున్న జీజీఎం ఎన్‌కె సిన్హా



ఆంధ్రజ్యోతి కార్యాలయంలో పతాకావిష్కరణ చేస్తున్న బ్రాంచి మేనేజర్ అట్లూరి రాజాబాబు



భెల్-హెచ్‌పీవీపీలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ఈడీ గోవిందస్వామి

విశాఖ కంటెయినర్ టెర్మినల్‌లో..

విశాఖ కంటెయినర్ టెర్మినల్‌లో చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుశీల్ ముల్చాందానీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో..


డ్రెడ్జింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాలో సీఎండీ రాజేశ్ త్రిపాఠీ జాతీయ జెండాను ఆవిష్కరించారు.



వందనం స్వీకరిస్తున్న చైర్మన్ కృష్ణబాబు

పోర్టులో..

పోర్టు స్టేడియంలో విశాఖపట్నం పోరు చైర్మన్ కృష్ణబాబు పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2016-17లో పోర్టు 610.2 లక్షల టన్నుల కార్గోను హ్యాండిల్ చేసి 7శాతం వృద్ధిరేటు సాధించగా, ఈ ఆర్థిక సంవత్సరంలో ఆగస్టు 15 వరకు 220 లక్షల టన్నుల కార్గోను హ్యాండిల్ చేశామన్నారు. బీఓటీ, పీపీపీ విధానంలో పోర్టును ఆధునీకరిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్నామన్నారు. రూ.66 కోట్లతో 10మెగావాట్ల సోలార్ ప్లాంటును ఏర్పాటు చేశామన్నారు. దీని ద్వారా ఏడాదికి 178 లక్షల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుందని, అందులో లక్ష యూనిట్లు పోర్టు వినియోగించుకొని మిగిలినది ఇతరకు సరఫరా చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చైర్మన్ హరనాథ్ సీవీఓ అజాద్ పాల్గొన్నారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న హెచ్‌పీసీఎల్ అధికారి ప్రసాద్‌శర్మ



ఎయిర్‌పోర్టులో వందనం సమర్పిస్తున్న జాగిలాలు



జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న వుడా సీఈ చంద్రయ్య

2 వేల అడుగుల జాతీయ పతాకం



గోపాలపట్నం, ఆగస్టు 15: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం విశాఖ నగర పరిధిలోని 66వ వార్డు వైసీపీ అధ్యక్షుడు దొడ్డి కిరణ్ ఆధ్వర్యంలో గోపాలపట్నం బంక్ నుంచి ఎన్ఏడీ జంక్షన్ వరకూ రెండు వేల అడుగుల భారీ జాతీయ పతాకంతో భారీ ర్యాలీ జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ ఎమ్మెల్యే, వైసీపీ పశ్చిమ ఇన్‌ఛార్జ్ మళ్ల విజయప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి చిన్నారులకు దేశభక్తితో పాటు మహనీయుల త్యాగాలను తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో 66, 67, 68, 42 వార్డుల వైసీపీ వార్డు అధ్యక్షులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వైభవంగా కనకమ్మ ఉత్సవాలు

వెంకోజీపాలెం: పాతవెంకోజీపాలెం గ్రామస్థుల ఇలవేల్పు కనకమ్మ అమ్మవారి వార్షిక జాతర మంగళవారం వైభవంగా నిర్వహించారు. శ్రీరాధాకృష్ణ యాదవ సేవా సంఘం, సీతారామ సేవా సంఘం, శెట్టిబలిజ సేవా సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన అనుపు మహోత్సవంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, కుంకుమాభిషేకాలు నిర్వహించారు. మధ్యాహ్నం మూడు గంటలకు 108 కలశాలతో మహిళలు అమ్మవారికి పంచామృతాభిషేకం చేశారు. మూడు సంఘాల అధ్యక్ష దంపతులతో అమ్మవారికి తొలి పూజతో ఉత్సవం ప్రారంభమైంది. గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు, మాజీ డిప్యూటీ మేయర్ మళ్ల అప్పలరాజు, మాజీ కార్పొరేటర్లు నడింపల్లి కృష్ణంరాజు, మొల్లి లక్ష్మి దంపతులు, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వంశీకృష్ణ శ్రీనివాస్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతవెంకోజీపాలెం, కొత్తవెంకోజీపాలెం చుట్టుపక్కల గ్రామల నుంచి వేలాది మంది భక్తులు



అమ్మవారి ఆలయంలో వంశీకృష్ణ

అమ్మవారిని దర్శించుకునేందుకు ఉదయం నుంచి బారులు తీరారు. ఆలయ అర్చకులు భక్తులకు పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని పెద్దింటి నుంచి ప్రారంభించి, గొల్లవీధి, శెట్టిబలిజ, గవర వీధులలో ఊరేగించారు. మహోత్సవాల్లో ఏర్పాటైన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. భక్తులతో ఆ ప్రాంతమంతా జనసంద్రమయ్యింది. పులివేషాలు, సాముగరిడి, డప్పువాయిద్యాలు, తప్పెటగుళ్లు, గరగనృత్యం, పూలడ్యాన్సులు, విచిత్ర వేషధారణ, బాణసంచా కాల్పులు ఆకట్టుకున్నాయి. భక్తులకు, ట్రాఫిక్‌కు అసౌకర్యం కలగకుండా సంఘం సభ్యులు జాగ్రత్తలను తీసుకున్నారు. పలు స్వచ్ఛంద సేవా, ఆధ్యాత్మిక సంస్థలు, అసోసియేషన్లు, ప్రసాదాలతోపాటు, మంచినీళ్లను భక్తులకు పంపిణీ చేశారు. సంగీత విభావరిలు, డ్యాన్స్ బేబి డ్యాన్స్ ఆకట్టుకున్నాయి. రాధా కృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు వంశీకృష్ణ శ్రీనివాస్‌ను సన్మానించారు. టీడీపీ 9వ వార్డు అధ్యక్షులు బుగత సత్యనారాయణ, కాళ్ల శంకర్‌రావు, వైసీపీ అధ్యక్షులు అప్పారి గిరిబాబు, పీల వెంకటి, మూడు సంఘాల అధ్యక్షులు, ఇతర కార్యవర్గ సభ్యులు పల్లా చిన్నారావు, సంపంగి మంగరాజు, కర్రి శ్రీను, బి.ఉమ, ఒమ్మి శ్రీను, గ్రామస్థులు పాల్గొన్నారు.

కేసీబీలో స్వాతంత్ర్య వేడుకలు

విశాఖపట్నం: ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అక్కయ్యపాలెం ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షుడు కె.రఘునాథరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో శ్యామ్ కిశోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



జెండా ఎగురవేస్తున్న రఘునాథరావు

కళాకారులకు పురస్కారాల ప్రదానం



కళాకారులను సత్కరిస్తున్న దృశ్యం

సిరిపురం: కళా రంగంలో విశిష్ట సేవలందించిన కళాకారులకు జగత్‌పూర్ణ విద్యా సమాజం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య పురస్కారాలను ప్రదానంచేశారు. సిరిపురం బిల్డర్స్ అసోసియేషన్ సమావేశ మందిరంలో నిర్వహించిన వేడుకల్లో ప్రముఖ రచయిత్రి అయ్యగారి సీతారత్నం, అభ్యుదయ కవి ఉప్పల అప్పలరాజు, జానపద కళాకారిణి వంగపండు ఉష, జానపద కళాకారుడు కోరాడ జానకీరావులకు పురస్కారాలను ముఖ్యఅతిథి కుప్పం విశ్వ విద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య కె.ఎస్.చలం అందజేశారు. సభాధ్యక్షత వహించిన ఆచార్య చందు సుబ్బారావు మాట్లాడుతూ పురస్కారాలు కళాకారుల్లో స్ఫూర్తిని నింపుతాయని అన్నారు. సంస్థ ప్రధాన కార్యదర్శి మంతిని పార్వతీశం నాయుడు, అతిథులు కళాకారులకు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గేయ రచయిత పి.శ్యామ్‌సుందర్, కవి గౌతమ్, సంఘ సేవకురాలు రహీమున్నీసా, ఆల్సి అప్పల నారాయణ తదితరులు పాల్గొన్నారు.

'మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలి'

ఎంవీపీకాలనీ: ఎస్సీ, ఎస్టీలను కించపరుస్తూ వ్యాఖ్యానించిన రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి తన వ్యాఖ్యలు తక్షణమే వెనక్కుతీసుకోవాలని వైసీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి టి సురేష్‌కుమార్ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పదేళ్ల రిజర్వేషన్ డెబ్బై ఏళ్లుగా కొనసాగుతోందని ఆయన చేసిన వ్యాఖ్యలు సరికావన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు లేకుండా చేస్తే బాగుంటుందని ఆయన వ్యాఖ్యానించడం ఆయన అపరిపక్వతను సూచిస్తోందన్నారు. దళితులకు చదువురాదు అన్న ఆయనకు అధికారం ఇచ్చింది దళితులేనన్నవిషయం గుర్తు చేసుకోవాలన్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగంపై విలువచూపని ఆయన తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

చంద్రన్న బీమా పరిహారం అందజేత

ఆరిలోవ: జీవీఎంసీ 1వ వార్డులో దీనదయాల్‌పురంలో మృతి చెందిన అలమండ చంద్రశేఖరావు కుటుంబానికి మంగళవారం చంద్రన్న బీమా పరిహారంలో భాగాంగా మొదటి విడతగా ఐదు వేలు రూపాయల ఆర్థిక సహాయాన్ని 1 వార్డు అధ్యక్షడు పి ధర్మరావు, కార్యదర్శి సురేష్‌కుమార్ అందించారు, మిగిలిన 25 వేల రూపాలను అకౌంటులో వేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు వరలక్ష్మి, సీనియర్ టిడిపినాయకలు నీలి అప్పలరాజు,యువత అద్యక్షుడు బాలస్వామి బైరవుడు తదితరలు పాల్గొన్నారు.

కారును ఢీకొన్న లారీ: తప్పిన ముప్పు

ఆరిలోవ: పాతడైయిరీ ఫారానికి సమీపంలో పైడిమాంబా ఆలయం వద్ద కారును లారీ ఢీ కొంది. ప్రమాదంలో ఎవరికి ఎటువంటి ప్రమాదం సంభవించలేదు. విజయనగరం వైపు వెళుతున్నకారును లారీ అదుపుతప్పి ఢీకొనడంతో ఈప్రమాదం జరిగింది.



శ్రీకృష్ణునికి ఊరేగింపు నిర్వహిస్తున్న దృశ్యం

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

ఎంవీపీకాలనీ: ఎంవీపీకాలనీ ఆళ్వార్‌దాస్ మైదానంలో హరేకృష్ణమూవ్‌మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై హరేకృష్ణ మహా మంత్రాన్ని 108 సార్లు ఉచ్చరించి హరినామజపయజ్ఞం చేశారు. బాలగోపాలునికి ఉయాలసేవ నిర్వహించారు. రాత్రి బాలకృష్ణునికి మహా అభిషేకం నిర్వహించారు. గంగ, యమున, గోదావరి, సరస్వతి, నర్మద, సింధు, కావేరి నదులనుంచి తెచ్చిన పవిత్ర జలాలతో, 108 కలశాలతో, పండ్ల రసాలు, పంచామృతం, పంచగవ్యాలతో, మహా అభిషేకం నిర్వహించారు. వేడుకలలో సంగీత సేవ నిర్వహించారు. ప్రఖ్యాత కళాకారులు ద్వారం వెంకటకృష్ణ, గణేష్ త్యాగరాజ్, ఆచార్య సరస్వతి విద్యార్థి అండ్ లహరి బృందం, చైతన్య బ్రదర్స్, డాక్టర్ మండపాక శారదల గాత్ర కచేరి భక్తులను ఆకట్టుకుంది.

'చైతన్య స్రవంతి' సేవలు అభినందనీయం

జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్

ఆశీల్‌మెట్ట: చైతన్య స్రవంతి నైట్ షెల్టర్ అభాగ్యులకు తమ సంస్థ సభ్యులు సేవలు అభినందనీయమని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జీవీఎంసీ కౌన్సిల్ హాలులో చైతన్య స్రవంతి నిర్వహించిన బియ్యం పంపిణీ కార్యక్రమానకి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నైట్ షెల్టర్ అభాగ్యులకు చైతన్య స్రవంతి సభ్యులు పొగుచేసిన ఐదు వందల కిలోల బియ్యాన్ని 50 వేల చెక్కును అందజేయడంపై అభినందించారు. మరో మూడు నైట్ షెల్డర్లను నెలాఖరు నాటికి ప్రారంభించినున్నట్లు పేర్కొన్నారు. స్వయం సహాయ సంఘాల మహిళా సభ్యులు రోజుకు మూడు గుప్పిట్ల బియ్యాన్ని కేటాయించి పోగుచేసి నైట్ షెల్టర్స్ లో జీవనం సాగిస్తున్న వారికి తోడ్పడటం అభిలషనీయమని అభిప్రాయపడ్డారు. చైతన్యస్రవంతి నగరంలో ఓడీఎఫ్ రహితంగా స్వచ్ఛ నగరంగా మార్పుచెందడానికి చేసిన కృషిని ప్రశంసించారు. సంస్థ అధ్యక్షురాలు డాక్టర్ షిరీన్ రెహమన్ మాట్లాడుతూ సంస్థ నిర్వహిస్తున్న కార్యక్రమాలను గురించి వివరించారు.

సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ఎస్ఏ రెహహన్ సంస్థ నిర్వహిస్తున్న ప్రజాహిత స్వచ్ఛంద కార్యక్రమాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జీవీవీఎస్ మూర్తి, యూసీడీ ప్రాజెక్టు డైరక్టర్ డి.శ్రీనివాస్ సంస్థ కార్యదర్శి పి.వాసు , జె.విజయ, అశోకాకుమారి, గృహలక్ష్మి, విజయకుమారి, ఉమా తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): స్వాంతత్ర్యదినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన పతాకావిష్కరణ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ప్రశంసా పత్రాలు అందజేశారు. బయాలజిస్ట్ వై.మణి, టౌన్‌ప్లానింగ్ జోన్-2 ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, జోన్-2 ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.జయరామ్, డిప్యూటీ ఈఈ రామ్మోహన్ తదితరులకు కమిషనర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో



జీవీఎంసీ కమిషనర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న వెంకటేశ్వరరావు, వై.మణి

జీవీఎంసీ సీఈ దుర్గాప్రసాద్, అడిషనల్ కమిషనర్ మూర్తి, సీసీపీ విద్యుల్లత, చీఫ్ ఎగ్జామినర్ మంగపతిరావు, ఏడీసీ(ఫైనాన్స్)వర్మ తదితరులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

వన్‌టౌన్ / పూర్ణామార్కెట్	8333872166
జగదాంబ సెంటర్	9949131679
డాబాగార్డెన్స్	9705295939
జ్ఞానాపురం/ అల్లిపురం	9440190905
మహారాణిపేట	8341632746
దొండపర్తి	9177967694

శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం 24 గంటలు తెరిచే వుంటుంది. ఫోన్ నంబర్లు : 0891- 2731250, 2711725



హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్ (Click.. Post)

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

● రోడ్డుపై పొంగిపొర్లుతున్న మురుగునీరు



జీవీఎంసీ 23వ వార్డు పరిధి రంగిరీజువీధిలోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ మ్యాన్‌హోల్ నుంచి మురుగునీరు పొంగిపొర్లుతోంది. అది రోడ్డు పైకి వచ్చేస్తున్నది. మురుగు దిగువకు వెళ్లేందుకు వీలులేకుండా అది జామ్ కావడంతో ఇలా మ్యాన్‌హోల్ నుంచి వెలికి వచ్చి రోడ్డు మీదుగా ప్రవహిస్తున్నది. నెల రోజులుగా ఇదే పరిస్థితి. దీని నుంచి విపరీతమైన దుర్వాసన వెలువడుతున్నది. దోమలు విపరీతంగా వృద్ధి చెంది స్థానికులు దోమకాట్లకు గురవుతున్నారు. విషయమై జీవీఎంసీ ప్రజారోగ్యశాఖ అధికారులకు ఫిర్యాదు చేశాం. సంబంధిత అధికారులు సత్వరమే తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

- యూఎస్ఎన్ యశ్వంత్, రంగిరీజువీధి



ఊరేగింపులో పాల్గొన్న భక్తులు



ఉత్సవంలో భాగంగా ప్రదర్శన ఇస్తున్న కళాకారులు

వైభవంగా దేవమాత మోక్షారోపణ పండుగ

జ్ఞానాపురం: దేవమాత మోక్షారోపణ ప్రధాన పండుగ మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా దేవమాత తేరును ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఉత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం రెండు సార్లు దివ్య పూజ బలులు నిర్వహించారు. అంతకు ముందు జాతీయ పతాకాన్ని అగ్ర పీఠాధిపతులు మల్లవరపు ప్రకాష్ ఆవిష్కరించారు. సాయంత్రం చర్చి ఆవరణలో ఫాదర్ అలమండ ప్రకాశ్ భక్తులనుద్దేశించి ప్రసంగించారు. అనంతరం పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. చర్చి విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ రాజ్‌కుమార్ ఈ ఉత్సవానికి నేతృత్వం వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఈ కూడలికి చేరుకోవడంతో జ్ఞానాపురంలో సందడి నెలకొంది. సెయింట్ పీటర్స్ మైదానంలో ఉత్సవం సందర్భంగా దుకాణాలు ఏర్పాటు చేశారు. దీంతో ఈ ప్రాంతంలో రద్దీ నెలకొంది. భక్తులతో జ్ఞానాపురం కిటకిటలాడింది.



స్వాతంత్ర్య సమర యోధులను సత్కరిస్తున్న ఎమ్మెల్సీ మాధవ్

స్వాతంత్ర్య సమర యోధులకు సత్కారం

అల్లిపురం: స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించడం అభినందనీయమని ఎమ్మెల్సీ పీవీ మాధవ్ కొనియాడారు. జిల్లా శిష్టకరణ సంఘం ప్రతినిధులు స్వాతంత్ర్య సమర యోధులను, నగరంలోని వివిధ ప్రాంతాల్లో సేవలందిస్తున్న వారిని సత్కరించారు. మంగళవారం అల్లిపురం శిష్టకరణ భవనంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శిష్టకరణాల సంక్షేమం కోసం తన వంతు సహకారం అందిస్తానన్నారు. సంఘం జిల్లా అధ్యక్షుడు ఎస్ఎన్‌కె మహంతి మాట్లాడుతూ సంఘం ప్రతినిధులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అఖిల భారత శిష్టకరణ సంఘం అధ్యక్షుడు నాగభూషణరావు పట్నాయక్, కె.హరినాథ్ తదితరులు పాల్గొన్నారు.

గోవిందునికి 108 రకాల స్వీట్లు నివేదన



వన్‌టౌన్: వన్‌టౌన్‌లోని శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీకృష్ణ జన్మష్టమి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 108 రకాల స్వీట్స్‌ను స్వామివారికి ప్రసాదంగా నివేదించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సూరాడ అప్పారావు, సంస్థ ప్రతినిధులు అచ్చిబాబు, రాజు, కరీం తదితరులు పాల్గొన్నారు.

వాసవి క్లబ్ గో సంరక్షణ

వన్‌టౌన్: వాసవి క్లబ్, కేఎన్ఆర్ చారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో గో సంరక్షణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థాన దత్తత ఆలయమైన అంబికాబాగ్ రామాలయంలోని గోశాలలో గోవులకు దాణా పెట్టారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ ప్రతినిధులు గ్రంధి రామకృష్ణ, రాంబాబు, కృష్ణకుమార్. వి.పండు, ఎం.కామేష్, గ్రంధి విష్ణుమూర్తి, వి.సూర్యప్రకాష్, కంకటాక ప్రబాకర్, పి.శేషుమాంబ తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణుడిని దర్శించుకుంటున్నఎమ్మెల్యే వాసుపల్లి

శ్రీకృష్ణుడికి పంచామృతాభిషేకం

మహారాణిపేట: కృష్ణాష్టమి సందర్భంగా జిల్లా పరిషత్ జంక్షన్‌లోని కృష్ణ మందిర్‌లో మంగళవారం శ్రీకృష్ణుడికి పంచామృతాభిషేకం చేశారు. 108 రకాల ప్రసా దాలను స్వామివారికి నివేదించారు. పలువురు చిన్నారులు బాలగోపాలుని వేషధారణలో ఆకట్టుకున్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ తదితరులు స్వామివారిని దర్శించుకున్నారు.

పలు పోటీల్లో విజేతలకు బహుమతులు

మహారాణిపేట: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కేజీహెచ్‌లోని ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు మంగళవారం బహు మతులు అందజేశారు. విజేతలను కేజీహెచ్ సూపరింటెం డెంట్ డాక్టర్ అర్జున్ అభినందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు ఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అనాథలకు ఎన్ఎస్ఎస్ సేవలు

జ్ఞానాపురం: స్థానిక ఆర్‌పీ పేటకు చెందిన డాన్ బాస్కో అనాథ ఆశ్రమంలోని పిల్లలకు జ్ఞానాపురం ఎన్ఎస్ఎస్ (టు) ప్రోగ్రాం అధికారి చామర్తి అన్నపూర్ణ నేతృత్వంలో మంగళవారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందులోని 50 మంది పిల్లలకు పుస్తకాలు, పెన్నులు, కంచాలు బహూకరించారు.



కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

వన్‌టౌన్: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా అష్టదళాలు కలిగిన 108 స్వర్ణ పుష్పాలతో అమ్మవారిని పూజించారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో అమ్మవారికి పంచామృతాభిషేకాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో ఎస్.జ్యోతిమాధవి అన్ని ఏర్పాట్లు చేశారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ప్రధానకార్యాలయంలో జరిగిన పతాకావిష్కరణ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ప్రశంసా పత్రాలు అందజేశారు. బయాలజిస్ట్ వై.మణి, టౌన్ ప్లానింగ్ జోన్-2 ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, జోన్-2 ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.జయరామ్, డిప్యూటీ ఈఈ రామ్మోహన్ తదితరులకు కమిషనర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ సీఈ దుర్గాప్రసాద్, అడిషనల్ కమిషనర్ మూర్తి, సీసీపీ విద్యుల్లత, చీఫ్ ఎగ్జామినర్ మంగపతిరావు, ఏడీసీ(ఫైనాన్స్) వర్మ తదితరులు పాల్గొన్నారు.



జీవీఎంసీ కమిషనర్ నుంచి ప్రశంసా పత్రాలు అందుకుంటున్న వై.మణి, వెంకటేశ్వరరావు

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

సీతమ్మధార	9440190878	మురళీనగర్	9885388552
అక్కయ్యపాలెం	9177967694	మర్రిపాలెం	9948416655
కంచరపాలెం	7386125891	సీతంపేట	9440190878
తాటిచెట్లపాలెం	9393114030	మాధవధార	9951558663

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
9848212243 ikm.krishnamurty@gmail.com

క్లిక్.. పోస్ట్ Click.. Post

మీ దృష్టికి వచ్చిన సామాజిక సమస్యను ఫొటో తీసి వాట్సాప్ ద్వారా ఆంధ్రజ్యోతికి పంపవచ్చు. సమస్య గురించి క్లుప్తంగా వివరాలతోపాటు మీ పేరు, ప్రాంతం తప్పనిసరిగా తెలియజేయాలి. వాట్సాప్ నంబర్: 7013642413

రసవత్తరంగా భాగవతం ఘట్టాల ప్రదర్శన

- శ్రీకృష్ణ విద్యామందిర్‌లో కన్నులపండువగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు
- ప్రత్యేక పూజలు, కార్యక్రమాల నిర్వహణ


ముచ్చట గొలిపే చిన్నికృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారులు


వెన్న దొంగిలిస్తున్న కన్నయ్య

సీతంపేట : ద్వారకానగర్‌లోని శ్రీకృష్ణవిద్యామందిర్ పాఠశాలలో మంగళవారం కృష్టాష్టమి వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. విద్యార్థులు, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు ఉదయం పాఠశాలలో శ్రీకృష్ణునుడికి పూజలు నిర్వహించారు.విద్యార్థులు రామన్, వివేకానంద, శ్రీకృష్ణదేవరాయ, శివాజీ విభాగాలుగా ఏర్పడి ఉపన్యాసాలు ఇచ్చారు. భజనలతో అందరినీ కృష్ణభక్తిలో లీనమయ్యేటట్టు చేశారు. విద్యార్థుల ఉపన్యాసాలకు డాక్టర్ ఎం.సుబ్బారావు, టీవీఎస్ రాజులు, భజనలకు డాక్టర్ పీవీఏ లక్ష్మి, పప్పు పద్మావతి న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.

కార్యక్రమంలో సాయంత్రం భాగంగా సాయంత్రం నారాయణీయం కార్యక్రమాన్ని ప్రదర్శించారు. విద్యార్థులు నాలుగు విభాగంలో అధ్యాపకుల సూచనలతో భాగవతంలోని మధుర ఘట్టాలు రసవత్తరంగా ప్రదర్శించారు. రామన్ విభాగం విద్యార్థులు శ్రీకృష్ణార్జునుల జన్మరహస్యం, శ్రీకృష్ణ దేవరాయ విభాగం విద్యార్థులు శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వత ఉద్ధరణ, శివాజీ విభాగం విద్యార్థులు బలరామకృష్ణుల ఉపనయన, విద్యాభ్యాస సన్నివేశాలు, వివేకానందర విభాగం విద్యార్థులు శ్రీకృష్ణుడి పట్ల భక్తిని తెలుపు విప్రవత్నుల భక్తిని కన్నులపండువగా ప్రదర్శించారు.

ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి, జీవీఎంసీ జోన్-2 కమిషనర్ పి.నల్లనయ్య, 24 నంది అవార్డుల గ్రహీత డాక్టర్ మీగడ రామలింగస్వామి విచ్చేసి విద్యార్థులు ప్రదర్శించిన భాగవత ఘట్టాలను తిలకించారు. ఇవి భారతీయ సంస్కృతికి మూలాధారాలని, ఈ తరాలకు వీటి గురించి వివరించడం అవసరం అన్నారు. విద్యార్థులను, వాటిని ప్రదర్శనకు చొరవ తీసుకున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు.

భాగవత ఘట్టాల విభాగాలకు న్యాయ నిర్ణేతలుగా ఏయూ విశ్రాంత ఆచార్యులు సౌర్వభౌమ వేదుల సుబ్రహ్మణ్య శాస్త్రి, రచయిత మంగు శివరామప్రసాద్, రామకృష్ణమఠం నిర్వాహకులు యోగిశానంద స్వామీజీ వ్యవహరించారు. విద్యార్థుల ప్రతిభను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో భారతీయ విద్యాకేంద్రం కార్యదర్శి విజయగోపాల్, పరిపాలనాధికారి తులసీ సూర్యప్రకాశ్, ప్రిన్సిపాల్ వీవీ నాగేశ్వరీదేవి, వైస్ ప్రిన్సిపాల్ పి.ఇందిర, తెలుగు అధ్యాపకులు కె.రాఘవాచార్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్మికుల సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు


పతాకావిష్కరణ చేస్తున్న బాణాల

విశాఖపట్నం : ముఠామేస్త్రీలు, భవన నిర్మాణ కార్మికులు, కనకదుర్గఆటో వర్కర్స్, రిక్షా కార్మికుల సంఘం ఆధ్వర్యంలో నందగిరినగర్ లోని పలు ప్రాంతాల్లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన వేడుకలకు మాజీ ఫ్లోర్‌లీడర్ బానాల శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద అప్పారావు, చిన్న అప్పారా వు, కల్యాణ్, గోపి, బాక్సర్ వెంకటరావు, రాంబాబు ఆయా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా మాంసం విక్రయాలు

స్వాతంత్ర్య దినోత్సవం రోజునా ఆగని అమ్మకాలు



దుకాణాలు తెరచి అమ్మకాలు సాగిస్తున్న మాంసం వ్యాపారులు

మాధవధార : స్వాతంత్ర్య దినోత్సవం రోజునా ఈ ప్రాంతంలో యథేచ్ఛగా మాంసం, చేపల విక్రయాలు కొనసాగడంలో పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

నగర పరిధి 39వ వార్డులోని పలు ప్రాంతాల్లో మంగళవారం యథేచ్ఛగా మాంసం విక్రయాలు కొనసాగాయి. మాధవధార ప్రధాన రహదారి, 48 ఏ బస్టాప్, బిర్లా జంక్షన్, వుడా కాలనీ, ఆర్ అండ్ బీ తదితర ప్రాంతాల్లోని దుకాణాల్లో మాంసం విక్రయాలను కొనసాగించారు. అయినప్పటికీ జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం అధికారులు, సిబ్బంది ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై పలు అనుమానాలకు తావిస్తుందని పలువురు వాఖ్యానించారు. కొంత మంది సిబ్బంది అవినీతి, స్వాతంత్ర్య దినోత్సవం రోజు తలదించుకునేలా చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జీవీఎంసీ జోన్-4 వైద్యాధికారి మురళీమోహన్ వివరణ

ఈ విషయమై జీవీఎంసీ వైద్యాధికారి మురళీమోహన్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే సిబ్బందిని పంపించి మూయించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వెంటనే సంబంధిత శానిటరీ అధికారి నుంచి వివరణ కోరతామన్నారు. అయితే ఆయన దృష్టికి తీసుకెళ్లిన అనంతరం కూడాయథేచ్ఛగా మాంసంవిక్రయాలు కొనసాగడం గమనార్హం.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు


జీవీఎంసీ కమిషనర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న వై.మణి, వెంకటేశ్వరరావు

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ప్రధానకార్యాలయంలో జరిగిన పతాకావిష్కరణ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ప్రశంసా పత్రాలు అందజేశారు. బయాలజిస్ట్ వై.మణి, టౌన్ ప్లానింగ్ జోన్-2 ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, జోన్-2 ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.జయరామ్, డిప్యూటీ ఈఈ రామ్మోహన్ తదితరులకు కమిషనర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ సీఈ దుర్గాప్రసాద్, అడిషనల్ కమిషనర్ మూర్తి, సీసీపీ విద్యుల్లత, చీఫ్ ఎగ్జామినర్ మంగపతిరావు, ఏడీసీ(ఫైనాన్స్) వర్మ తదితరులు పాల్గొన్నారు.

మట్టి వినాయక ప్రతిమల పంపిణీ


ప్రతిమలను అందజేస్తున్న కృష్ణారెడ్డి తదితరులు

సీతమ్మధార : స్వాతి ప్రమోటర్స్ ఆధ్వర్యంలో సీతమ్మధారలో గల అభయాంజనేయస్వామి ఆలయం వద్ద మంగళవారం మట్టి వినాయక ప్రతిమలు పంపిణీని స్వాతి ప్రమోటర్స్ ఛైర్మన్, టీడీపీ నాయకుడు కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కష్టమ్స్ అసిస్టెంట్ కమిషనర్ హరికృష్ణారెడ్డి విచ్చేసి ప్రతిమలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యవరణాన్ని పరిరక్షించి కాలుష్య నిర్మూలనకు కృషి చేస్తున్న కృష్ణారెడ్డి సేవలు గొప్పవన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరి రెడ్డి అసోసియేషన్ సూర్యనారాయణరెడ్డి, సురెడ్డి, ఎంఎస్ఎన్ రాజు, ఐఎస్ రాజు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పది రోజులుగా వెలుగుతున్నా పట్టించుకునే వారే లేరు..


పది రోజుల నుంచి రాత్రిపగలూ వెలుగుతూనే ఉన్న వీధి దీపాలు

మాధవధార : మాధవస్వామి ఆలయ సమీపంలో వీధి దీపాలు పది రోజులుగా రాత్రిపగలూ వెలుగుతూనే ఉన్నాయి. ఈ విషయమై ఫిర్యాదు చేసినా ఇటు విద్యుత్తు శాఖ, జీవీఎంసీ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు. విద్యుత్తు ఆదా గురించి రూ.లక్షలు ఖర్చు పెట్టి ప్రచారం చేసే అధికారులు క్షేత్ర స్థాయిలో మాత్రం చిత్తశుద్ధి చూపడం లేదనేందుకు ఇటువంటి ఉదంతాలు నిదర్శనమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

ఈ వీధి దీపాలకు జీవీఎంసీ 11 కేవీ విద్యుత్తు స్తంభం నుంచి కాకుండా దేవాలయ సర్వీసు వైర్ల ద్వారా విద్యుత్ సరఫరా చేస్తుండడంతో నియంత్రించే అవకాశం లేక ఇవి నిరంతరం వెలుగుతున్నాయి. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

బస్సు ఢీకొని ఒకరి మృతి

తాటిచెట్లపాలెం : ఎన్ఏడీ కొత్తరోడ్డు సమీపంలో మంగళవారం ఉదయం సిటీ బస్సు ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. మృతుడి వయసు సుమారు65 ఏళ్లుంటాయి. చామనఛాయగా ఉన్నాడు. మృతి చెందిన వ్యక్తి స్థానికులు బిచ్చగాడు అని భావిస్తున్నారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు.ఎయిర్‌పోర్టు సీఐ ప్రభాకర్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

● అపరిశుభ్రంగా లంకెలపాలెం కూడలి



లంకెలపాలెం జంక్షన్ నుంచి చినము షిడివాడ వెళ్లే రోడ్డులో వైన్ షాపు వెనుక భాగంలో అపరిశుభ్ర పరిస్థితులు నెలకొ న్నాయి. కొందరు స్థానికులు తమ ఇళ్ల నుంచి వెలువడిన వ్యర్థాలు, చెత్తను, వ్యాపారులు తమ షాపుల నుంచి వచ్చే వ్యర్థాలను ఇక్కడే రోడ్డు పక్కన పడేస్తు న్నారు. దీంతో ఈ ప్రాంతం అంతా చెత్త కుప్పలా తయారయ్యింది. దీని నుంచి దుర్వాసన వెలువడుతుంది. దోమలు విపరీతంగా వృద్ధి చెంది స్థానికులను బాధిస్తున్నాయి. సంబంధిత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం

- స్థానికులు, లంకెలపాలెం జంక్షన్

ఆకట్టుకున్న ఫొటో ప్రదర్శన



ప్రదర్శనను తిలకిస్తున్న ఎంఈవో నర్సింగరావు

సబ్బవరం,రూరల్ : స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా గుల్లేపల్లి అక్షర పబ్లిక్ స్కూల్లో ఏర్పాటు చేసిన శాస్త్రవేత్తల ఫొటో ప్రదర్శన ఆకట్టుకుంది. ఐన్‌స్టీన్, ఆర్యభట్ట, సీవీ రామన్, భాస్కరాచార్య తదితర వంద మంది శాస్త్రవేత్తల ఫొటోలను ప్రదర్శనలో ఉంచారు. ఈ ప్రద ర్శనను తిలకించిన మండల విద్యాశాఖాధికారి నర్సింగరావు నిర్వాహ కులను అభినందించారు. తొలుత ఎంఈవో నర్సింగరావు పాఠశాలలో జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీవీ రమ ణ, ప్రిన్సిపాల్ బి.అప్పారావు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న శరగడం

పెందుర్తి : పులగాలిపాలెంలో ఉన్న భీమారావు బాపు ఆశ్రమంలో మంగళవారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా నగర టీడీపీ ఉపాధ్యక్షుడు శరగడం చినఅప్పలనాయుడు రెండొందల మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వెయ్యి మందికి అన్నదానం చేశారు. ఆశ్రమ వ్యవస్థాపకులు భీమారావు బాపు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎం.అప్పలనాయుడు, కరక ముత్యాలు, కర్రి.సం తోష్‌అప్పారావు పాల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

వెన్నెలపాలేనికి ఓడీఎఫ్ అవార్డు

హోంమంత్రి చేతుల మీదుగా అవార్డు అందుకున్న సర్పంచ్ మాధవీలత



చినరాజప్ప చేతులమీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న సర్పంచ్ బండారు మాధవీలత

పరవాడ: శతశాతం మరుగుదొడ్ల నిర్మించుకున్నం దుకు ప్రభుత్వం వెన్నెలపాలెం గ్రామాన్ని ఓడీఎఫ్ అవార్డుకు ఎంపిక చేసింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పుర స్కరించుకొని మంగళవారం విశాఖపట్నం పోలీస్ బ్యారె క్స్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఓడీఎఫ్ అవార్డును హోం మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా గ్రామ సర్పంచ్ బండారు మాధ వీలత అందుకున్నారు. గ్రామంలో శతశాతం మరుగు దొడ్ల నిర్మాణంలో సర్పంచ్ కీలక పాత్ర పోషించారు. తమ గ్రామానికి ఓడీఎఫ్ అవార్డు అందజేయడం ఎంతో గర్వంగా ఉందని సర్పంచ్ పేర్కొన్నారు. భవిష్యత్‌లో గ్రామాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని ఆమె పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పైల రథాల సన్యాసిరావు, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, ఉపసర్పంచ్ వెన్నెల అప్పారావు పాల్గొన్నారు.

రహదారి భద్రత నియమాలు పాటించడం తప్పనిసరి



నిత్యావసర సరుకులు అందిస్తున్న ఎస్‌ఐలు

సబ్బవరం,రూరల్ : రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ పాటించాలని సబ్బవరం ట్రాఫిక్ ఎస్ఐ.శ్రీనివాసరావు, అదనపు ఎస్ఐ. నర్సింహమూర్తి పేర్కొన్నారు. మండలంలోని బాటజంగాలపాలెం గ్రామంలో 71వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను పురస్క రించుకొని 'స్వామి వివేకానంద స్ఫూర్తి' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఐలు శ్రీనివాసరాజు, నర్సింహమూర్తి హాజరై రహదారి భద్ర తపై యువతకు అవగాహన కల్పించారు. వాహనదా రులు ప్రయాణిస్తున్నప్పుడు తమపై ఓ కుటుంబం ఆధార పడి ఉందన్న విషయాన్ని మరవరాదన్నారు. మ ద్యం సేవించి వాహనం నడపడం వల్లే అధిక శాతం ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. వాహనానికి సంబంధించిన అన్ని రికార్డులు తప్పనిసరిగా ఉండాల న్నారు. అనంతరం రక్తదానం ఆవశ్యకతను వివరించారు. 40 మంది యువకులు రక్తదానం చేశారు. 20 మంది నిరుపేదలకు స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు శ్రీనివాసవర్మ, గ్రామ పెద్దలు రామచం ద్రరావు, కనకరాజు, సంస్థ సభ్యులు కాశీవిశ్వనాథ్, రవి రాజు, నరేష్, జ్యోతికిరణ్, తేజ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విజయశ్రీ ఆర్గానిక్స్ కంపెనీలో రక్తదాన శిబిరం



రక్తదానం చేస్తున్న కార్మికులు

పరవాడ: 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఫార్మాసిటీలోని విజయశ్రీ ఆర్గానిక్స్ కంపెనీలో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రోటరీ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో గ్రాన్యూల్స్, వేగళ్ళ, సాయిచందన, బయోకాన్, రాన్‌బెక్స్, శ్రీకర్, ఫార్మాజెల్, ఎంఎస్ఆర్ ఫార్మా కంపెనీల ప్రతినిధు లు, ఉద్యోగులు రక్తదానం చేశారు. మొత్తం 100 మంది రక్తం దానం చేశారు. రక్తదానం ప్రాణదానంతో సమాన మని పలువురు వక్తలు పేర్కొన్నారు. అంతకుముందు కంపెనీలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా ని ర్వహించారు. విజయశ్రీఆర్గానిక్స్ లిమిటెడ్ కంపెనీ ప్రతి నిధులు కిరణ్‌వర్మ, ఎస్ఎం జిలానీ, కంపెనీ ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

విశాఖపట్నం, (ఆంధ్రజ్యోతి): స్వాంతత్ర్యదినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ప్రధానకార్యాలయంలో జరిగిన పతాకావిష్కరణ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రా లను అందజేశారు. విధినిర్వహ ణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ప్రశంసా పత్రాలు అందజేశారు. బయోలజిస్ట్ వై.మణి, టౌన్‌ప్లానింగ్ జోన్-2 ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, జోన్-2 ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.జయరామ్, డిప్యూటీ ఈఈ రామ్మోహన్ తదితరులకు కమి షనర్ ప్రశంసా పత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ సీఈ దుర్గాప్రసాద్, అడిషనల్ కమిషనర్ మూర్తి, సీసీపీ విద్యుల్లత, చీఫ్ ఎగ్జామినర్ మంగపతిరావు, ఏడీసీ(ఫైనాన్స్) వర్మ తదితరులు పాల్గొన్నారు.



జీవీఎంసీ కమిషనర్ నుంచి ప్రశంసాపత్రాలు అందుకుంటున్న వెంకటేశ్వరరావు, వై.మణి

కేసీబీలో స్వాతంత్ర్య వేడుకలు



పతాకావిష్కరణ చేస్తున్న రఘునాథరావు

విశాఖపట్నం : ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అక్కయ్య పాలెం ప్రధాన కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షుడు కె.రఘు నాథరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాల న్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో శ్యామ్ కిశోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి

వేపగుంట : భరత్‌నగర్ దరి లక్ష్మీనరసిం హనగర్‌లో ఉన్న శ్రీ గోపిజనవల్లభస్వామి ఆలయంలో కృష్ణాష్టమిని పురస్కరించుకొని మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణ వేషధారణలో ఉన్న చిన్నారులు సాయంత్రం జరిగిన ఉట్టి ఉత్సవంలో పాల్గొ న్నారు. శ్రీమతి కుమారి నాట్యమండలి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాలగోకులంలో భాగంగా పిల్లల కృష్ణ వేషధారణ, నృత్యాలు అలరించాయి. అంతకుముందు ఉదయం పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి తనయుడు బండారు అప్పలనా యుడు ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక గంట్ల పెంటారావు, కర్రిఅప్పలస్వామి, మామిడి దుర్గాప్రసాద్, లెక్కలనాయుడు, కళ్యాణ్, డి.విజయకుమార్, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నర్సింగబిల్లి అమ్మవారికి కలశ పూజ



కలశాలతో వస్తున్న మహిళలు

వేపగుంట: నాయుడుతోటలోని నర్సింగ బిల్లి అమ్మవారికి మంగళవారం 108 కలశాల తో అభిషేకం, ప్రత్యేక పూజ నిర్వహించారు. వేపగుంట బీసీ కాలనీకి చెందిన రమణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో పెందుర్తి ఎంపీపీ రెడ్డి వరలక్ష్మి పాల్గొన్నారు. ఆమె కూడా ఇతర మహిళలతో కలిసి కలశంతో ఊరేగింపుగా నర్సింగబిల్లి అమ్మవారి ఆలయానికి వచ్చారు. అనంతరం అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కా ర్యక్రమంలో రాపర్తి కన్నా, తేలసరి కనక రాజు, బళ్ల శ్రీను, నాయుడు తదితరులు పాల్గొన్నారు.


పైడిమాంబ కాలనీ

పైడిమాంబ కాలనీ వాసులకు మహర్దశ

- నాలుగు దశాబ్దాల సమస్యకు ఎమ్మెల్యే గణబాబు చెక్
- ఈపీడీసీఎల్ స్థలంలో నూతన గృహాల నిర్మాణానికి చర్యలు
- జిల్లా కలెక్టర్‌కు ప్రతిపాదనలు

ఆర్పీపేట: జీవిఎంసీ 43వ వార్డు పరిధి పైడిమాంబ కాలనీ వాసులకు త్వరలో మంచిరోజులు రాబోతున్నాయి. నాలుగు దశాబ్దాలుగా నివాసం ఉంటున్న కాలనీ వాసులు వివిధ సమస్యలతో సతమతమవుతున్న విషయం నగర వాసులకు తెలిసిందే. 2000 సంవత్సరంలో అప్పటి ఎమ్మెల్యే పిన్నింటి వరలక్ష్మి ప్రస్తుతం కాలనీ ఉండే స్థలంలో పక్కా ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టారు. స్థలం రైల్వేకు చెందినది రైల్వే శాఖ వారు కోర్టు నుంచి ఉత్వర్వులు తీసుకురావడంతో నాటి నుంచి నేటి వరకు కాలనీ వాసులు అసంపూర్తి నిర్మాణాల మధ్య జీవనం సాగిస్తున్నారు. ఎండైనా, వానైనా ఆరుబయటే నివాసం ఉండి సమస్యలతో సతమతమవుతున్నారు. ప్రస్తుత పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు కాలనీవాసుల కోసం తీసుకున్న నిర్ణయం బాధితుల ముఖాల్లో సంతోషాన్ని ఇస్తున్నది.


కాలనీలో అసంపూర్తి నిర్మాణంలో మిగిలిపోయిన పేదల ఇళ్లు

ఈపీడీసీఎల్ స్థలంలో నూతు గృహాల నిర్మాణాలు

ఇదిలావుండగా పైడిమాంబ కాలనీను ఆనుకుని ఉన్న ఏపీ ఈపీడీసీఎల్ విభానికి చెందిన ఖాళీ స్థలలో బాధితులకు ఇళ్లను నిర్మించి ఇవ్వడానికి ఎమ్మెల్యే గణబాబు ఇప్పటికే సంబంధిత ఎలక్ట్రికల్ విభాగం అధికారులు, జిల్లా కలెక్టర్‌తో మాట్లాడారు. ఈ స్థలంలో రెవెన్యూ అధికారులు సర్వేను పూర్తిచేసి జీ ప్లస్ త్రీ విధానంలో గృహాల నిర్మాణానికి ప్లాన్ కూడా సిద్ధం చేశారు. పేదల ఇళ్ల నిర్మాణానికి జిల్లా కలెక్టరు నుంచి కూడా అనుమతులు దాదాపు వచ్చినట్టేనని వార్డు టీడీపీ నాయకులు చెబుతున్నారు. ఇదే తరహాలో వార్డు పరిధి మురికివాడలైన రాజీవ్ కాలనీ, దయానందనగర్, చాకలి గెడ్డ తదితర ప్రాంతాల్లో బాధితులకు ఇళ్లను నిర్మించి మంజూరు చేయడానికి చర్యలు జరగుతున్నాయి.

కాలనీ వాసుల్లో హర్షం

దీర్ఘకాలంగా ఆరు బయటే జీవనం పొందుతున్న తమకు ఎమ్మెల్యే గణబాబు దేవుడిలా సమస్యకు పరిష్కారం చూపించడం పట్ల కాలనీవాసులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా పాములు, పురుగుల మధ్య సహజీవనం చేసే పేదలకు ఎమ్మెల్యే చర్యలతో మంచిరోజులు రాబోతుండడం పట్ల బాధితులంతా ఆనందపరవశులవుతున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు కట్టుబడి తమ కాలనీ సమస్యను పరిష్కారం చేస్తుండడం పట్ల లబ్దిదారులంతా కృతజ్ఞతులు తెలియజేస్తున్నారు.

నలుగురు ఎమ్మెల్యేలు మారినా...

పైడిమాంబ కాలనీలో 96 కుటుంబాలకు చెందిన పేదలు దాదాపు నాలుగు దశాబ్దాలుగా రైల్వే పట్టాలను ఆనుకుని నివాసం ఉంటున్నారు. ఇక్కడ నివసిస్తున్న పేదలంతా రోజూ వారి కూలిపనులు చేసుకుని జీవనం చేసుకునేవారు. రెక్కాడితేగాని డొక్కాడని పరిస్థితి.. వీరిలో చాలామంది ఇళ్లల్లో పాచి పనులు, ఫినాయిల్, ప్లాస్టిక్ వస్తువులను విక్రయించి ఉపాధిని పొందుతున్న వారు ఉన్నారు. 2000 సంవత్సరంలో కాలనీ స్థలంలో అంతవరకు పాకలు వేసుకుని ఉంటు న్న పేదలకు మాజీ ఎమ్మెల్యే పిన్నింటి వరలక్ష్మి పక్కా ఇళ్లను నిర్మించాలనే సదుద్దేశంతో నిధులును మంజూరు చేశారు. పాకలను తొలగించి పక్కా ఇళ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. పునాదులు వేసి శ్లాబ్‌లు వేసే సమయానికి రైల్వే శాఖ తమ స్థలమని, చుట్టూ రైల్వే ట్రాక్స్ ఉండడంతో నిర్మాణాలకు వీలులేదని తేల్చి చెప్పడంతో నిర్మాణాలు నాటి నుంచి నేటి వరకు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందాన నిలిచిపోయాయి. ఈ క్రమంలో ముగ్గురు ఎమ్మె ల్యేలు మారారు. కానీ కాలనీ వాసుల ఇళ్ల సమస్యకు పరిష్కారం లభించక కోర్టుల చుట్టూ తిరుగుతు ఉన్నారు. సుదీర్ఘకాలం పోరాటం తరువాత ఎట్టకేలకు ఇటీవల కోర్టు కూడా కాలనీ వాసులకు అనుకూలంగా తీర్పును వెలువరించింది. కాలనీలో నివాసం ఉంటున్న లబ్దిదారుల్లో చాలా మంది కాలగర్భంలో కలిసిపోయారు. ఎన్నికల ముందు కాలనీ వాసులకు ఇచ్చిన హామీ మేరకు గణబాబు ప్రస్తుతం కాలనీ వాసుల సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని చూపించి ఆ దిశగా ముందుకు అడుగులు వేస్తున్నారు.

జీవతాంతం రుణపడి ఉంటాం..



చిన్నప్పటి నుంచి ఇక్కడే నివాసం ఉంటున్న తాము పడిన కష్టాలు గురించి తెలియనవారుండరు.ఎంతోమంది ఎమ్మెల్యేలును చూశాం..అందరు చెప్పేవారే తప్పా ఎవ్వరుకూడా తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించలేకపోయారు.త్వరలో కాలనీకు మంచిరోజులు వస్తాయనే కోరుకుంటున్నాం...

పరదేశీ, కాలనీ అధ్యక్షుడు

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



తమ కాలనీ వాసుల సమస్యపై ప్రత్యేక దృష్టిని సారించి పరిష్కారం కోసం చర్యలు తీసుకున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు.వీలైనంత త్వరగా ఇళ్ల నిర్మాణం చేపట్టి మా జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుతున్నాం. కాలనీ వాసులంతా ఎమ్మెల్యేకు రుణపడి ఉంటాం.

ఎర్రమ్మ, బాధితురాలు


కృష్ణాష్టమి వేడుకలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో కృష్టాష్టమి వేడుకలు మంగళవారం కృష్ణాలయాలలో ఘనంగా నిర్వహించారు. ఈ ప్రాంతంలో ఉన్న పలు కృష్ణాలయాలకు మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయ ప్రసాద్, వైఎస్ఆర్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు కలిదండి బద్రీనాథ్‌లు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మల్కాపురం యాదవ వీధిలో విజ్ఞాన మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో పలువురు పాల్గొన్నారు. అలాగే ప్రకాశ్‌నగర్, వెంకన్నపాలెం, కొత్తనక్కవానిపాలెం, శ్రీహరిపురం ప్రాంతాలలో కూడా కృష్ణాష్టమి వేడుకులు జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


ప్రశంసాపత్రం అందుకుంటున్న లక్ష్మణ్

విమానాశ్రయం హోంగార్డుకు అవార్డు

ఎన్ఏడీ జంక్షన్: విశాఖ విమానాశ్రయంలో విధులు నిర్వహించే హోంగార్డు లక్ష్మణ్ కుమార్ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హోంమంత్రి నిమ్మకాయల చిన రాజప్ప, జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, కమిషనర్ యోగానంద్ చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు. విమానాశ్రయంలో ప్రోటోకాల్, వీఐపీ పార్కింగ్, ట్రాఫిక్ క్రమబద్ధీకరణలో లక్ష్మణ్ విధులు నిర్వర్తిస్తున్నారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

విశాఖపట్నం: శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా అష్టదళాలు కలిగిన 108 స్వర్ణ పుష్పాలతో అమ్మవారిని పూజించారు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం సమయాల్లో అమ్మవారికి పంచామృతాభిషేకాలు జరిపారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ ఈవో ఎస్.జ్యోతిమాధవి అన్ని ఏర్పాట్లు చేశారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి) : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జీవీఎంసీ ప్రధానకార్యాలయంలో జరిగిన పతాకావిష్కరణ వేడుకల్లో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులు, సిబ్బందికి జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ ప్రశంసా పత్రాలు అందజేశారు. బయాలజిస్ట్ వై.మణి, టౌన్‌ప్లానింగ్ జోన్-2 ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, జోన్-2 ఏఎంహెచ్‌వో డాక్టర్ ఎస్.జయరామ్, డిప్యూటీ ఈఈ రామ్మోహన్ తదితరులకు కమిషనర్ ప్రశంసాపత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జీవీఎంసీ సీఈ దుర్గాప్రసాద్, అడిషనల్ కమిషనర్ మూర్తి, సీసీపీ విద్యుల్లత, చీఫ్ ఎగ్జామినర్ మంగపతిరావు, ఏడీసీ(ఫైనాన్స్)వర్మ తదితరులు పాల్గొన్నారు.



ప్రశంసా పత్రాలు అందుకుంటున్న వై.మణి, వెంకటేశ్వరరావు

హలో... ఆంధ్రజ్యోతి

మీ స్థానిక సమస్యలను ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు ఈ కింది నంబర్‌కు తెలియజేయవచ్చు.
7386125891 ikm.krishnamurty@gmail.com

ఎస్సీ, ఎస్టీల ఐక్యతను దెబ్బ తీయవద్దు

ఉక్కుటౌన్‌షిప్: స్టీల్‌ప్లాంట్‌లో ఎస్సీ, ఎస్టీల ఐక్యతను దెబ్బతీసేందుకు కొంత మంది కుట్ర పన్నుతున్నారని డెమోక్రెటిక్ ప్యానల్ అభ్యర్థులు ఆరోపించారు. స్టీల్‌ప్లాంట్‌లో జరిగిన సమావేశంలో పలువురు మాట్లాడారు. గతంలో జరిగిన ఎన్నికల విషయంలో న్యాయం చేసేందుకు యాజమాన్యం ముందుకు రావాలన్నారు. ఇటీవల గిరిజన ఉత్సవం జరపకపోవడం గిరిజనుల మనోభావాలను దెబ్బతీయడమేనన్నారు. నూతన పాలవకర్గం ఏర్పాటయ్యే వరకు ప్రస్తుత పాలకవర్గం ఉద్యోగుల సంక్షేమానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు నక్కా రత్నరాజు, టి.సుందరరావు, పి.ఎస్.ఎన్.మూర్తి, గోక ఏదుభూషణరావు, బయ్యే మల్లయ్య, గుంజా చింతయ్య, జెవి.రావు ఎస్.భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

ఐదో అంతస్థు నుంచి జారిపడి ఒకరి మృతి

కూర్మన్నపాలెం: బతుకు తెరువు కోసం సొంత ఊరిని విడిచి వచ్చిన ఓ యువకుడు ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. దువ్వాడ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. విజయనగరం దరి అగ్రహారానికి చెందిన బొత్స రమేష్‌నాయుడు(28) కూర్మన్నపాలెం వచ్చి తన మిత్రులతో నివాసం ఉంటూ, రెడ్డీస్ ల్యాబ్స్‌లో ఉద్యోగంలో చేరాడు. సోమవారం రాత్రి సెకెండ్ షోకు సినిమాకు వెళ్లి, ఇంటికి వచ్చాడు. వెంట తెచ్చుకున్న టిఫిన్‌ను తినేందుకు సమాయత్తమయ్యాడు. కానీ ఆ టిఫిన్ దర్వాసన రావడంతో దానిని బయట పడేందుకు తను నివాసం ఉంటున్న విజయా టవర్స్ ఐదో అంతస్థు నుంచి కిందకు వచ్చే క్రమంలో కాలుజారి పడడంతో ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మరణించాడు. మృతుడి చిన్నాన్న మామిడి అప్పలనాయుడు ఫిర్యాదు మేరకు దువ్వాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసులపై తిరగబడ్డ యువకుల అరెస్టు

పెదగంట్యాడ: రాత్రిళ్లు రోడ్డుపై తిరగకూడదు అని అన్నందుకు మహిళా కానిస్టేబుల్‌పై యువకులు తిరగబడ్డారు. వివరాలు ఇలా వున్నాయి. ఈనెల 10వ తేదీన న్యూపోర్టు హెచ్‌సీ రత్నం రాత్రి పూట గస్తీ నిర్వహిస్తున్నారు. రాత్రి 11:30 సమయంలో స్థానిక అరుణ థియేటర్ సమీపంలో నలుగురు వ్యక్తులు వున్నారు. అది చూసిన హెచ్‌సీ రత్నం రాత్రి సమయంలో రోడ్డుపై తిరగకూడదు.. వెళ్లండంటూ చెప్పారు. అందులో ఇద్దరు వ్యక్తులు మొల్లివానిపాలెం గ్రామానికి చెందిన ఉరుకూటి సింహాద్రి, ధర్మావీధికి చెందిన ధర్మాల పైడిరెడ్డిలు పోలీసులపై తిరగబడి, మహిళ అని చూడకుండా దురుసుగా మాట్లాడారని రత్నం పేర్కొన్నారు. సీఐ సోమశేఖర్‌కు ఫిర్యాదు చేయడంతో ఇద్దరు యువకులను రిమాండ్‌కు తరలించారు.

యువకుడి అరెస్టు

హెచ్‌సీ సెల్‌ఫోన్‌ను నేలకేసి కొట్టడంతో ఓ యువకుడిని అరెస్టు చేశారు. వివరాలిలా ఉన్నాయి. ఈనలె 13వ తేదీన స్థానిక గొడ్డువానిపాలెం ప్రాంతానికి చెందిన విజయ్‌కుమార్ అనే యవకుడు రాత్రి 9 గంటల సమయంలో ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి నానా దుర్భాషలాడుతూ వీరంగం సృష్టించాడు. ఎందుకు గొడవ చేస్తున్నావంటూ హెచ్‌సీ సత్యనారాయణరాజు ప్రశ్నించగా అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్ లాగేసుకుని నేలకేసి కొట్టాడు. హెచ్‌సీ ఫిర్యాదు మేరకు నిందితుడు విజయ్‌కుమార్‌ను మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని న్యూపోర్టు సీఐ సోమశేఖర్ తెలిపారు.

వ్యభిచారం గుట్టు రట్టు.. ఆరుగురు అరెస్టు

పెదగంట్యాడ: నివాసాల మధ్య గుట్టుగా జరుగుతున్న వ్యభిచారం గుట్టు రట్టయింది. వివరాలిలా ఉన్నాయి. హెచ్‌బీ కాలనీలోని ఓ ఇంట్లో వ్యభిచారం జరుగుతుందని టాస్క్‌ఫోర్స్ పోలీసులకు సోమవారం సమాచారం అందింది. సమాచారం అందుకున్న న్యూపోర్టు పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసులు సాయంత్రం నాలుగు గంటల సమయంలో ఆ ఇంటిపై దాడులు నిర్వహించారు. అక్కడ ఇద్దరు యువతులను, పరవాడకు చెందిన అల్లునాయుడు(30), మునగపాకకు చెందిన సామోజు రాము(52), నిర్వాహకులు ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం రిమాండ్‌కు తరలించినట్టు సీఐ సోమశేఖర్ తెలిపారు.

మహిళలకు రక్షణ కల్పించాలి

ఉక్కుటౌన్‌షిప్: స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లయినా మహిళలపై దాడులు జరుగుతున్నాయని, మహిళలకు రక్షణ కల్పించాలని ఏపీ మహిళా సమాఖ్య నగర గౌరవధ్యక్షురాలు బూసి పరమేశ్వరి అన్నారు. మహిళలకు రక్షణ కల్పించాలంటూ స్టీల్‌ప్లాంట్ గాంధీ విగ్రహం వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని, మద్యపానం పూర్తిగా నిషేదించాలన్నారు. కార్యక్రమంలో విజయలక్ష్మి, లక్ష్మి, అనురాధ, చేతన్ తదితరులు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న మహిళలు

జిల్లా కబడ్డీ పోటీల విజేత గంగవరం


మాట్లాడుతున్న ఎంపీ హరిబాబు

ఆటోనగర్/ అక్కిరెడ్డిపాలెం: ప్రాచీన క్రీడలలో కబడ్డీకి ప్రత్యేక స్థానం ఉందని ఎంపీ హరిబాబు అన్నారు. ఎస్టీబీఎల్ సినీ వరల్డ్, షీలానగర్ ఆధ్వర్యంలో ఎస్టీబీఎల్ ప్రాంగణంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఓపెన్ కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎంపీ విచ్చేసి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపోటములను సమానంగా స్వీకరించాలన్నారు. కాగా.. గంగవరం గ్రామానికి చెందిన జట్టు ప్రథమ, లంకెలపాలెం జట్టు ద్వితీయ స్థానంలో నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, ఎస్టీబీఎల్ అధినేత గుత్తు కొండ బాలాజీ, మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వర రావు, ఇంద్రసేనా రెడ్డి, జిల్లా కబడ్డీ అసోషియేషన్ సెక్రటరీ ఉరుకుటి శ్రీనివాసరావు, బాటా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

'ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖలు సరికాదు'

ఉక్కుటౌన్‌షిప్: రాష్ట్రాభివృద్దే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుపై వైసీపీ అధినేత జగన్ అనుచిత వ్యాఖ్యలు ఇకనైనా మానుకోవాలని 54వ వార్డు టీడీపీ అధ్యక్షుడు నల్లురి సూర్యనారాయణ అన్నారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదురవుతాయన్నారు. స్టీల్‌ప్లాంట్‌లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉక్కు గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో టీడీపీ కీలకపాత్ర వహిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు విళ్లా ప్రదీప్‌బాస్కర్, గుమ్మాల నర్సింగరావు, గుమ్మడి నరేంద్ర, వై.వెంకటేశ్వరరావు, రాందాస్ నరేంద్ర, ఎన్.లోకేష్, గుంజా చింతయ్య తదితరులు పాల్గొన్నారు.


ఎంపీ వెంకటేశ్‌ను కలసిన ఆర్యవైశ్య సభ్యులు

'ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి'

కూర్మన్నపాలెం: ఆర్య వైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ వడ్లపూడి, గాజువాక, విశాఖ జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు కర్నూలులో ఎంపీ టి.జి.వెంకటేష్‌కు వినతి పత్రం అందజేశారు. ఆర్యవైశ్యలు సామాజిక, ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని అలాంటి వారి అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.1000 కోట్లు కేటాయించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు కోరాలని విన్నవించారు. పొట్టి శ్రీరాములు జయంతి, వర్ధంతులను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేవిధంగా చర్యలు చేపట్టాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో జిల్లా ఆర్యవైశ్య సంఘ అధ్యక్షులు బెల్లాల సత్యనందం, రాష్ట్ర వాసవి సేవా దళ్ సెక్రటరి సోము సతీష్, కారుమూరి మహేష్, వరహాలశెట్టి తదితరులు పాల్గొన్నారు.


ఎంపీ వెంకటేశ్‌ను కలసిన ఆర్యవైశ్య సభ్యులు

'పాఠ్యాంశాలతోపాటు వార్తావిశేషాలు తెలుసుకోవాలి'

పెదగంట్యాడ: పాఠ్యాంశాలతోపాటు వార్తా విశేషాలను ఎప్పటికప్పుడు విద్యార్థులు తెలుసుకోవాలని న్యూపోర్టు సీఐ సోమశేఖర్ అన్నారు. మంగళవారం వసతిగృహంలో జరిగిన కార్యాక్రమంలో ఆయన మాటాడుతూ ప్రతిరోజూ వార్తాపత్రికలు చదవాలని, వివిధ అంశాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వసతిగృహానికి ఏడాదిపాటు 'ఆంధ్రజ్యోతి' దినపత్రికను తన సొంత ఖర్చులతో సమకూర్చుతానని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో పులి వెంకటరమణారెడ్డి, రమణమ్మ, చంద్రశేఖర్, పెరుమాళ్లు, మహేష్, సునీత తదితరులు వున్నారు.


'ఆంధ్రజ్యోతి' దినపత్రికను అందజేస్తున్న సీఐ

ఏఎంహెచ్‌వోకు పురస్కారం


పురస్కారం అందుకుంటున్న జయరామ్

గాజువాక టౌన్, కూర్మన్నపాలెం: జీవీయంసీ ప్రజా ఆరోగ్య విభాగానికి చెందిన జోన్-5 ఏఎంఒహెచ్ డాక్టర్ సీపాన జయరామ్ ఉత్తమ సేవలకు గాను జీవీఎంసీ కమిషనర్ హరినారాయణన్ చేతుల మీదగా 71 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రం, ఉత్తమ పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా జయరామ్ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. జయరామ్‌ను గాజువాక జోనల్ కమీషనర్ సోమన్నారాయణ, సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు.

బీసీ వెల్ఫేర్ సంఘం వార్షికోత్సవం

కూర్మన్నపాలెం: ఫ్రెండ్స్ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్ వార్షికోత్సవం మంగళవారం వడ్లపూడిలో జరిగింది. ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రగడ వేణుబాబు.. తొలి సభ్యులైన కట్టా సోమునాయుడు, పార్వతిలను సన్మానించారు. కార్యక్రమంలో గాజువాక నాయీ బ్రాహ్మణ అధ్యక్షుడు ఉప్పల నరసింహమూర్తి, కె.పారిపల్లి, జీవి రమణ, నరసింహ పాత్రుడు, పిడుము రమణ, దుగ్గపు దానప్పలు, ముద్దపు దామోదర్, చిత్రాడ వేంకటరమణ, ఎన్నేటి రమణ తదితరులు సాల్గొన్నారు

సినిమా గైడ్

కన్య స్ర్కీన్ 1: జయ జానకీ నాయక
స్ర్కీన్-2: దర్శకుడు
శ్రీకన్య స్ర్కీన్-3: జయ జానకీ నాయక
విశేష్: దండుపాళ్యం-2;
లక్ష్మి: నేనే రాజు.. నేనే మంత్రి
లక్ష్మీకాంత్: నేనే రాజు.. నేనే మంత్రి
మోహిని(70ఎంఎం): జయ జానకీ నాయక
మోహిని (35 ఎంఎం): లై
మోహిని (మినీ): నక్షత్రం
అరుణ(పెదగంట్యాడ): నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో); జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో
అన్నపూర్ణ(కూర్మన్నపాలెం): జయ జానకీ నాయక(మార్నింగ్ షో, ఫస్ట్ షో) నేనే రాజు నేనే మంత్రి (మ్యాట్నీ, సెకెండ్ షో)
ఎస్వీసి లిఖిత (శ్రీహరిపురం): జయ జానకీ నాయక
ఎస్‌టీబీఎల్ స్ర్కీన్1: నేనేరాజు.. నేనే మంత్రి (ఫస్ట్ షో, సెకెండ్ షో); **స్ర్కీన్2:** జయ జానకీ నాయక (ఆల్ షోస్) **స్ర్కీన్3:** లై

ఆంధ్రజ్యోతి
విశాఖ తూర్పు
5
విశాఖ సిటీ। బుధవారం 16 ఆగస్టు 2017
ఎంవీపీ కాలనీ। ఆరిలోవ। ఏయూ క్యాంపస్। ఆశీల్‌మెట్ట। బీచ్‌రోడ్
మద్దిలపాలెం। పెదవాల్తేరు। చినవాల్తేరు। విశాలాక్షినగర్। వెంకోజీపాలెం। రామ్‌నగర్। సిరిపురం

మువ్వన్నెల రెపరెపలు

◆ వాడవాడలా ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు ◆ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో జాతీయ పతాకం ఆవిష్కరణ



వుడా బుద్ధవనంలో జెండా ఎగురవేస్తున్న పెదసోములు

ఎంవీపీకాలనీ: స్వాతంత్ర్య వేడుకలు ఎంవీపీకాలనీ నివాసితుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎంవీపీకాలనీ ఫైలాన్‌సర్కిల్‌లో నిర్వహించారు. టీడీపీ నగర ప్రధాన కార్యదర్శి చోడే వెంకటపట్టాభిరామ్ జాతీయజెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో 7వ వార్డు అధ్యక్షుడు గొలగాని పోలారావు, ఎంవీపీకాలనీ నివాసితుల సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

వుడా హెల్త్ ఎరీనాలో

ఎంవీపీకాలనీ వుడా ఆరోగ్యప్రాంగణంలోని బుద్ధవనంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. హెల్త్ ఎరీనా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలలో వుడా హెల్త్ ఎరీనా వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ పెదసోములు జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసర్, పైడం నాయుడు, ఉమామహేశ్వరరావు, కమలాకరరావు, లతాదాస్, రామారావు, బి మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

జేకే టాలెంట్ స్కూల్‌లో

ఎంవీపీకాలనీ డబుల్‌రోడ్‌లోని జేకే టాలెంట్ స్కూల్‌లో స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. పాఠశాల కార్యదర్శి ఆర్‌వీఆర్‌ఎస్ అప్పారావు జాతీయజెండాను ఎగురవేశారు. వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేశారు. పదవతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ఐ సుబ్బాయమ్మ జ్ఞాపకార్థం పాఠశాల పూర్వ విద్యార్థిని డి సింధూరి స్కాలర్‌షిప్‌లు, జ్ఞాపికలు అందచేశారు.

గిరిజనభవన్‌లో..

గిరిజన భవన్‌లో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. గిరిజన ఉద్యోగుల సంక్షేమసంఘం ప్రధాన కార్యదర్శి అరగడ సింహాచలం నాయుడు, గౌరవ అధ్యక్షులు ఆర్‌ఎస్ దొర, ఎస్.రామమూర్తి, బాకా సత్యారావు, ఎస్.చిట్టియ్య, ఆదినారాయణ, వెంకటేశ్వర్లు, బోడం నాయుడు, కె.గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకార పాఠశాలలో...

వాసవానిపాలెం ప్రభుత్వ మత్స్యకార పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఆనందోత్సాహాల మధ్య నిర్వహించారు. రిటైర్డ్ డీఈవో సీహెచ్ సుదర్శనరావు ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో పేర్ల భాస్కరరావు, డి.రమణ, డి.గణపతిరావు, ఎం శ్రీనివాసరావు, పాఠశాల హెచ్‌ఎం సత్యవేణి, తదితరులు పాల్గొన్నారు.

వెంకోజిపాలెంలో....



కొత్త వెంకోజిపాలెం గ్రామ సేవా సంఘం వేడుకలు

వెంకోజిపాలెం: వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. 9వ వార్డు జేఆర్‌నగర్ కాలనీలో వృద్ధులతో జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు కేఎస్‌ఆర్.మూర్తి, కార్యదర్శి బి.పెరుమాళ్ళురాజు, మాజీ అధ్యక్షుడు పట్నాయక్ తదితరులు పాల్గొన్నారు. కొత్తవెంకోజిపాలెం గ్రామ సేవా సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. సంఘం అధ్యక్షులు డాక్టర్ బోర వెంకట రమణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు జ్ఞాపికలను అమ్మ ఆస్పత్రి అధినేత పైలా రాంబాబు బహూకరించారు. మహిళలకు చీరలను పంపిణీ చేశారు. అనంతరం పునర్నిర్మించిన సంఘం కార్యాలయాన్ని మాజీ అధ్యక్షులతో ప్రారంభోత్సవం చేయించారు.

సీతారామ సేవా సంఘం ఆధ్వర్యంలో..

పాతవెంకోజిపాలెంలోని సీతారామ సేవా సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళలకు, చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు మళ్ల అప్పలరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఇసుకతోట రెల్లివీధిలో..

ఇసుకతోట రెల్లివీధిలో శబరి సేవా సంఘం ఆధ్వర్యంలో జెండా వందన కార్యక్రమం ఘనంగా జరిగింది. సంఘం అధ్యక్షులు ఎం.సత్యం జాతీయజెండాను ఆవిష్కరించారు. ఇసుకతోట జాతీయ రహదారి పక్కనున్న పెట్రోల్ బంకు వద్ద వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పడాల రమణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమం లో వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

సింహాద్రిపురం నేతాజీ విగ్రహం వద్ద

సింహాద్రిపురం నేతాజీ విగ్రహం వద్ద స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో టీడీపీ వార్డు అధ్యక్షులు బుగత సత్యనారాయణ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కర్రి గౌరీ, ఓడీఎఫ్ సభ్యులు కె.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా కళాశాలలో...

మద్దిలపాలెం: మద్దిలపాలెంలోని డాక్టర్ వీఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖర్ జాతీయ జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారులు రవికుమార్, స్వామినాయుడు, అధ్యాపకులు ఉమా మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే మద్దిలపాలెంలోని ఇంటర్మీడియట్ జిల్లా కార్యాలయంలో జిల్లా వృత్తివిద్యాశాఖాధికారి పాత్రుడు జెండా ఎగురవేశారు. జనశిక్షణ సంస్థాన్‌లో డైరెక్టర్ సత్యనారాయణ జెండా ఎగురవేసి వందనం చేశారు.

పాతో ఇగ్నో ప్రాంతీయ కార్యాలయంలో...

ఎంవీపీకాలనీ: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వవిద్యాలయం ప్రాంతీయ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇగ్నో ప్రాంతీయకేంద్రం సంచాలకులు డాక్టర్ ఎస్.రాజారావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందేలా కుల,మత రహిత,అవినీతిరహిత దేశంగా నిలిపేందుకు ప్రతిఒక్క రూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇగ్నో ప్రాంతీయ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కృష్ణా కళాశాలలో స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్న ప్రిన్సిపాల్

రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..

విశాలాక్షినగర్: వాడవాడలా స్వాతంత్ర్య వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జోడుగుళ్లపాలెం ప్రాథమిక పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేశారు. చిన్నారులకు ఆటల పోటీలను నిర్వహించి విజేతలకు జ్ఞాపికలను అందజేశారు. గ్రామపెద్దలు ఉమ్మిడి దాసు, ఉమ్మిడి అప్పా రావు, ఎం.చిన్నారావు, ఉమ్మిడి నాగేశ్వరరావు, అక్క రబోయిన రాంబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జోడుగుళ్లపాలెంలో యువకులు జాతీయ జెండాతో బైక్ ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా సంజీవినగర్ కాలనీ అంబేడ్కర్ విగ్రహం వద్ద వైసీపీ నాయకులు స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో నల్ల రవి కుమార్, గుండు శంకర్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

సూర్యచంద్ర ప్లేస్కూల్‌లో...

విశాలాక్షినగర్‌లోని సూర్యచంద్ర ప్లేస్కూల్‌లో స్కూల్‌లో మంగళవారం స్వాతంత్ర్య వేడు కలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయు రాలు ప్రభా జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిన్నారులు నేతాజీ, భరతమాత వేషధారణతో ఆకట్టుకున్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో..

ఆరిలోవ: ఆరిలోవలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. చినగదిలి మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ ఎస్ భాస్కరరెడ్డి జాతీయ పతాకం ఎగురవేశారు. జిల్లా విద్యా శాఖాధికారి కార్యాలయంలో డీఈవో నాగమణి జాతీయ జెండా ఎగురవేశారు. ఇందిరాగాంధీ జంతు ప్రదర్శనశాలలో క్యూరేటర్ విజయకుమార్ పతాకావిష్కరణ చేశారు. విమ్స్‌లో విమ్స్ డైరెక్టర్ సీవీ రావు పతాకావిష్కరణ చేశారు. ఆరిలోవ స్కిల్ డెవలప్‌మెంట్ ఇనిస్టిట్యూట్‌లో సంస్థ డైరెక్టర్ దాస్ జెండా ఎగురవేశారు. హనుమంతవాక జంక్షన్ ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌వద్ద ట్రాఫిక్ సీఐ రమణ పతాకావిష్కరణ చేశారు. ఎస్‌ఐ సురేష్ పాల్గొన్నారు. ఆరిలోవ పోలీసు స్టేషనలో సీఐ షన్ముఖరావు జెండా ఎగురవేశారు. రవీంద్రనగర్‌లో గ్రామాభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు కట్టా మల్లేశ్వరావు పతాక ఆవిష్కరణ చేశారు. పెదగదిలి అంబేద్కర్ సంఘం అంబేద్కర వగ్రహం వద్ద జాతాయ సతాకాన్ని అంబేద్కర సంఘ అధక్షుడు బుడబూరు గోవింద్ పతాకావిష్కరణ చేశారు.



వుడా పార్కులో స్వాతంత్ర వేడుకల్లో పాల్గొన్న అతిథులు



విశాలాక్షినగర్‌లో యువత సంబరాలు

విశాఖ వేలీ స్కూలులో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ వల్లిష్‌నాథ్ జాతీయ జెండాను ఎగురవేశారు. తొలుత ఆయన శాంతిని కోరుతూ పావురాలను ఎగురవేసారు ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశనుంచి దేశభక్తిని కలిగి ఉండాలన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల వైస్‌ప్రిన్సిపాల్, కల్పన, రాధ, లోకేష్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

వుడా పార్కులో స్వాతంత్ర్య వేడుకలు..

బీచ్‌రోడ్డు: సీషోర్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం వుడా పార్కులో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ శివరామయ్య జాతీయపతాకాన్ని ఎగురవేశారు. కార్యక్రమానికి విచ్చేసిన వాకర్లు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. కార్యక్రంలో వాకర్ క్లబ్ అధ్యక్షుడు రామునాయుడు, కార్యదర్శి ఎన్.రాము, 200మంది వాకర్లు పాల్గొన్నారు.



బీచ్‌రోడ్డులో అంబరాన్నంటిన సంబరాలు

కేంద్ర కారాగారంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

ఆరిలోవ: ఎందరోవీరుల త్యాగఫలంతో మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని కేంద్రకారాగార సూపరింటెండెంట్ ఇన్‌చార్జి డీఐజీ డాక్టర్ ఇండ్ల శ్రీనివాస్ అన్నారు. ఆయన మంగళవారం కేంద్ర కారాగారంలో స్వాతంత్ర్య దినోత్సవంసందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసి మాట్లాడారు. ప్రపంచదేశాలు భారతదేశాన్ని ఆదర్శంగా తీసుకునే స్థాయికి మనం ఎదిగిందన్నారు. ఈసందర్భంగా సిబ్బంది నిర్వహించిన కవాతు ఆకట్టుకుంది. అనంతరం ఆయన ఖైదీల బ్లాకుకు వెళ్లి అక్కడ జెండా ఎగురవేశారు. ఖైదీలకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెండెంట్‌లు రాజేశ్వరావు, సన్యాసిరావు పాల్గొన్నారు. కేంద్రకారాగారంలో విధులు నిర్వహించిన ఉమామహేశ్వరావు, విశ్వేశ్వరావుకు ప్రశంసాపత్రాలు వచ్చినట్టు తెలిపారు.



గౌరవ వందనం స్వీకరిస్తున్న జైలు సూపరింటెండెంట్

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

వన్‌టౌన్: విశాఖ పాతనగరంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. స్థానికంగా ఉన్న సంస్థల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, ఆలయాల్లో, పాఠశాలల్లో, యువ సంఘాలు జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. యువకులు జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ చేశారు.

ఫిషింగ్ బోటు ఆపరేటర్ల ఆధ్వర్యంలో..

ఫిషింగ్ హార్బర్‌లోని ఆంధ్రప్రదేశ్ మెకనైజ్డ్ ఫిషింగ్ బోటు ఆపరేటర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు పీసీ అప్పారావుతో పాటు బోటు యజమానులు పాల్గొన్నారు.

24వ వార్డులో..



నగరంలోని 24వ వార్డు గాంధీపార్కులో టీడీపీ వార్డు అధ్యక్షుడు గోడి నర్సింహాచారి జాతీయ జెండాను ఎగురవేశారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చిన్నారులకు పుస్తకాలు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సమిష్టి స్వచ్ఛంద సేవా సొసైటీలో..

వన్‌టౌన్ లక్ష్మీటాకీస్ వద్ద ఉన్న సమిష్టి స్వచ్ఛంద సేవా సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షుడు ఎస్.ఎరికినాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రతినిధులు గోవిందమ్మ, సునీత, బంగారి తదితరులు పాల్గొన్నారు.

23వ వార్డులో..

నగరంలోని 23వ వార్డులోని ఏవీఎన్ కళాశాల డౌన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల వెంకటరావు, నాయకులు కంటుముచ్చ తాతారావు తదితరులు పాల్గొన్నారు.

29వ వార్డులో..

జ్ఞానాపురం: జీవీఎంసీ 29వ వార్డు భూపేష్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొని చిన్నారులకు చాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బర్రి కోదండం, సత్యనారాయణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు. జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో (ఏఐటీయూసీ) అల్లిపురం చలువ తోట కూడలిలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు పడాల రమణ పతాకాన్ని ఆవిష్కరించారు.



25వ వార్డులో..

టీడీపీ మైనార్టీ సెల్ నాయకుడు బాబ్జీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిన్నారులకు పలకలు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు హనీఫ్, బాబ్జి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆర్ఎం సుధేశ్‌కుమార్

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో..

ద్వారకా బస్ స్టేషన్: ఆర్టీసీ ద్వారకా బస్‌స్టేషన్ ఆర్ఎం కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని ఆర్టీసీ రీజనల్ మేనేజర్ జి.సుధేశ్‌కుమార్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ ట్రాఫిక్ మేనేజర్లు సుధాబిందు (విశాఖ అర్బన్), జి.సత్యనారాయణ (ద్వారకా బస్‌స్టేషన్), వెంకటరావు(విశాఖ జిల్లా), అధికారులు, కార్మిక సంఘాల నాయకులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌లో...



జెండా వందనం చేస్తున్న డాక్టర్ అర్జున్

మహారాణిపేట: కేజీహెచ్, ఆంధ్ర వైద్య కళాశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పారా మెడికల్ నర్సింగ్ మినిస్టీరియల్ సిబ్బంది ఆధ్వర్యంలో సూపరింటెండెంట్ డాక్టర్ అర్జున్ జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. ఆంధ్ర వైద్య కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ పీవీ సుధాకర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ప్రేమ సమాజంలో..

డాబాగార్డెన్స్: స్థానిక ప్రేమ సమాజం ప్రాంగణంలో ప్రేమ సమాజం అనుబంధ విద్యా సంస్థ ప్రేమపాఠశాలల కరస్పాండెంట్ వై.సత్యారావు ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రేమ సమాజం అధ్యక్షుడు కంచర్ల రామబ్రహ్మం జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సమాజం కార్యదర్శి మట్టపల్లి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఏవీఎన్ కళాశాలలో..

పూర్ణామార్కెట్: ఏవీఎన్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఇ.అన్నపూర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు. కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి దేవస్థానంలో..

వన్‌టౌన్‌లోని శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో డిప్యూటీ కలెక్టర్, ఈవో ఎస్.జ్యోతిమాధవి జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిన్నారులకు మిఠాయిలతో పాటు అమ్మవారి ప్రసాదాన్ని పంపిణీ చేశారు.

మాస్టర్ మైండ్స్ ఆధ్వర్యంలో..



జగదాంబ సెంటర్: మాస్టర్ మైండ్స్ ఆధ్వర్యంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంస్థ ప్రిన్సిపాల్ సీహెచ్ అంజిరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేసి విద్యార్థులకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో సంస్థ అకడమిక్ ప్రిన్సిపాల్ హనుమంతరావు, ప్రతినిధి బి.వెంకటేష్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మి బ్యాంకులో..



విశాఖపట్నం : ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అక్కయ్యపాలెం ప్రధాన కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షుడు కె.రఘునాథరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుల త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో శ్యామ్ కిశోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



కొబ్బరితోటలో..

కొబ్బరితోటలో వాడజలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో డాక్టర్ జహీర్ అహ్మద్ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం బాలలకు పలకలు, పుస్తకాలు, స్వీట్లు పంపిణీ చేశారు.

కోటవీధి మదర్సాలో..

వన్‌టౌన్ కోటవీధిలోని మదర్సాలో యువ భారత్ ఫోర్స్ అధ్యక్షుడు మహ్మద్ సాదిక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.

రైల్వే రక్షణ దళ ప్రధాన కార్యాలయంలో..

విశాఖపట్నం: తూర్పుకోస్తా రైల్వే వాల్తేరు డివిజన్ రైల్వే రక్షణ దళం ప్రధాన కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఇబ్రహీం షరీఫ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. అసిస్టెంట్ సెక్యూరిటీ కమిషనర్ దాస్, ఇతర ఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.



జెండా వందనం చేస్తున్న ఇబ్రహీం షరీఫ్

ప్రభుత్వ రైల్వే పోలీసు కార్యాలయంలో..

రైల్వే స్టేషన్‌లోని ప్రభుత్వ రైల్వే పోలీసు (జీఆర్పీ) కార్యాలయంలో స్టేషన్ హౌస్ ఆఫీసర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణమూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యాలయంలో రైల్వే సిబ్బంది పాల్గొని చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు.

శ్రామిక్ కాంగ్రెస్‌లో..

తూర్పుకోస్తా రైల్వే శ్రామిక్ కాంగ్రెస్ కార్యాలయంలో శ్రామిక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎస్ మూర్తి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ కో- ఆర్డినేటర్ టీవీ మౌళీశ్వరరావు, కేంద్ర నాయకులు తమ్మినేని నర్సింగరావు, ఎం.సన్యాసిరావు పాల్గొన్నారు. అనంతరం రైల్వే ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.



500 అడుగుల జెండా ఆవిష్కరణ

వన్‌టౌన్‌లోని శ్రీస్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో 500 అడుగుల జాతీయ జెండాతో వన్‌టౌన్ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జహీర్ అహ్మద్, సంస్థ ప్రతినిధులు సూరాడ అప్పారావు, అ గర్వాల్, కరీం తదితరులు పాల్గొన్నారు.



వైజాగ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో..

జ్ఞానాపురం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వైజాగ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రారంభించారు. అకాడమీ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జ్ఞానాపురం, టర్నర్ చౌల్ట్రీ, కలెక్టరేట్ మీదుగా ఆర్కే బీచ్ వరకు కొనసాగింది. గుర్రాలు, ఒంటెలపై విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు. కొందరు విద్యార్థులు అల్లూరి సీతారామరాజు, మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అకాడమీ పరిపాలన అధికారి కాదా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.



వంద అడుగుల జెండా ఆవిష్కరణ

వన్‌టౌన్: వన్‌టౌన్ యువచైతన్య సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జీవీఎంసీ పాఠశాల వద్ద విద్యార్థులతో కలిసి వంద అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు పక్కి కొండబాబు, గురజాపు రవి తదితరులు పాల్గొన్నారు.



మాధవధార : వుడా కాలనీ ఈస్టు పార్కు పతాకావిష్కరణ దృశ్యం



సీతమ్మధార : వంద అడుగుల జాతీయ పతాకంతో శారదా విద్యాలయం విద్యార్థులు



సీతమ్మధార : జాతీయ పతాకాన్ని ఎగుర వేస్తున్న తహసీల్దార్ నాగభూషణరావు



కంచరపాలెం : జెండా ఎగుర వేస్తున్న శ్రీధర్



సీతమ్మధార : జాతీయ నేతల వేషధారణలో శ్రీప్రకాష్ విద్యానికేతన్ విద్యార్థులు

ఉత్సాహంగా జెండా పండుగ

- వీధివీధిన స్వాతంత్ర్య వేడుకలు
- ఘనంగా జాతీయ పతాకావిష్కరణలు
- జాతీయ నేతల వేషధారణలో అలరించిన విద్యార్థులు

స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఉత్తర నియోజకవర్గంలోని పలు కార్యాలయాలు, పాఠశాలలు, సంస్థల వద్ద మంగళవారం ఘనంగా నిర్వహించారు. అన్ని చోట్ల జాతీయ పతకాన్ని ఎగురవేశారు. పాఠశాల విద్యార్థులు జాతీయ నేతల వేషధారణలో అలరించారు. ప్రైవేటు సంస్థలు, కార్యాలయాల ఆధ్వర్యంలో విద్యార్థులకు పుస్తకాలు, దుస్తుల పంపిణీ చేపట్టారు. వేడుకల్లో ఉత్సాహంగా అధికారులు, యువత, విద్యార్థులు, పలు పార్టీల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. దీంతో ఎక్కడ చూసినా 'స్వాతంత్ర్య శోభ' కనిపించింది.

సీతమ్మధార : ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలనిఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు అన్నారు. సీతమ్మధారలో గల ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఆయన జాతీయ పతాకావిష్కరణ చేశారు. బీజేపీ నాయకులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ నాగభూషణరావు జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వాతి ప్రమాటర్స్ ఆధ్వర్యంలో సీతమ్మధారలో గల స్వాతి ప్రమోటర్స్ కార్యాలయంలో సంస్థ చైర్మన్ మేడపాటి కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సురేష్‌రెడ్డి, జి.రామారావు, ఎంబీఎన్ సత్యనారాయణ, ఎంఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు. సీతమ్మధార నార్త్‌ఎక్స్‌టెన్సన్‌లో గల వెలమ భవన్‌లో ఉత్తరాంధ్ర వెలమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నరవ రాంబాబు జాతీయ జెండా ఆవిష్కరించారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్సిళ్లు, ప్లాంక్స్ అందజేశారు. కార్యక్రమంలో పైలా తాతాబాబు, గొర్ల చందు, నరవ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. నగర పరిధి 11వ వార్డులో భారతీయ జనతా పార్టీ వార్డు అధ్యక్షుడు బార్నాన సంజీవరావు ఆధ్వర్యంలో బీజేపీ నగర అధ్యక్షుడు ఎం.నాగేంద్ర, 13వ వార్డులో నరాల బాలకృష్ణ జాతీయ జెండా ఎగురువేశారు. నక్కవానిపాలెంలోని శ్రీశారద విద్యానిలయంలో సుమారు వంద అడుగుల జాతీయ జెండాతో ఊరేగింపు నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, స్కౌట్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

పాపాహోమ్‌లో ఆర్పీఎఫ్ సీనియర్ డివిజనల్ సెక్యూరిటీ కమిషనర్ ఇబ్రహీం జాతీయ జెండాను ఎగురువేశారు. పాపాహోమ్ అధ్యక్షుడు పి.సత్యనారాయణ, కార్యదర్శి జి.ఎస్.లక్ష్మి, కోశాధికారి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సింహాద్రి రాజు, శారద, రాధ, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక శ్రీ ప్రకాష్ విద్యానికేతన్‌లో విద్యార్థులు 29 రాష్ట్రాల సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా వేషధారణతో ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు, సాహస కృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ మణి ప్రసాద్ విచ్చేశారు. కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యానికేతన్ డైరెక్టర్ చిట్టూరి వాసుప్రకాష్, బోధన సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మాధవధారలో..

మాధవధార : బీజేపీ వార్డు ప్రధాన కార్యదర్శి అప్పల కొండయాదవ్ మాధవధార 48 ఏ బస్టాప్, వుడా కాలనీ ఈస్టు పార్కు వద్ద పతకాన్ని ఎగురవేశారు. బీజేపీ నేతలు కేవీ రమణ,వై.వరలక్ష్మి, ఆర్.విజయచంద్రుడు, చౌదరి కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు. మాధవ యువజన సమాజం ఆధ్వర్యంలో మాధవ యువజన సమాజం ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో సమాజం ప్రతినిధులు, వైసీపీ వార్డు కార్యాలయం వద్ద ఆ పార్టీ స్థానిక అధ్యక్షుడు సనపల చంద్రమౌళి పతాకావిష్కరణ చేశారు. శ్రీ అక్షర కిడ్స్ ప్లే స్కూలు వద్ద ప్రిన్సిపల్ సనపల మందాకిని పతాకాన్ని ఎగురవేశారు. మురళీ మాధవ విద్యాకేంద్రం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పూజారి మధుసూదనరావు. న్యాయవాది ఎం.వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు. తెన్నేటిపార్కులో విశ్రాంత స్పోర్ట్స్ డైరెక్టర్ పొన్నాడ అప్పారావు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

మురళీనగర్‌లో..

మురళీనగర్ : స్థానిక మురళీనగర్ వైశాఖీ సోర్ట్సుపార్కులో పార్కు అధ్యక్షుడు దుర్గా ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. ఇటీవల పార్కులో నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. పార్కు సభ్యులు సనపల వరప్రసాద్, నారాయణరావు, విజయలక్ష్మీ, జయప్రభాశర్మ తదితరులు పార్కులో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మాధవదార ప్రాథమిక పాఠశాలలో ట్రెక్కింగ్ అసోసియేషన్ కార్యదర్శి కె.త్రిపురసుందరరావు, హెచ్ఎం సత్యవతి, ఎం.కృష్ణారావు జెండా ఎగురవేశారు. క్రీడాపోటీల్లో గెలుపొందిన 71 మంది విద్యార్థులకు బహుమతులు అందజేశారు. మురళీనగర్‌లోని వాకర్స్ పార్కు, వనితావాకర్స్ క్లబ్ ఆవరణలో క్లబ్ అధ్యక్షులు సీహెచ్ కృష్ణమూర్తి బి.విజయలక్ష్మి; సెక్టర్ 11 బృందావన్ పార్కులో సాంబశివరావు, జి.కృష్ణమూర్తి పతాకావిష్కరణ చేశారు. పార్కు ఉపాధ్యక్షుడు దాసరి సాయిబాబా, కార్యదర్శి మురళీ శివకుమార్ పాల్గొన్నారు. మురళీనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయం, బీజేపీ 38వ వార్డు అధ్యక్షుడు ఒమ్మి నారాయణరావు ఆధ్వర్యంలో పట్టాభి రెడ్డి గార్డెన్స్‌లో అప్పలకొండ యాదవ్ జెండా ఎగురవేశారు. బర్మాక్యాంప్ కె.కాలనీ ఉన్నత పాఠశాల,ప్రాథమిక పాఠశాలల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. పాఠశాల హెచ్ఎం ఏఎస్‌నాయుడు క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు ఆందజేశారు. మురళీనగర్ సెక్టర్-9లో గల భాలబాను విద్యాలయం, రవీంద్ర భారతి, బచ్‌పన్ పాఠశాల,రామాలయం వీధిలోని ఆనందవిద్యాలయ ఇంగ్లీషు మీడియం పాఠశాల, సూర్యోదయ పబ్లిక్ స్కూళ్లలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. జాతీయ నేతల వేషదారణలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.

మర్రిపాలెంలో..

మర్రిపాలెం : నగర పరిధి 40వ వార్డులోని లక్ష్మీనగర్‌లో టీడీపీ నగర కార్యనిర్వహక కార్యదర్శి పొలమరశెట్టి శ్రీనివాసురావు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జెండా ఆవిష్కరించారు. లక్ష్మీనగర్ కాలనీవాసులు కాల్‌హెల్త్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. వైసీపీ 40 వవార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వేడులకను ఘనంగా బర్కత్ అలీ, నాగరాజు, చంద్రశేఖర్, ప్రసాద్, రామారావు తదితరులు పాల్గొన్నారు. మహారాణివీధి వద్ద కంచరపాలెం ట్రాఫిక్ సీఐ జి.శ్రీనివాస్, పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. బీజేపీ, టీడీపీ వార్డు అధ్యక్షులు కాళ్ల ఆదిబాబు, సదరం జ్ఞానేష్ తదితరులు పాల్గొన్నారు.

కంచరపాలెంలో..

కంచరపాలెం : జీవీఎంసీ 36వ వార్డులోని అశోక్‌నగర్‌లో ని శ్రీ రామాబాయ్ అంబేడ్కర్ ఆటోస్టాండ్ వద్ద వైసీపీ వార్డు నాయకుడు దేశేటి లీలాశ్రీధర్ జెండా ఆవిష్కరించారు. ఆటోస్టాండ్ అధ్యక్షుడు జామి దాస్, కార్యదర్శి కె.శ్రీను, మహేష్ తదితరలు పాల్గొన్నారు.

స్థానిక ఇండస్ట్రియల్ మైదానంలో గల త్రీస్టార్ షటిల్ కోర్టు క్రీడాకారుల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. షటిల్ బ్యాడ్మింటన్ పోటీలో విజేతలకు టీడీపీ 41వ వార్డునాయకుడు పోతలనాయుడు బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో ప్రతిభ స్కూలు ప్రతినిధులు శ్రీను, రాధాకృష్ణతో పాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

తాటిచెట్లపాలెంలో..

తాటిచెట్లపాలెం : తాటిచెట్లపాలెంలోని విశ్వతేజ స్కూలు విద్యార్థులు జాతీయ నేతల వేష.దారణలతో వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. ఆటల పోటీల్లో విజేతలకు స్కూలు డైరెక్టర్ ఐ.భాస్కరరావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. సోనియా గాంధీనగర్‌లో రాష్ట్ర రజక సంఘం చైర్మన్ రాజమండ్రి నారాయణ పతాకవిష్కరణ చేసారు. ఆర్జే స్వరూప్ తదితరులు పాల్గొన్నారు. మినీ పూమిజ్‌ఫారంలో శ్రీ సాయిగణేష్ ఆటో స్టాండ్ ప్రాంగణంలో వైసీపీ 34వ వార్డు అధ్యక్షుడు పైడి రమణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఇంకా పలు ప్రాంతాల్లో వివిధ రాజకీయ పార్టీల నేతలు, సంస్థల ఆధ్వర్యంలో పతాకావిష్కరణ జరిగింది.



తాటిచెట్లపాలెం : విద్యార్థులతో విశ్వతేజ స్కూలు డైరెక్టర్ భాస్కరరావు



మర్రిపాలెం : విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న సీఐ శ్రీనివాస్



మురళీనగర్ : బృందావన్ పార్కులో జెండా ఎగుర వేస్తున్న సభ్యులు

కనకమహాలక్ష్మి సహకారం బ్యాంకులో స్వాతంత్ర్య వేడుకలు

విశాఖపట్నం : ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ అక్కయ్యపాలెం ప్రధాన కార్యాలయం ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవంలో బ్యాంకు వ్యవస్థాపక అధ్యక్షుడు కె.రఘునాథరావు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగనిరతిని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో శ్యామ్ కిశోర్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



పతాకావిష్కరణ చేస్తున్న రాఘునాథరావు

జాతీయ నేతల వేషధారణలో స్వాతంత్ర్య ర్యాలీ



వైజాగ్ డిఫెన్స్ అకాడమీ విద్యార్థుల ర్యాలీ



భారతీయ విద్యా భవన్స్‌లో పతాకావిష్కరణ

విశాఖపట్నం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వైజాగ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో విద్యార్థులు మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ ప్రారంభించారు. అకాడమీ నుంచి ప్రారంభమైన ర్యాలీ జ్ఞానాపురం, టర్నర్ చౌల్ట్రీ, కలెక్టరేట్ మీదుగా ఆర్కే బీచ్ వరకు కొనసాగింది. గుర్రాలు, ఒంటెలపై విద్యార్థులు జాతీయ జెండాలు చేతబూని ర్యాలీలో పాల్గొన్నారు. విద్యార్థులు జాతీయ నేతల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ పరిపాలన అధికారి కాదా భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు. అక్కయ్యపాలెంలోని భారతీయ విద్యా భవన్స్ పాఠశాలలోరిటైర్డ్ అడిషనల్ ఎస్పీ ఎస్.దివాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి పతాకావిష్కరణ చేశారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.పద్మజ, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.


గాంధీ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న సబ్బవరం ఎంపీపీ


పరవాడలో జెండా వందనం చేస్తున్న బండారు అప్పలనాయుడు, తదితరులు


వేపగుంట హైస్కూల్‌లో..


పతాకావిష్కరణ చేస్తున్న పెందుర్తి ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ

ముువ్వన్నెల జెండా రెపరెపలు

ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవం

నియోజకవర్గం పరిధిలోని పెందుర్తి, పరవాడ, సబ్బవరం, వేపగుంట, నరవ పరిసర ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలా త్రివర్ణ పతాకం రెపరెపలాడుతూ కనిపించింది.

పెందుర్తి : పెందుర్తి మండల పరిషత్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ రెడ్డి వరలక్ష్మీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి.శ్రీనివాసరావు, ఈవోఆర్డీ షేక్ రఫీ, సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో తహసీల్దార్ లాలం సుధాకర్‌నాయుడు పతాకావిష్కరణ చేశారు. పెందుర్తిలోని లిటిల్‌ఫ్లవర్స్ పాఠశాలలో జరిగిన వేడుకల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జె.మురళీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కారక్రమంలో పాఠశాల డైరెక్టర్ కెఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు. వాలిమెరక జుత్తాడ జడ్పీ పాఠశాలలో జడ్పీటీసీ కోరాబు సూర్యమణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గుడివాడ గ్లోరినాయుడు, సర్పంచ్ దొరెడ్ల సూరయ్య, స్కూల్ కమిటీ చైర్మన్ తేలాసరి సంతోష్, హెచ్ఎం హేమలత పాల్గొన్నారు. పాత పెందుర్తిలో జడ్పీ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పీలా శ్రీనివాసరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. చినముషిడివాడ శాంతి నగర్ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో క్రైమ్ ఎస్ఐ జెడి బాబు జాతీయపతాకం ఆవిష్కరించారు. లార్డ్స్ సెంట్రల్ స్కూల్ జరిగిన వేడుకల్లో శరగడం చినఅప్పలనాయుడు పతాకావిష్కరణ చేశారు. పెందుర్తి జేఎన్ఎన్ఆర్‌యూఎం కాలనీలో కాలనీవాసులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు. 70వ వార్డు బీజేపీ ఆధ్వర్యంలో సుజాతగనర్ టీచర్స్ కాలనీలో జరిగిన కార్యక్రమంలో బోగరాజు పేర్రాజు జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు.


పెందుర్తి తహసీల్దార్ కార్యాలయం వద్ద


జెండా వందనం చేస్తున్న అదీప్‌రాజ్


బెహరా కళాశాలలో


మాట్లాడుతున్న దామోదరం సంజీవయ్య లా వర్సిటీ వీసీ కేశవరావు


పెందుర్తి లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో

పరవాడలో..

పరవాడ: తహసీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పెందుర్తి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి బండారు అప్పలనాయుడు, తహసీల్దార్ మల్లేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు జాతీయ జెండాను ఆవిష్కరించగా ఎంపీడీవో కరుణకుమారి, సిబ్బంది పాల్గొన్నారు. పరవాడ బాలికోన్నత పాఠశాల, బాలురోన్నత పాఠశాలల్లో జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పరవాడ బీసీ బాలుర వసతి గృహంలో వార్డెన్ జయరాజు జెండాను ఆవిష్కరించగా, ఎస్సీ బాలికల వసతి గృహంలో మేట్రిన్ నిర్మల జెండాను ఆవిష్కరించారు. కలపాక మండల పరిషత్ పాఠశాల వద్ద ఎంపీటీసీ సభ్యురాలు ఇందల నూకరత్నం జాతీయ జెండాను ఆవిష్కరించారు. పరవాడ మండల పరిషత్ పాఠశాల, బీసీ కాలనీలోని మండల పరిషత్ పాఠశాలలో జాతీయ జెండాను ఎంపీటీసీ సభ్యులు పైలా శ్రీనివాసరావు, శిరపురపు అప్పలనాయుడు ఆవిష్కరించారు. పరవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జడ్పీటీసీ సభ్యుడు పైలా జగన్నాథరావు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఇంటర్మీడియట్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదుతో పాటు జ్ఞాపికను అందజేశారు. తాణాం హైస్కూల్లో జరిగిన కార్యక్రమంలో జడ్పీటీసీ జగన్నాథరావు, ఎఫ్‌సీఐ కేంద్ర సలహా మండలి సభ్యుడు పైలా సన్యాసిరాజు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. బొద్దపువానిపాలెం, గొర్లెవానిపాలెం, వాడచీపురపల్లి, పిభోనంగి, వెన్నెలపాలెం, ముత్యాలమ్మపాలెం, భరణికంలో ఆయాగ్రామాల ఎంపీటీసీ సభ్యులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పరవాడ పోలీసు స్టేషన్ సీఐ స్వామినాయుడు స్టేషన్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.

సింహాద్రి ఎన్టీపీసీలో...

సింహాద్రి సూపర్ థర్మల్ విద్యుత్ కేంద్రం (ఎన్టీపీసీ)లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్లాంట్ గ్రూప్ జనరల్ మేనేజర్ (జీజీఎం) నవ్ కుమార్ సిన్హా జాతీయ జెండాను ఆవిష్కరించారు. సీఐఎస్ఎఫ్ జవాన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రతిభ కనబరుస్తున్న పలువురు ఉద్యోగులకు అవార్డులు అందజేశారు. అలాగే కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు ఉపకార వేతనాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు వివిధ విభాగాల అధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

ఫార్మాసిటీలో...

ఫార్మాసిటీలో రాంకీ కమర్షియల్ హబ్ వద్ద సంస్థ ఎండీ లాల్‌కృష్ణ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో లైజనర్ అధికారి ఎర్రయ్య, రాంకీ ప్రతినిధులు లక్ష్మణరావు, శ్రీకాంత్, మూర్తి తదితరులు పాల్గొన్నారు. విజయశ్రీ ఆర్గానిక్స్ లిమిటెడ్, గ్రాన్యూల్స్ ఫార్మా, వసుధ ఫార్మా, ఎస్ఎన్ఎఫ్ ఫార్మా, మైలాన్ ఫార్మా కంపెనీల వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.

80 అడుగుల జెండాతో ర్యాలీ

బాలగణపతి యువజన సేవా సంఘం వారు 80 అడుగుల జాతీయ పతాకంతో ర్యాలీ నిర్వహించారు. సంత బయలు వద్ద ప్రారంభమైన బొంకులదిబ్బవీధి, సబ్‌స్టేషన్, పోలీస్‌స్టేషన్ మీదగా పరవాడకు చేరింది. జాతీయ భావాన్ని ప్రజల్లో నింపేందుకు కార్యక్రమం చేపట్టామని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో వానపల్లి అప్పలరాజు, డీ.నవీన్, టీ. పైడిరాజు, బి.బంగారుబాబు, సతీశ్‌కృష్ణ, గంగాధర్, పెద్ద సంఖ్యలో పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

\- పరవాడ



సబ్బవరంలో...

సబ్బవరం,రూరల్ : సబ్బవరం మండలంలోని విద్యా సంస్థలు, పంచాయితీ కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మలునాయుడుపాలెం జడ్పీ హైస్కూల్లో జడ్పీటీసీ సభ్యుడు గేదెల సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రావలమ్మపాలెంలో సర్పంచ్ చొక్కాకుల గోవింద, ఎంపీటీసీ సబ్బవరపు ముత్యాలనాయుడు, బంగారమ్మపాలెంలో ఎంపీటీసీ దొడ్డి అరుణ, సర్పంచ్ దాడి అప్పారావు, అమృతపురంలో సర్పంచ్ గండి రమణమ్మ, ఎంపీటీసీ శంగంపల్లి వరలక్ష్మీ, పైడివాడఅగ్రహారంలో సర్పంచ్ దాసరి వెంకటరమణ, ఎంపీటీసీ అక్కిరెడ్డి రామలక్ష్మీ, గొటివాడలో పీఏసీఎస్ అధ్యక్షుడు బొండా సత్యారావు, సర్పంచ్ వడిసల రమేష్, ఎంపీటీసీ బొండా కళ్యాణ తదితరులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అసకపల్లిలో సర్పంచ్ కాపుశెట్టి దేముడమ్మ, ఎంపీటీసీ కరణం రామునాయుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

లా వర్సిటీలో...

సబ్బవరం మండలం అసకపల్లి సమీపంలో ఉన్న దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో వీసీ వి.కేశవరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాతంత్ర్య సాధన కోసం జాతీయ నాయకులు చేసిన త్యాగాలను వీసీ ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ దయానంద్‌మూర్తి, డీన్ శ్రీదేవి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్బవరం : స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పైల రామారావు, ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జడ్పీటీసీ గేదెల సత్యనారాయణ, డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వర్మ, వైసీసీ కార్యాలయంలో అదీప్‌రాజ్, పంచాయతీ కార్యాలయం, కేజీబీవీ పాఠశాలలో సర్పంచ్ దనిమిరెడ్డి శ్రీనివాసరావు, పీహెచ్‌సీలో వైద్యాధికారి కిషోర్ కుమార్ జాతీయ పతాకావిష్కణ చేశారు. స్వాతంత్ర్య పోరాటంలో జాతీయనేతలు చేసిన త్యాగాలను వక్తలు గుర్తుచేశారు. మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ఉన్న గాంధీ విగ్రహానికి ఎంపీపీ గొర్లి ఉమామహేశ్వరరావు, సర్పంచ్ దనిమిరెడ్డి శ్రీనివాసరావు, ఎంఈవో నర్సింగరావు తదితరులు నివాళి అర్పించారు.

వేపగుంటలో..

వేపగుంట : వేపగుంట హైస్కూల్‌లో జరిగిన వేడుకల్లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జానీ జాతీయ జెండాను ఆవిష్కరించారు. జోనల్ కార్యాలయం ఆవరణలో జరిగిన కార్యక్రమంలో జడ్సీ నల్లి శివాజీ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. జవహార్‌లాల్ నెహ్రూ ఐటీఐ కళాశాల, రవినగర్ భాష్యం పాఠశాలలో పంద్రాగస్టు వేడుకలు జరిగాయి. వేపగుంట బీసీ కాలనీలో శ్రీ భూలోకమాంబ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, వేపగుంట ఏఐటీయూసీ ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కూడా వేడుకలు జరిగాయి.

నరవ : బెహరా పాలిటెక్నిక్ కళాశాలలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కళాశాల డైరెక్టర్ బెహరా విజయ చైతన్య జాతీయ పతాకావిష్కరణ చేశారు. కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదేవిధంగా విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో కళాశాల వైస్ ఛైర్మెన్ సుబ్బరాజు జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మీ ప్రాంతంలో జరిగే సభలు, సమావేశాలు, ఉత్సవాలు... తదితర కార్యక్రమాల వివరాలను మాకు తెలపండి

విలేకరుల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం	7396557667
ఎన్‌ఏడీ జంక్షన్	9985403297
మల్కాపురం/శ్రీహరిపురం	9553235551
సింధియా	9985411688

పోలీస్ స్టేషన్‌ల ఫోన్ నంబర్లు

గోపాలపట్నం ట్రాఫిక్: 2760264

లా అండ్ ఆర్డర్: 2520933


షిప్‌యార్డులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న చైర్మన్ శరత్‌బాబు


విమానాశ్రయంలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రకాష్‌రెడ్డి


ఎన్ఎస్‌టీఎల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న నందగోపన్


జాతీయజెండకు గౌరవవందనం చేస్తున్న హెచ్‌పీసీఎల్ అధికారి ప్రసాద్ శర్మ

వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు


స్వాతంత్ర్య వేడుకల్లో కాకానినగర్ వాసులు


సాంస్కృతిక ప్రదర్శన చేస్తున్న శ్రీచైతన్య విద్యార్థులు


జాతీయ జెండాను ఆవిష్కరించిన బీజేపీ నాయకులు


యారాడ కొండపై రెపరెపలాడుతున్న జాతీయ జెండా

ఎన్‌ఏడీ జంక్షన్: ఎన్ఎస్‌టీఎల్‌లో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎన్ఎస్‌టీఎల్ సంచాలకులు ఓఆర్ నందగోపన్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. డీఎస్సీ ప్లాటూన్ లెఫ్టినెంట్ కల్నల్ నారాయణ పర్యవేక్షణలో పరేడ్ నిర్వహించింది.అనంతరం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ప్రతిభ గల విద్యార్థులకు నందగోపన్ ప్రోత్సాహకాలు అందజేశారు.

విమానాశ్రాయంలో..

విమానాశ్రయంలో సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విమానాశ్రయం సంచాలకులు జి.ప్రకాష్‌రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విమానాశ్రయం ముఖ్య భద్రతా అధికారి దినేష్ కుమార్ మాట్లాడుతూ దేశ అభ్యున్నతికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సీఐఎస్ఎఫ్ ప్రదర్శించిన పరేడ్, డ్రిల్, డాగ్ షో అందరిని ఆకట్టుకున్నాయి.

ఎన్‌ఏడీ ప్రాంతంలో..

ఎన్‌ఏడీ కొత్తరోడ్డు పరిసర ప్రాంతాల్లో స్వాతంత్ర దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కాకానినగర్ రెసిడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాకానినగర్‌లో వేడుకలు నిర్వహించారు. భాష్యం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వైస్ ప్రిన్సిపాల్ మణికంఠరెడ్డి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఇందిర ప్రియదర్శిని ఆటోస్టాండ్‌లో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జియ్యాని శ్రీధర్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక అమర్ పాఠశాలలో విద్యార్థులు వివిధ వేషధారణలలో వచ్చి అందరినీ ఆకర్శించారు. అమర్ విద్యసంస్థల అధినేత అమర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక శ్రీచైతన్య టెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశిబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం సమర్పించారు.

గోపాలపట్నంలో..

గోపాలపట్నం: స్థానిక 30 పడకల ఆస్పత్రిలో జరిగిన వేడుకల్లో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మెన్ చింతల భాస్కరరావు జాతీయ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ గౌరీశ్వరరావు, డాక్టర్ జగదీష్, డాక్టర్ సునీత,డాక్టర్ స్వప్న పాల్గొన్నారు. స్థానిక బాలాజీ గార్డెన్స్‌లోని బాలజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జరిగిన వేడుకల్లో భాగంగా పాఠశాల డైరెక్టర్ మండవ రవికుమార్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ హెచ్ఎం ఎం.ఎం.మదనమాల, కో-ఆర్డినేటర్ పి.కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రశాంతినగర్ వాకర్స్ క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పైడితల్లమ్మ ఆలయ ప్రాంగణలో జాతీయ పతాకావిష్కరణ చేశారు. స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులు జెండాకు వందనం చేశారు. స్థానిక ఇందిరానగర్, లక్ష్మీనగర్, గోపాలపట్నం, వెంకటాపురం, కొత్తపాలెం, యల్లపువానిపాలెం ,పద్మనాభనగర్ ప్రభుత్వ పాఠశాలల్లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు.


సరుకులు పంపిణీ చేస్తున్న విశ్వశాంతి సంక్షేమ సంఘం సభ్యులు


గోపాలపట్నం 30 పడకల ఆస్పత్రిలో పతాకావిష్కరణ చేస్తున్న చింతల భాస్కరరావు


జాతీయ పతాకాష్కరణ చేస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు


చింతలలోవ గ్రామంలో గౌరవ వందనం చేస్తున్న బద్రీనాథ్

పారిశ్రామిక ప్రాంతంలో..

మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతంలో గల పలు పరిశ్రమలలో స్వాతంత్ర్య వేడుకలు జరిగాయి. హెచ్‌పీసీఎల్‌లో సంస్థ ముఖ్యఅధికారి ప్రసాద్‌శర్మ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.షిప్‌యార్డు రిక్రియేషన్ క్లబ్ మైదానంలో జరిగిన వేడుకలలో సంస్థ సీఎండీ శరత్‌భాబు పతాకాన్ని ఆవిష్కరించారు. 45వ వార్డులో మాజీ ఎమ్మెల్యే మళ్ల విజయప్రసాద్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. 46వ వార్డులో జరిగిన వేడుకలలో వార్డు టీడీపీ అధ్యక్షుడు కోరాడ శ్రీనివాసరావు, 47వ వార్డులో వార్డు టీడీపీ అధ్యక్షుడు వంశీ కిషోర్‌లు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. గాజువాక ఆర్టీసీ డిపో వద్ద పశ్చిమ బీజేపీ కన్వీనర్ పోలిమేర శ్రీనువాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. 48వ వార్డులో పలుచోట్ల జరిగిన వేడుకలలో వార్డు టీడీపీ అధ్యక్షుడు కొరిబిల్లి రాము, వైసీపీ అద్యక్షుడు మూగి సూర్యనారాయణ పాల్గొన్నారు. 49వ వార్డులో పలు కార్యక్రమాల్లో వార్డు టీడీపీ అధ్యక్షుడు మజ్జి సోమేష్, పిలక రామ్మోహన్‌రెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

ట్రేడ్ యూనియన్ల ఆధ్వర్యంలో

49వ వార్డు చింతలలోవలో జరిగిన వేడుకలలో వైఎస్ఆర్‌టీయుసీ జిల్లా అధ్యక్షుడు కలిదండి బద్రీనాథ్ పాల్గొని జాతీయ జెండాను అవిష్కరించారు. మల్కాపురంలో జెండా కర్ర వద్ద జరిగిన వేడుకలలో ఇంటక్ నాయకులు భోగవిల్లి నాగభూషణం పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఇంటక్ నాయకులు గడసాల అప్పారావు, ఈగల అచ్చిబాబు, పూండి మల్లేశ్వరరావు, గ్రామ పెద్ద బోగవిల్లి అప్పారావు నాయుడు తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక ప్రియదర్శిని కాలనీలో జరిగిన వేడుకలలో పశ్చిమ తహసీల్దార్ వీఆర్వో సంజీవ్‌కుమార్ పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కొత్తనక్కవానిపాలెంలో ఉన్న చర్చి వద్ద జరిగిన కార్యక్రమంలో క్రైస్తవ పెద్దలు, టీడీపీ నాయుకుడు పొట్టిమూర్తి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ క్రైస్తవ పరిషత్ అధ్యక్షులు అద్దంకి రంజిత్ ఓఫీర్, పరిషత్ ఉత్తరాంధ్ర జిల్లాల కార్యదర్శి ఐజక్ పాల్గొన్నారు. అ లాగే ఇండస్ట్రియల్ కాలనీలో ఉన్న పాండు అనే క్రిస్టియన్ ఆధ్వర్యంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకులలో తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి పెంటకోట అప్పలనాయుడు పాల్గొని జాతీయజెండాను ఆవిష్కరించారు.


జెండా వందనం చేస్తున్న వీఎస్ఈజడ్ కమిషనర్ శోభనా కేఎస్‌రావు


పతాకావిష్కరణ చేస్తున్న ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు



జెండా ఎగురవేస్తున్న జోనల్ కమిషనర్ సోమన్నారాయణ, మాజీ మేయర్ పులుసు జనార్దన్


'బాబా రీసెర్చ్ సెంటర్'లో డి.వేంకటేశ్వర్లు పతాకావిష్కరణ


ప్రసంగిస్తున్న వాసివా అధ్యక్షుడు బాలాజీ


పతాకావిష్కరణ చేస్తున్న మంత్రి రాజశేఖర్


సైనిక వందనం స్వీకరిస్తున్న చీరాల శ్రీరామప్రసాద్

వాడవాడలా జెండా పండుగ

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం.. మిన్నంటిన సంబరాలు

గాజువాక టౌన్: వాడవాడలా స్వాతంత్ర దినోత్సవాలు మంగళవారం ఘనంగా జరిగాయి. గాజువాక హైస్కూల్‌లో ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అరుణకుమార్, మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జోనల్ కార్యాలయంలో కమిషనర్ ఆర్.సోమన్నారాయణ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ టి.వేణుగోపాల్, పోలీస్ స్టేషన్ కాంప్లెక్స్‌లో సీఐ ఇమ్మాన్యుయేల్‌రాజు, జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో మాజీ మేయర్ పులుసు జనార్దనరావు, పాతగాజువాక జంక్షన్‌లో కాంగ్రెస్ ఇన్‌చార్జి మంత్రి రాజశేఖర్, లయన్స్ క్లబ్ కార్యాలయంలో జయరాం, టీఎస్సార్, టిబికే కళాశాలలో కరస్పాండెంట్ బలరామకృష్ణ పతాకావిష్కరణ చేశారు. 60వ వార్డులో బీజేపీ ఉపాధ్యక్షుడు దీనంకొండ కృష్ణంరాజు, అంబేడ్కర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చక్రధర్, పెదగంట్యాడలో మాజీ సైనికుడు నీలాపు వెంకటరమణ, పాతగాజువాక ఆటో స్టాండ్‌లో బాటా శ్రీనివాస్, ఆటోనగర్ క్వార్టర్స్‌లో రిటైర్డ్ హెచ్ఎం డబ్బూరు కన్నయ్య, గాజువాక మసీదులో మాజీ కార్పొరేటర్ మహ్మద్ రఫీ జెండా ఆవిష్కరించారు.

ఉక్కునగరంలో..

ఉక్కుటౌన్‌షిప్: కేంద్రియ విద్యాలయంలో స్టీల్‌ప్లాంట్ జీఎం(సీసీ) వై.బాలాజీ, ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు పాల్గొన్నారు. ఇంటక్ కార్యాలయంలో గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, గంధం వెంకటరావు, నీలాపు సైనికుడు, సంపూర్ణం పి.వి.రమణమూర్తి, గంగవరం గోపి పాల్గొన్నారు. ఏఐటీయూసీ కార్యాలయంలో జి.బోసుబాబు, జి.సోమన్న, జె.రామకృష్ణ, ఎన్.మిశ్రా, వైఎస్సార్‌టీయూసీ కార్యాలయంలో వై.మస్తానప్ప, సీటూ కార్యాలయంలో ఎన్.రామారావు, జె.అయోధ్యరాం, వై.టి.దాసు, డీటూ కార్యాలయంలో దాసరి సురేష్‌బాబు, కర్రా ప్రకాష్, ఎస్సీ, ఎస్టీ కార్యాలయంలో బి.జగావన్‌రామ్, టీఎన్‌టీయూసీ కార్యాలయంలో విళ్లా రామ్మోహన్‌కుమార్, బలిరెడ్డి సత్యనారాయణ, పోలీస్ స్టేషన్‌లో సీఐ మళ్ల శేషు, ఎస్ఐ రాధాకృష్ణ, టీడీపీ కార్యాలయంలో నల్లూరు సూర్యనారాయణ పాల్గొన్నారు. సృష్టి పాఠశాలలో జీఎం మహాపాత్ర, పాఠశాల ఈడి మేఘన, డీఏవీ పాఠశాలలో జీఎంరాజు ఐసాక్ పాల్గొన్నారు.

కూర్మన్నపాలెంలో..

కూర్మన్నపాలెం: అమరవీరుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలని వీఎస్ఈజడ్ డెవలప్‌మెంట్ కమిషనర్ శోభనా కెఎస్. రావు అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆమె పతాకావిష్కరణ చేశారు. సినర్జీస్ కర్మాగారంలో కోరమాండల్ ఫెర్టిలైజర్స్ విశ్రాంత అధ్యక్షులు చీరాల శ్రీరామప్రసాద్ పతాకావిష్కరణ చేశారు. గ్రీన్ సిటీ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఐఎన్ఎస్ కర్ణా కమాండర్ గౌరవ్ మిశ్రా, అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ పాండురంగరాజులు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైజాగ్ ప్రొఫైల్స్ డైరెక్టర్ బండి సురేష్‌కుమార్, వివి.కృష్ణారావు, బండి సతీష్‌కుమార్ పాల్గొన్నారు. కణితి గాంధీ విగ్రహం వద్ద జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గురుమూర్తిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. 58వవార్డు టీడీపీ కార్యాలయంలో మాజీ కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు జెండాను ఆవిష్కరించారు. కణితి జడ్పీ పాఠశాలలో హెచ్ఎం కాశీవిశ్వేరరావు, కణితి పీహెచ్‌సీలో వైద్యులు జగదీష్, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ రాజన్‌రాజు పతాకావిష్కరణ చేశారు.. టీఎస్సార్‌టీబీకే కళాశాలలో ఏయూ మాజీ వీసీ బి.సత్యనారాయణ పతాకావిష్కరణ చేశారు. కళాశాల డైరెక్టర్ బలరామకృష్ణ పాల్గొన్నారు. కేకేఆర్ గౌతమ్ స్కూల్, రవీంద్ర భారతి విద్యాలయం, రత్నం పాఠశాలలో తిప్పల నాగిరెడ్డి, చిత్రాడ వేంకటరమణ, రమణ, పెద్ది నాయుడు పతాకావిష్కరణ చేశారు.

పెదగంట్యాడలో..


పెదగంట్యాడ: నడుపూరు గాంధీ విగ్రహం వద్ద ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పతాకావిష్కరణ చేశారు. గంధం శ్రీనివాసరావు, మంత్రి రాజశేఖర్, చిక్కా, శంకరనారాయణ, ముత్యాలు పాల్గొన్నారు. శరత్ పబ్లిక్ స్కూల్, గిరీష్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన వేడుకల్లో గంధం శ్రీనివాసరావు, కెఎల్ఆర్ నగర్ వైఎస్ఆర్‌టీయుసీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో తిప్పల గురుమూర్తిరెడ్డి, తిప్పల నాగిరెడ్డి.. వాంబేకాలనీలో దొడ్డి రమణ పతాకావిష్కరణ చేశారు. హెచ్ఎంఎస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో దొమ్మేటి అప్పారావు, గ్రంథాలయంలో యెల్లేటి శ్రీనివాసరావు జెండా వందనం చేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పార్వతీశ్వరరావు పతాకావిష్కరణ చేయగా సీఐ సోమశేఖర్, ఎస్ఐ భాస్కరరావు పాల్గొన్నారు.

తోకాడలోని కిడ్స్ ప్రీ స్కూల్‌లో పాఠశాల డైరెక్టర్ రమణి గోవింద్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. రెయిన్ మాయిల్ జనరల్ మేనేజర్ పీవీవీ పట్నాయక్, దర్శకుడు దివాకర్, సినిమా ఫొటోగ్రాఫర్ శ్రీనివాసరెడ్డి, సంగీత దర్శకుడు ఈశ్వర్, నృత్యకారిణి నదియా, ప్రిన్సిపాల్ రమణి, కరస్పాండెంట్ గోవిందరావు హాజరయ్యారు.

అన్ని రంగాల్లో ముందడుగు: సీఎండీ

(ఉక్కుటౌన్‌షిప్)
టెక్నాలజీని వినియోగించి ఉత్పత్తి సాధిస్తే స్టీల్‌ప్లాంట్ ప్రగతిపథంలో పయనిస్తుందని సీఎండీ మధుసూదన్ అన్నారు. తృష్ణా మైదానంలో మంగళవారం సీఎండీ జెండా ఆవిష్కరించారు. అనంతరం గౌరవవందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందుబాటులో ఉన్న వనరులను వినియోగించుకుంటున్నామని, ఉద్యోగుల సమష్టి కృషి వల్లే ప్లాంట్ వృద్ధి సాధిస్తోందన్నారు. సీఐఎస్ఎఫ్ సిబ్బంది విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. కార్యక్రమంలో డైరెక్టర్‌లు మహాపాత్ర, రాయ్‌చౌధురి, కెసి.దాస్, వివి.వేణుగోపాల్‌రావు, సీఐఎస్ఎఫ్ సీనియర్ కమాండెంట్ ఇర్ఫార్ అహ్మద్, వీఎంఎస్ అధ్యక్షులు గౌరీఅన్నపూర్ణ, గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి మంత్రి రాజశేఖర్, నాయకులు గంధం వెంకటరావు, వెన్నా శ్రీరామ్మూర్తి, నీలాపు సైనికుడు, సంపూర్ణం, ఎన్.రామారావు, జి.బోసుబాబు, జె.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భెల్-హెచ్‌పీవీపీలో..



అక్కిరెడ్డిపాలెం: భెల్-హెచ్‌పీవీపీలో సీనియర్ ఉద్యోగి కె.సత్యారావు జెండా ఆవిష్కరించగా, ఈడీ జె.గోవిందస్వామి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం పాఠశాల సాంస్కృతిక ప్రదర్శనలిచ్చారు. కార్యక్రమంలో ఏజీఎం (హెచ్ఆర్) ఎకె.బెహరా, ఏజీఎం (పి అండ్ డి) కె.సి.మాధవన్, డీజీఎం (హెచ్ఆర్) అమర్‌కుమార్, డీజీఎం (హెచ్ఆర్) కె.సుజన తదితరులు పాల్గొన్నారు.

ఆటోనగర్: బాబా ఆటమిక్ రీసెర్చ్ సెంటర్‌లో సంస్థ రీజనల్ డైరెక్టర్ డి.వెంకటేశ్వర్లు పతాకావిష్కరణ చేశారు. ఏపీఐఐసీ-ఐలా కార్యాలయంలో సీనియర్ పారిశ్రామికవేత్త ఎస్.వేంకటరామయ్య పతాకావిష్కరణ చేశారు. ఐలా చైర్మన్ ప్రేమ్‌చంద్, కమిషనర్ టి.వేణుగోపాల్, వైస్‌చైర్మన్ పట్టా నారాయణరావు ప్రధాన కార్యదర్శి రఘు, కోశాధికారి రాజేంద్రప్రసాద్, అట్లూరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు. వాసివా కార్యాలయంలో అధ్యక్షుడు ఎ.కృష్ణ బాలాజీ పతాకావిష్కరణ చేశారు. ప్రధాన కార్యదర్శి చీకటి సత్యనారాయణ, కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. 60వ వార్డు ప్రాథమిక పాఠశాల ఆవరణలో జరిగిన టీడీపీ నేత చట్టి గోపి పతాకావిష్కరణ చేశారు. 64వ వార్డు ప్రాథమిక పాఠశాల ఆవరణలో విద్యా కమిటీ చైర్‌పర్సన్ పతాకావిష్కరణ చేశారు. బీజేపీ కార్యాలయంలో దేనంకొండ కృష్ణంరాజు పతాకావిష్కరణ చేశారు.

ఏపీఐఐసీ-ఐలాలో..

అగనంపూడిలో..

అగనంపూడి: సీహెచ్‌సీలో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కరణం సత్యారావు, జడ్పీ ఉన్నత పాఠశాలలో యాజమాన్య కమిటీ చైర్మన్ ఈగల చిన రమణ, కొండయ్యవలసలోని సీడబ్ల్యూసీ ప్రాంగణంలో కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకుల్లో గుర్తింపు యూనియన్ అధ్యక్షుడు గంధం వెంకటరావు, పెదమడక పాఠశాలలో మోటూరి వెంకరమణ, పాత అగనంపూడి పాఠశాలలో కమిటీ చైర్మన్ సింగిడి సింహాచలం, లేమర్తి జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకుల్లో స్థానిక నాయకులు పతాకావిష్కరణ చేశారు.


విద్యార్థిని నృత్య ప్రదర్శన


వందనం చేస్తున్న లేళ్ల



ధ్రువపత్రం అందజేస్తున్న దృశ్యం


పతాకావిష్కరణ చేస్తున్న సత్యారావు


చిన్నారుల వేషధారణ